విభాగము 3

# వీరులు
# విశ్వాసపు



## ఉపాధ్యాయ పుస్తకం

అన్ని వయస్సులవారికొరకు

# విశ్వాస వీరులు

**"పిల్లలే ప్రముఖులు" వారినుండి సండేస్కూల్ పాఠ్య ప్రణాళిక**

ఉపాధ్యాయ పుస్తకం

**అన్ని వయస్సులవారికొరకు**

**విభాగము 3: పాఠములు 1-13 (27-39)**

**వెబ్.సైట్ : [www.ChildrenAreImportant.com/heroes/](http://www.ChildrenAreImportant.com/heroes/)**


"పిల్లలే ప్రముఖులు" బృందమంతటికీ వందనాలు!!

సంపాదకులు: Kristina Krauss

సృజనాత్మకత బృందము: Abril Palacios Camacho, Areli Zuriel Salinas Sanchez, Dwight Krauss, Flor Boldo, Jennifer Sánchez Nieto, Julio Sánchez Nieto, Mike Kangas, Suki Kangas, Verónica Toj, and Vickie Kangas.
Thanks to Rubén Dario for the wonderful music in this program.

తర్జుమా బృందము: alineviera, Annupama Wankhede, Anton Klymyk, Araz Mammadzadeh, Aroma Publications and Media, Arturo Jr Boron, Blessy Jacob, Carmela Dawn Flores, Chrisbresnahan, David Raju, Ephraim Njuguna Mirobi, Finny Jacob, Geenav, HamidReza Azimi (hamid.azimi1364 at gm#ail com), Heyaudrey, I-clever.com, iqbalman, Jacob Kuruvilla, kamilturk, Karunguru Mwangi, kiran, Maitrayi Mondal, Marco Chu, Marcos Rocha, Mathew Das, Mitesh Mandaliya, mrramlama, Mrs.Geethashree NavaneethaKrishnan, Nassim Bougtaia, nicbenk, Paul Mwangi, Paul Septan, Rana922, Rubina Rai, Safdar Khan, shahroshan15, Talento-Unido, ueritom, Verdia Juliansyah Cancerika, Yeoh Jung Chin, Zeina Mirella Barzaga Arencibia

# పరిచయము

"విశ్వాస వీరులు" అనే సండే స్కూలు యొక్క విభాగము 3 కార్యక్రమానికి ¡సుస్వాగతము!

"ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడా ప్రతిభారమును, సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించవాడునైన యేసు వైపు చూచుచు, మన ఎదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము." హెబ్రీ.12:1.

ఈ వాక్యభాగములో చెప్పబడిన సాక్షి సమూహము హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11వ అధ్యాయములో పేర్కొనబడిన "వీరుల" పట్టికలో ఉన్నవారే, ఈ వీరులను గూర్చియే మనము ఈ సంవత్సరములో అధ్యయనము చేయబోవుచున్నాము! ఈ వీరులందరూ ఉన్నపళంగా ఇప్పుడు మనలను చూచినట్లయితే, మరియు పందెములో పరుగెత్తే ఆటలో మనవంతు వచ్చినట్లయితే ఎలాగుంటుందో ఇప్పుడు అలాగే ఉంటుంది. ఇప్పుడు మనము ఈ భూమి మీద జీవించుచున్నాము, మరియు మనము దేవునికి ఏదైనా ఒకటి ఇవ్వవలసినవారమైయున్నాము. ప్రేక్షకులందరూ మనము పరుగెత్తుతూ వెళ్ళటమును చూసే సాక్ష్యులైయుందురు. ఇప్పుడు క్రియ జరిగించుటకు సమయము ఆసన్నమైనది! మార్పును కలుగజేయుటకు మనకు ఈ భూమి మీద కొన్ని సంవత్సరములు మాత్రమె ఉన్నాయి, మరియు మన విశ్వాసపు క్రియను కొనసాగించుటకు సమయము ఆసన్నమైనది!

దేవుని ప్రజల పక్షాన మోషేవలె దేశపు అధ్యక్షునితో నేరుగా మాట్లాడే అవకాశము ప్రతియొక్కరికి ఉండదు; లేదా ఎస్తేరువలె అందమైన వస్త్రాలను ధరించి, శ్రేష్టమైన భోజనమును భుజించి, పక్షాల ద్వారా దేవుని ప్రజలను రక్షించే సామర్థ్యము అందరికి ఉండదు. ఈ కథలన్నిటి ద్వారా ఈ రోజు మన జీవితాలకు ఎదో ప్రాముఖ్యమైన విషయాలు అన్వయించుకొనే పాఠాలు ఉన్నాయి. రాజైన హిజ్కియావలె మరియు నెహెమ్యావలె జోక్యము తీసుకోవడం మనము నేర్చుకోవాలనేది, యోబువలె మనకు అతీతమైన దేవుని జ్ఞానముకు మనలను సమర్పించుకోవాలనేది, షద్రకు మేషకు అబెద్నాగోలవలెకంటేను నిత్యత్వమును ఎక్కువగా మనము పరిగణించాలనేది, యోనా చేసినట్లుగా దేవునినుండి మనము దూరమైపోకూడదనేది  చాలా ప్రాముఖ్యము. మనమెందుకు ఈ సాక్షి సమూహమునుండి నేర్చుకొనకూడదు? మన విశ్వాసమునుబట్టి మనము క్రియను ఆరంభిద్దాం, మరియు 'మన కొరకు ఉంచిన పరుగు పందెములో పట్టుదలతో పరుగేత్తుదాం!'

"విశ్వాసుల విరుల" జీవితాలను చూచుటకు మీ చుట్టూ ఉన్నటువంటి పిల్లలను నడిపించుట ద్వారా దేవుడు మీ జీవితాలను ఆశీర్వదించునుగాక.

ప్రేమతో,

పిల్లలే ప్రముఖులు బృందం







YEAH!!

# ఈ సాధనమును ఎలా ఉపయోగించాలి

## కాలానుక్రమము

బైబిలు కథలో ఉన్నటువంటి సంఘటనలను లేక విరుల జీవితమును సూచించుటకు పిల్లల పుస్తకములలోని కాలానుక్రమము మీద ప్రతి వారము పిల్లలు ఒక గీతను గీస్తారు. ఉదాహరణకొరకు, పాఠము 1లో, 1వ పాఠముకొరకు ఎ1తో గుర్తించబడిన గీత మీద వారు ఎలీషా జీవితము యొక్క ఆనవాలును గీస్తారు. పాఠములో ఇవ్వబడిన సంఖ్యలను ఉపయోగించి, ఆ గీత ఎక్కడ ఆరంభమవ్వాలో ఎంత దూరము వెళ్ళాలో అన్నదానిని పిల్లలు లెక్క వేసుకొని చేయాలన్నమాట. ప్రతీ చదరము 100 సంవత్సరములను కలిగియుంటుంది. ఉదాహరణకొరకు, ఎలీషా జీవితము క్రీ.పూ.800 నుండి మరియు క్రీ.పూ.900 మధ్యలో ఆరంభమవుతుంది, మరియు క్రీ.పూ.800 పై భాగములో ముగుస్తుంది. ప్రతీ వీరుని యొక్క జీవితమును ఇలా చూడడం ఎంతో బాగుంటుంది మరియు ఆశ్చర్యానికి గురిచేసే వివరాలు ఉంటాయి. ఎలాగంటే, యిర్మియా జీవితకాలములో షద్రకు, మేశాకు, అబెద్నెగోలు మండుచున్న అగ్ని గుండములో వేయబదిరి.






YEAH!!

# 1.చొరవ కలుగజేసుకోండి



**బైబిలు కథ: ఎలీషా**

1 రాజులు 19:19-21, 2 రాజులు.2:1-18

## కంఠత వాక్యము 1

లూకా 11:10 "అడిగే ప్రతి వ్యక్తికీ లభిస్తుంది. వెదికే వాడికి దొరుకుతుంది. తట్టేవాడికి తలుపు తెరుచుకుంటుందని మీకు చెబుతున్నాను."

## కావలసిన కథ 1



సండే స్కూలు గది చూడటానికి అందంగా లేదు. రంగులు కొట్టలేదు మరియు కొన్ని గోడలకు గీతాలు పడ్డాయి. ఒక రోజు కిప్ గది వైపు చూసి చాలా బాధపడ్డాడు, అయితే తనకు తాను ఇలా చెప్పుకున్నాడు, "నేను ఇక్కడ ఏమైనా చేయవలసిన అవసరము ఉన్నది. ఈ గదికి రంగులు వేయడానికి నేను వెళ్లి రంగులు కొంటాను." వాస్తవానికి కిప్ వీడియో గేం కొరకు ఒక నెలనుండి డబ్బులు దాచుకుంటూ వచ్చాడు, ఎందుకంటే వీడియో గేం అంటే అతనికి చాలా ఇష్టము. తను దాచుకున్న డబ్బును లెక్కపెట్టినప్పుడు, తను కొనవలసిన పేంట్ కొరకు మరియు బ్రష్ కొరకు అంతే డబ్బు అవసరమైయుండెను. తన వీడియో గేం కొరకు దాచుకున్న డబ్బును దానికొరకు ఖర్చు పెట్టకుండ, సంఘము కొరకు ఖర్చు పెట్టగలడా?

## ముఖ్య పాఠము 1

విశ్వాస వీరుల కార్యాక్రమానికి మరియొకమారు సుస్వాగతము! చరిత్రయందంతటిలో ప్రజల జీవితాలలో దేవుడు కనుబరుచుకొనిన విధానము చూడటము ఎంతో అద్భుతమైన విషయము. మన జీవితాలలోనుండి మనము నేర్చుకొనగలిగిన విశ్వాసమునకు సంబంధించిన మరికొన్ని ఉదాహరణలు మనమిప్పుడు చూద్దాం. గత రెండు వారాలు నేర్చుకొనిన ఏలియా మరియు విధవరాలు మరియు కర్మేలు పర్వతము మీద బయలు ప్రవక్తలను గూర్చి జ్ఞాపకము చేసుకొనండి? ఈరోజున మనము తన అనచరుడైన ఎలీషానుగూర్చి నేర్చుకుందాం. ఏలియా ఎలీషాను తన వ్యక్తిగత సేవకునిగా నియమించుకొనినప్పుడు, ఎలీషా తన గొడ్డలిని త్యాగము చేసి, తన నాగళ్ళను కాల్చివేసెను. సేవ కొరకు తన పిలుపు స్పందన అనేది పాత ఉద్యోగమును మరియు జీవతమును తగలబెట్టినట్లుండెను. దేవుడు అటువంటి తీవ్రతగలవారిని చూచుచున్నాడు. మనము యేసును అనుసరించాలని నిర్ణయించుకొనినప్పుడు, దానియొక్క పరిణామమును ఎంచుకొమ్మని యేసు చెప్పియున్నాడు. అన్నిటికంటే ముందుగా మన జీవితాలలో ఆయనను ప్రథమ స్థానములో పెట్టుకొనుటకు మనము ఇష్టపడుచున్నామా? (లూకా.14:25-35) కొంతకాలమైన తరువాత, ఏలియా భూమిని వదిలిపెట్టి, పరలోకముకు వెళ్ళే సమయము ఆసన్నమైంది. ఆయన ఎలీషాను ప్రక్కకు నెట్టాడు, ఏలియా పైకి వెళ్ళుచున్నప్పుడు ఒక దగ్గర నిలువబడమని అతనికి చెప్పాడు. ఎలీషా దానిని అనుమతించలేదు. అతడు చొరవ చేసుకొని, అతనికొరకు అడిగినదానికంటే ఇంకా ఎక్కువ చేసెను, మరియు తన యజమానితో ప్రయాణము చేయుటను కొనసాగించాడు. వారు యొర్దాను నది దగ్గరకు వచ్చినప్పుడు, ఏలియా తన వస్త్రముతో కొట్టాడు, అప్పుడు వారు నడవడానికి ఆ నది రెండు పాయలుగా మారింది! ఇటువంటి సంఘటన పరిశుద్ధ గ్రంథములో కొన్నిమార్లే జరిగింది. వారు నడుస్తూ వెళ్తున్నప్పుడు, ఎలీషా ఏమి కావాలని ఏలియా అడిగాడు. ఎలిష మరలా చొరవ తీసుకొని, ధైర్యముగా అడుగుచున్నాడు: ఏలియా రెండంతల ఆత్మను. అతను మంచి జ్ఞాపకశక్తిని కలిగియుంటే, అతను "చనిపోయినప్పుడు" అది ఉంటుంది, అప్పుడు దానిని నీవు పొందుకుంటావని ఏలియా జవాబునిచ్చాడు, ఏలియా ఒక విచిత్రమైన విధానములో మరణించాడు. సాధారణముగా చనిపోవుటకంటే, అగ్ని రథము ఒకటి క్రిందకి దిగివచ్చి, అతనిని తీసుకొని, పరలోకముకు కొనిపోయెను! ఎలీషా ఏలియా వస్త్రమును తీసుకొని, తిరిగి వెనక్కి

వెళ్ళిపోయెను. యొర్దాను నది దగ్గర, అతను చొరవ తీసుకొని, ఏలియా చేసినట్లుగానే నీళ్ళను కొట్టెను, అప్పుడు ఆ నీళ్ళు రెండు పాయలుగా తనకొరకు విభాగించబడెను! దేవుడు అతనికి జవాబునిస్తాడని, అతను అడిగిన ప్రతిదానికి అతను జవాబును పొందుతాడని అతను విశ్వాసమును కలిగియుండెను.

క్రొత్త నిబంధనలో చొరవ తీసుకొనిన ప్రజలను మనము చూస్తాము. నీళ్ళ మీద నడుచుటకు నన్ను పిలువమని పేతురు యేసుకు చెప్పెను, మరియు అలాగే అతను నీళ్ళ మీద నడిచేను! కనానీయురాలైన ఒక స్త్రీ తన కూతురిని స్వస్థపరచమని యేసును అడుగుచూ ఉండెను. ఆయన కేవలము ఇశ్రాయేలీయులకొరకు మాత్రమే వచ్చియుండెనని యేసు ఆమెకు చెప్పినప్పుడు, ఆమె ఇది చాలా చిన్న విషయము, మీరు దీనిని చేయవచ్చునని మరలా ఆయనను వేడుకొనెను, అప్పుడు ఆమె కుమార్తె స్వస్థతపొందెను. తన దాసుడిని స్వస్థపరచాలని ఒక శతాధిపతి యేసును అడిగెను. యేసును ఒక రాజుగాను మరియు విశ్వములో సమస్త అధికారముగలవానిగాను గుర్తించియుండెను. మీరు మా ఇంటికి రానక్కరలేదు గాని కేవలము ఒక మాట మాత్రమె పలకండి అని యేసును అడిగెను, అప్పుడు తన దాసుడు స్వస్థతపొందెను. దేవుడు బహుమానమిచ్చే విశ్వాసమంటే ఇదే అన్నమాట. ఆవగింజంత విశ్వాసము మనకుంటే, ఏదియూ మనకు అసాధ్యము కాదని యేసు మనకు చెప్పియున్నాడు. (మత్తయి.17:20)

నేను చొరవ తీసుకుంటాను మరియు నా విశ్వాసమును క్రియలలో కొనసాగిస్తాను.


## తీర్మానము 1



అతను వెళ్లి, రంగును మరియు బ్రష్షును తీసుకొనివచ్చాడు. తరగతులులేని ఒక రోజు, అతను వెళ్లి ఆ గదికి రంగు పూశాడు. అధ్యాపకుడు (టీచర్) గమనించి చూసినప్పుడు, కిప్ చూపించిన చొరవకొరకు అతను అభినందించాడు. ఇదంతా జరిగిన తరువాత, ఆ గదిని శుభ్రము చేయడానికి ఒక బృందమును రూపించినప్పుడు, కిప్ ఒక నాయకుడిగా ఎన్నుకోబడియున్నాడు.

## కార్యకలాపము 1

### చొరవను తీసుకోవడం



విద్యార్థులు సహాయము చేయగలిగిన విషయాలాను లేక పనులను పట్టిక చేయండి, ఎలాగంటే వారిదగ్గర ఉన్నటువంటి కాగితముతో తోటి విద్యార్థికి సహాయము చేయడం లేక తరగతి కార్యకలాపము అయిపోయిన తరువాత శుభ్రమును చేయడం. మీరు ఇద్దరు లేక ముగ్గురు పిల్లలు చెస్తూ ఉండడం మీరు చూసినప్పుడు, వారిని అభినందించండి. చప్పట్లు కొట్టి అభినందించుటకు ప్రతియొక్కరిని ఆహ్వానించండి. ఇవన్ని చేయుటకు వారి సహాయము వారి చొరవను చూపించిందని చెప్పండి. వారి ఇంటిలోను లేక వారి పాఠశాలయందు వారు చూసిన విషయములను గూర్చి ఆలోచించాలని వారిని అడగండి, వారు సహాయము చేయగలిగిన ఒక వ్రాయమని అడగండి, మరియు ఆ తరువాత వచ్చే వారము అది ఏమిటన్న విషయమును అడగండి.


## కాలానుక్రమము 1

ప్రశ్నలనుండి తీసుకొనిన సమాచారముతో, కాలానుక్రమముకు ఎలీషాను జతపరచండి.

ఏలియా స్థానములో ఎలీషా ఏ సంవత్సరములో వచ్చాడు? జవాబు: సరిసుమారు క్రీ.పూ.850వ సంవత్సరములో.

ఎలీషా ఏ సంవత్సరములో చనిపోయాడు? జవాబు: సరిసుమారు క్రీ.పూ.798వ సంవత్సరములో.

## పద పరిశోధన జవాబులు 1




| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| న | ది | ట | శ | స్వ | ర | ప | పి | యం | టి |
| ధ | ద్న | కా | స్వ | ల | భా | థం | పి | ప్ప | భా |
| స | బ | ఏ | షా | స్థ | ద్న | ప్ర | దు | పి | ద్న |
| థ | బ | లి | పి | ట | త | క | ట | న్న | పి |
| హం | ఎ | యా | పి | కా | ల | పాం | కా | భా | డం |
| హి | ట | ధు | ద్న | రం | సే | వ | దె | ద్న | ప్ర |
| ఆ | కా | భా | లు | పి | భా | తు | క | ను | క |
| ల | రా | ద్న | ద్న | సం | ద్న | ల | రు | ద్న | డు |
| స | క | ధ | శ్వా | క | ను | ల | క | వు | ట |
| థ | ట | వి | న | ట | శ్వా | కా | దే | పి | కా |



## ప్రశ్నోత్తరములు 1


**(పెద్ద విద్యార్థుల కొరకు)**

1. ఒక మంచి పనిని చేయుటకు ముందుగా దేవుడు మిమ్మును పిలవాలని ఎదురుచూడడం అవసరమా? అవసరము లేకపోతే, ఎందుకు? ఈ విషయమును గూర్చి విద్యార్థులు చర్చ చేయనివ్వండి. ప్రత్యేకమైన పిలుపును పొందకండా నీవు ఒక మిషనరీ కాగలవా? దేవుడు మనలను అడగకుండా ఒక పేద వ్యక్తికి గిన్నెడు నీళ్ళు మనము ఇవ్వగలమా? దేవుని విషయాలలో మనము ఎంతవరకు చొరవ చేసుకోవచ్చు? మీ కారును అమ్మి, పరిచర్యకు ఇవ్వగలరా? ప్రత్యేకమైన పిలుపు లేకుండా మీరు మీ ఇంటిని అమ్మి, సేవ చేయుటకు మరియొక దేశమునకు వెళ్ళగలరా?
2. పరిశుద్ధ గ్రంథములోని దేవుని వాక్యమునకు లోబడి లేక విధేయత చూపి ఎంత దూరము వెళ్ళవచ్చును? లేఖనములలో ఇప్పటికే వ్రాయబడినవి కాకుండా దేవునినుండి పిలుపును పొందుకోవడం ఎప్పుడు ప్రాముఖ్యము?
ఒక వైపు దేవుడు మనలను చేయగోరువాటిని అనగా బైబిలునుండి మనము నేర్చుకొనిన వాటిని మనము ఎల్లప్పుడూ అభ్యసించాలి. ఒక కారును నిలిపినప్పుడు కదలించుటకంటే ఆ కారును నడిపించేటప్పుడు దాని దిశా నిర్దేశములను మార్చడము సులభమని ఒక నాన్నుడి ఉంది. ఏదైనా ఆరంభించి, దేవునికొరకు చేయడము ఉత్తమము. అక్కడనుండి దేవుడు మనలను నడుపుతాడు. మరియొకవైపు, మనము పరిపక్వతగల క్రైస్తవులుగా ఎదుగుచున్నప్పుడు, దేవుడు ప్రత్యేకముగా మనలను చేయమన్నవాటిని చెస్తూ, చేయకూడని వాటిని చేయకుండా విధేయత కలిగి జీవించడం చాలా ప్రాముఖ్యము. ఒక మంచి ఆలోచనగా మనకు అనిపించవచ్చు, కాని దేవుడు దానిని మరియొకరు చేయాలని కోరుకుంటాడు మరియు మీరు చేయడానికి మీ కొరకు వేరే ఆలోచన కలిగియుండవచ్చును. మీరు ఎదుగుతూ ఉన్నప్పుడు, మీరు వివేకము కలిగియుండి మీ స్వంత ఆలోచనలతో అడుగులు వేయాలనుకుంటున్నారా లేక దేవుని ఆదేశములకొరకు ఎదురుచూచుటకు ఇష్టపడుతున్నారో లేదో గమనించండి.
3. ఎటువంటి చొరవను దేవుడు ఇష్టపడుతాడు?
లోకములో పెద్ద పెద్ద సంస్థలు వాటిగల యజమానులు చొరవ తీసుకోవాలని ఇష్టపడుతారు. వారు తమ స్థానముయొక్క బాధ్యతను తీసుకొని, ప్రతీది ఎవరో వచ్చి చెప్పి చేయించాలని ఎదురుచూడకుండ ఉండాలని దీని అర్థము. వారిదగ్గర ఉన్నటువంటి పదార్థమును లేక వస్తువును ఇంకా మెరుగుపరచుటకు ఏమి చేయవచ్చునని వారే కనుగోనాలి. వారు కావాలనుకున్నదానిని వారి ఉద్యోగులు చేయగలరుగాని, దానికంటే ఎక్కువగా వారు చేయలేరు లేక వాటిని తక్కువ స్థాయికి తీసుకెళ్ళడానికి చొరవ తీసుకోలేరు మరియు

యజమాని స్థాయివరకు వెళ్ళలేరు. ఇదే పరిస్థితి దేవుని దగ్గర ఉంటుందా? ప్రతియొక్క వ్యక్తి బాధ్యత మరియు చొరవ మీద ఆధారపడి అన్ని స్థాయిలవరకు వెళ్ళే, పెప్సీ కంపనివలె ‹ఉద్యోగస్తుల› కొరకు దేవుడు ఎదురుచూచుటకు అవకాశము ఉందా?


## ఆట 1

### బూరలను ఊదుట



సిద్ధపరచుటకు: బూరలలో చిన్న చిన్న కాగితపు ముక్కలను వేసి, బూరలను ఊదండి. ఆ కాగితపు ముక్కలలో మూడు రకాల రంగులగల కాగితములను వాడండి. తెలుపు రంగుకు 2 పాయింట్లు, పచ్చ రంగుకు 4 పాయింట్లు, మరియు నీలము రంగుకు 6 పాయింట్లు. మీరు ఆ రంగులను మీకు అనుకూలము మేరకు మార్చుకోవచ్చు. ఆడుటకు: తరగతిని రెండు గుంపులుగా చేయండి. మీరు సైగ చేసినప్పుడు, పిల్లలు పరుగెత్తి, బూరలను ఊదుతారు మరియు అందులోనికి చిన్న చిన్న కాగితపు ముక్కలను వేస్తారు. ఏ గుంపుకు ఎక్కువ పాయింట్లు వస్తాయో వారు గెలుస్తారు. గెలిచిన గుంపుకు ఒక చిన్న బహుమానము ఇచ్చి సత్కరించండి.

## హాజరు 1




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

### ఎలీషా

## ఇంటిపని 1

ఈ వారము మీరు నేర్చుకోగలిగి ఒక పెద్ద వ్యక్తిని ఎన్నుకొనండి మరియు వారు మిమ్ములను అడగకుండానే వారికి సహాయము చేయుటకు ముందుకు వెళ్ళండి. వారు పాస్టర్, టీచర్, తల్లిదండ్రులు, లేక దేవునిని అనుసరించుటకు మీకు బోధించగలిగిన వారెవరైనా పరువాలేదు. మీరు ఇది చేస్తాము అది చేస్తాము అని ప్రకటించి హడావిడి చేయకండి గాని దానిని కేవలము చేసి ముగించండి.

చదవండి

1వ రోజు: 2 రాజులు 4:8-13

2వ రోజు: 2 రాజులు 4:14-19

3వ రోజు: 2 రాజులు 4:20-26

4వ రోజు: 2 రాజులు 4:27-31

5వ రోజు: 2 రాజులు 4:32-37

# 2. ఆశీర్వాదమును పొందండి



**బైబిలు కథ: షూనేమియురాలైన స్త్రీ**

2 రాజులు 4:8-37, 8:1-6

## కంఠత వాక్యము 2

ఎఫెసీయులకు 3:20 "మనలో పని చేసే తన శక్తి ప్రకారం మనం అడిగే వాటి కంటే, ఊహించే వాటి కంటే ఎంతో ఎక్కువగా చేయ శక్తి గల దేవునికి."

## కావలసిన కథ 2



పెప్పి ప్రయోగాత్మక ఉపకరణములకొరకు ప్రార్థన చెస్తూ ఉండెను. ఒక రోజు ఆమె తన పొరుగువాడైన ఒక మంచి వృద్ధుడు తన ఇంటి తోటను శుభ్రపరుస్తూ ఉండడమును చూసింది. ఆ తోట ఎక్కువ కలుపు మొక్కలు ఉండేవి, మరియు పొరుగువాడైన ఆ వృద్ధుడు ఒక్కడే ఆ కలుపు మొక్కలను తీయలేడని ఆలోచించింది; అందుకు ఆమె వెళ్లి నేను సహాయము చేయవచ్చునా అని అడిగినప్పుడు, ఆ వృద్ధుడు చేయమని చెప్పాడు. వారిరువురు ఆ తోటను రోజంతా శుభ్రము చెస్తూ గడిపిరి మరియు అది పూర్తిగా మారిన తరువాత, అ వృద్ధుడు ఎక్కువ ఇష్టపడేవాటిని గూర్చి పెప్పిని అడిగాడు. విశేషమైన విజ్ఞాన సంబంధమైన ప్రయోగాలు చేయడం నాకిష్టమని పెప్పి ఆ వృద్ధునికి చెప్పింది.

## ముఖ్య పాఠము 2

విశ్వాస వీరుల కార్యాక్రమానికి మరియొకమారు సుస్వాగతము! ఈ రోజు దైవజనుడైన ఎలీషాకు ఆతిథ్యం ఇచ్చేవారిని గూర్చి మనము చూడబోవుచున్నాము. ఎప్పుడు ఆ ప్రాంతము గుండా ప్రయాణము చేసే ఎలీషాను షూనేమీయురాలైన స్త్రీ మరియు తన భర్త ఇరువురు కలిసి తమ ఇంటికి ఆహ్వానించిరి మరియు అతనికొరకే ఒక గదిని నిర్మించిరి. ఆ విధముగా ఎలీషాను చూసుకోవడానికి కొన్నిమార్లు వారు ప్రయాసపడుతూ డబ్బును వెచ్చించేవారు. యేసు తన ప్రజలను ప్రేమించుచున్నాడని మరియు ఆయన ప్రజలకొరకు మనము చేసే ప్రతివాటిని మరియు ఆయనకొరకు మనము చేసియున్నామన్నట్లుగా ఆయన పరిగణిస్తాడని ఆయన స్పష్టము చేసి చెప్పియున్నాడు (మత్తయి.10:40-42). అయితే మనము ఎప్పటికి దేవుణ్ణి ఆశీర్వదించలేము! ఇతరుల కొరకు మీరు చేసే ప్రతి కార్యముకొరకు, దేవుడు మీ కొరకు ఇంకా గొప్ప కార్యములను చేస్తాడు, వాటిలో కొన్నిటిని భూమి మీద చేస్తాడు మరియు కొన్నిటిని పరలోకములో చేస్తాడు. ఎక్కువ మంది ప్రజలు చేసేదానికంటే అతీతముగా వారు ఎలీషా కొరకు ఒక గదిని నిర్మించారు, అయితే ఆ గది దేవుడు షూనేమీయురాలైన స్త్రీని అనేక విధాలుగా ఆశీర్వదించినదానికంటే చాలా చిన్నదిగా ఉండెను! ఆమె కుమారుని కలిగియుంటుందని ఎలీషా ప్రవచించినందుకు అతను చాలా కృతజ్ఞుడిగా ఉండెను. అది జరుగుతుందని మరియు ఆ అశీర్వాదమును పొందుకుంటుందని నమ్ముటకు వెనకంజ వేసియుండెను. దేవుడు మనలను ఆశీర్వదించినప్పుడు, కొన్నిమార్లు వాటిని పొందుకొనుటకు కష్టంగా ఉండే భావనను కలిగియుంటాము! అయితే దేవుడు మిమ్మును ఆశీర్వదించాలని అనుకున్నప్పుడు, కేవలము దేవునిని నమ్మి, వాటిని అంగీకరించండి. దేవుడు మిమ్మును ఎంతగా ప్రేమించుచున్నాడన్న విషయము మీకు చూపించుటకు ఆయనకు అనుమతినివ్వండి; మరియు ఆయన మిమ్మును ఎక్కువెక్కువగా ప్రేమించుచున్నాడు!

అనేక సంవత్సరాల తరువాత, ఒక బిడ్డ చనిపోయింది. ఆమె అక్కడ ఏడ్చి ప్రలాపించింది. ఆ సమయములో తనకున్న బాధనుబట్టి దేవుని దగ్గర పిచ్చిదానివలె మారిపోయింది. ఆమె వెళ్లి తన భర్త దగ్గర ఏడవవచ్చును. అలా చేయకుండా, ఆమె నేరుగా ఎలీషా దగ్గరకు వెళ్లి, దేవుని సహాయముకొరకు వేడుకొనినది. ఎలీషా ఆమెతోపాటు వెళ్లి, దేవునికి ప్రార్థించెను, ప్రార్థించిన వెంటనే ఆ బిడ్డ తిరిగి బ్రతికెను! దేవుడు మీకు ఇవ్వబడిన ఆశీర్వాదమును జాగ్రత్తగా చూసుకొనుటకు దేవునిని మీరు విశ్వసించగలరా? చెడు కార్యములు జరిగినప్పుడు, సహాయముకొరకు దేవునిని అర్థించగలుగుచున్నారా? ఆయన మిమ్ముని ఎక్కువగా ప్రేమించుచున్నాడు! ఆయన మిమ్ముని బాగుగా చూసుకోవాలనుకుంటున్నాడు మరియు మంచి చెడు సమయాలన్నిటిలో మీకు తోడుగా ఉండి ఆశీర్వదించాలనుకుంటున్నాడు. షూనేమీయురాలైన స్త్రీవలె, మొట్ట మొదటిగా దేవుని దగ్గరికి వెళ్లి, సహాయము కొరకు వేడుకొనుము.

క్షామమును బట్టి సుమారు 7 సంవత్సరములు దేశమును విడిచిపెట్టి వెళ్ళమని ఎలీషా షూనేమీయురాలుని హెచ్చరించాడు. వారు తిరిగి వచ్చినప్పుడు, వారి భూమిని తిరిగి ఇవ్వమని అడుగుటకొరకు రాజునొద్దకు వెళ్ళిరి, అక్కడ ఒక అద్భుతమైన సంఘటన జరిగింది. వారు లోపలికి వచ్చినప్పుడు, ఎలీషా దాసుడు ఎలీషాను గూర్చిన విషయాలను చెప్పుచున్నాడు, ఆ విషయాలలో షూనేమీయురాలి కుమారుని బ్రతికించిన సంఘటన కూడా ఉండెను. దేవుడు తన జీవితకాలమంతా తనను ఆశీర్వదించుటకు జరిగిన చెడు కార్యమును కూడా ఆయన ఉపయోగించుకొనుచున్నాడు. ఆ బిడ్డ చనిపోకుండా, తిరిగి బ్రతికింపబడకుండ ఉన్నట్లయితే, చెప్పుకోవడానికి పెద్ద విషయము అక్కడ ఉండేది కాదు. ఈ సంఘటన విషయమై రాజు అడిగాడు, ఆ తరువాత ఆమె భూమిని మాత్రమె తిరిగి ఇవ్వకుండ, 7 సంవత్సరములనుండి ఆ భూమినుండి పండే పంటకు వచ్చే ధనముకూడా చెల్లించాడు! మీకొరకైన దేవుని ప్రేమను మీరు నమ్మండి మరియు ఆయన మీకిచ్చే ఆశీర్వాదములను పొందుకొనండి.

నేను ఇతరులకొరకు మంచి చేయాలని నిర్ణయించుకొనియున్నాను మరియు నాకొరకు దేవుడు ఉంచిన దేవుని ప్రేమను మరియు ఆశీర్వాదములను అంగీకరిస్తాను.

## నిర్ణయం 2



ఆ తరువాత రోజు పెప్పి యొక్క పొరుగువాడైన ఆ వృద్ధుడు ఒక పెట్టెతో తన ఇంటికి వచ్చి, "ఇది నీ కొరకు నేను తీసుకొని వచ్చాను. దీనిని తెరిచి చూడు" అని చెప్పాడు. పెప్పి ఆ పెట్టెను తెరిచి చూచినప్పుడు, అందులో క్రొత్త ప్రాయోగాలయ ఉపకరణము ఉండటము చూసింది. ఆ తరువాత ఆ అమ్మాయి, "లేదు, నేను దీనిని తీసుకోలేను" అని చెప్పింది! ఆ పొరుగు వ్యక్తి ఇలా అన్నాడు, "నా కొరకు నీవు చేసినదానికొరకు బహుమానముగా దీనిని నీ కొరకు ఇవ్వమని దేవుడు నాకు చెప్పాడు." వెంటనే పప్పి, "ఇది చాలా ఎక్కువ!" అని చెప్పింది, ఆ వ్యక్తి మరు వెంటనే, "ఇది నీది, నేను నీకు ఇస్తున్నాను" అని చెప్పాడు.

## కార్యకలాపము 2

### ఆతిథ్యమిచ్చు చేతులు




ఒక కాగితము మీద మీ రెండు చేతుల బొమ్మను గీయండి. అవి విడివిడిగా ఉండునట్లు చూసుకోండి. ఆ చేతుల గీతల అంచుల చుట్టూ కత్తిరించి, ఒక చిన్న పుస్తకము మాదరిగా మడవండి. అ పుస్తకమునకు వెలుపల, ఆ విద్యార్థి తన పేరును వ్రాసుకుంటాడు. లోపలి భాగములో, షూనేమీయురాలు ఎలీషాకు చేసినట్లుగా ఆతిథ్యము ఎలా ఇవ్వాలనే దానిని గూర్చిన ఆలోచనలను వ్రాయండి.


## కాలానుక్రమము 2

షూనేమీయురాలైన స్త్రీ మరియు ఎలీషా మధ్యన జరిగిన సంఘటన ఈ సంవత్సరములో జరిగింది? జవాబు: సుమారు క్రీ.పూ.847వ సంవత్సరములో జరిగియుండవచ్చును.

## పద పరిశోధన జవాబులు 2

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| లు | శ | స్వ | డిం | ట | హం | కా | ప | పీ | యం |
| ఎ | ప | పీ | ను | ను | ధ్యం | ల | స | ప | పీ |
| ల | లీ | కొ | ప | తి | జ | కా | మ్మ | హో | యం |
| కా | దు | షా | ఆ | యం | క | వ | క | క | యం |
| పొం | క | లో | శీ | దే | రు | ను | ము | ట | ప |
| ట | ట | ను | ర్వా | ల | వు | ర్యు | లో | కా | మ |
| కా | కా | శ్వా | దం | కా | కా | డు | ను | ప్రే | ను |
| గ | ల | ప | కో | త | లు | యం | శ్వా | ప | పీ |
| ది | కా | శ | దుః | బా | ప | పీ | ప | ను | ఖం |
| ప | పీ | అ | హం | కా | ప | పీ | యం | దుః | యం |





## ప్రశ్నోత్తరములు 2


**(పెద్ద విద్యార్థుల కొరకు)**

1. ముసుగులో ఉంచబడిన ఆశీర్వాదములుగా ఏ సంగతులు లేక ఏ పరిస్థితులు ఉంటాయి?
   దేవునినుండి వచ్చే ఆశీర్వాదము పొందుకోవడానికి మనము సిద్ధముగా ఉండకపోవచ్చు, ఎందుకంటే అనేకమార్లు దానిని మనము ఆశీర్వాదముగా ఎంచకపోయియుండవచ్చు. ఉదాహరణకొరకు, మనము మరియొక పట్టణముకు వెళ్తున్నామని మన తల్లిదండ్రులు నిర్ణయించుకొనినట్లయితే, క్రొత్త స్థలములో కొంతమట్టుకు జీవితము కష్టకరముగా ఉంటుంది. అయితే మీరు ఆ పట్టణములో మీకు కాబోయే జీవిత భాగస్వామిని కలుసుకున్నట్లయితే?
2. దేవుడు ఎక్కువగా విలువనిచ్చేది మన ఆత్మీయతనా లేక భౌతిక జీవితమునా? దేవుడు ఆత్మీయమైన ఆశీర్వాదమును ఎక్కువగా ఇస్తాడా లేక భౌతికమైన ఆశీర్వాదమును ఎక్కువగా ఇస్తాడా?

షూనేమీయురాలైన స్త్రీకొరకైతే దేవుడు భౌతిక అశీర్వాదముకు మాదరిగి ఆమెను ఉంచాడు. అయితే మన ఆత్మీయ జీవితాలు మన భౌతిక జీవితాలకంటే ఎక్కువ ప్రాముఖ్యమైనవి. ఒక వ్యక్తిగా మీ కొరకు ఉత్తమ ఆశీర్వాదములు ఉంటాయి, కాని మీ కడుపును నింపేవిగా ఉండవు. ఉదాహరణకొరకు, ఎక్కువ గర్వము మన భవిష్యత్తులేని పనికొరకు మనలను చెడుపుతుంది.

3. దేవుడు మనలను తగ్గింపులోనికి నడిపిస్తే అది అశీర్వదమా? అవును!!!


## ఆట 2



### గాలి బూర వాలిబాల్

పిల్లలందరూ చక్కగా చక్కాముక్కలు వేసుకొని వృత్తాకారములో కూర్చోవాలి. వారు నేల మీద అతుక్కుపోయినట్లుగా ఉండాలని మరియు వారు కేవలము చేతులను మాత్రమే ఆడించాలాని పిల్లలకు చెప్పాలి. ఊదిన బలూన్ (గాలి బుడగ లేక బూర) తీసుకొని వారి మధ్యలోనికి విసరండి. వాలిబాల్ ఆడినట్లుగా వారు ఆ బూరను ఒకరినుండి మరియొకరికి ఎగురవేస్తూ ఆడాలి. అలా ఆడుతూ ఉండగా ఒకవేళ ఒకరు ఆ బూరను క్రిందకి జారి విడిచినట్లయితే, అప్పుడు వారు ఆ చేతితో ఇక ఆడకూడదు, అలాగే ఇంకొక చేతితో ఆడాలి, ఆ చేయితో ఆ బూరను జార విడిచితే, ఆ చేతితో ఇక ఆడకూడదు. ఇలా తలతో భుజాలతో ఆడుతూ వెళ్ళాలి. కూర్చొని అన్ని అవయవములతో ఆడగా విఫలమయ్యేవరకు ఆడుతూ, చివరికి ఆ ఆటనుండి బయటకి వస్తాడు.

## హాజరు 2




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

### చిన్న ప్రవక్తలు

## ఇంటిపని 2

ఈ వారము ఎవరికైనా మంచిది చేయడానికి ఒక మార్గముకొరకు ఎదురుచూడండి, మీ ఇంటిలోనికి వచ్చిన అతిథులకు సేవ చేయుటకు మీ తల్లికి సహాయము చేయునట్లుగా లేక మీ దగ్గర ఉన్నటువంటి బొమ్మలలో ఒకటిని ఒకరికి ఇచ్చునట్లుగా ఒక మార్గమును ఎన్నుకొనండి. దేవుడు మీ కొరకు ఏదైనా మంచి కార్యమును చేస్తాడేమోనని ఈ వారమంత పరిశీలన చేయండి. ఈ వారము ఎవరైనా ఏదైనా మీకు మంచిది చేసినట్లయితే, వారికి వందనములు చెప్పండి, ఆ తరువాత రహస్యముగా దేవునికి వందనాలు చెప్పండి. ఎందుకంటే మన జీవితములో జరిగే మంచి కార్యములన్నిటికి ఆయనే మూలము లేక ఆధారము.

### చదవండి

1వ రోజు: 2 రాజులు 5:1-6

2వ రోజు: 2 రాజులు 5:7-10

3వ రోజు: 2 రాజులు 5:11-14

4వ రోజు: 2 రాజులు 5:15-20

5వ రోజు: 2 రాజులు 5:21-27

# 3. అర్ధవంతంగా లేకపోయిన విధేయత చూపండి



**బైబిలు కథ: నామాను**

2 రాజులు 5

## కంఠత వాక్యము

సామెతలు 3:5 "నీ స్వంత తెలివితేటలపై ఆధారపడకుండా మనస్ఫూర్తిగా యెహోవాను నమ్ముకో."

## కావలసిన కథ 3



బజ్ ఒక పప్పెట్ ప్రదర్శనకు ఆహ్వానించబడియున్నాడు, ఇది చాలా వినోదముగా ఉంటుంది! తన స్నేహితులందరూ అక్కడికి వెళ్ళుచున్నారు. ప్రదర్శన రోజున, వారు బాంబి లాంటి అనేకమైన చిత్రాలను చూపించుబోవుచున్నారని దూరదర్శనములో ప్రకటించారు, ఇది బజ్.కు చాలా ఇష్టము. అప్పుడు అతను, "నేను దీనిని వదులుకోకూడదు, పప్పెట్లు చాలా వినోదముకరముగా ఉంటాయి" అని అనుకున్నాడు. ప్రదర్శనకు వెళ్ళే సమయము వచ్చినప్పుడు, బజ్ స్నేహితులు తనను తీసుకు వెళ్ళడానికి వచ్చిరి.

## ముఖ్య పాఠము 3

వీరుల కార్యక్రమమునకు సుస్వాగతము! తనను తాను తగ్గించుకొనుటకు నేర్చుకొనిన మరియు కార్యములు ఎలా జరగాలోనని నిర్ణయించుకొనుటకు దేవునికి అవకాశమునిచ్చిన ఒక గొప్ప వ్యక్తిని మనము చూడబోవుచున్నాము. నామాను అనే వ్యక్తి సైన్యాధిపతి యుండెను మరియు ఇతడు అందరిద్వార ఉన్నత గౌరవ మర్యాదలు పొందుచుండెను. అతను ప్రఖ్యాతి పొందిన గొప్ప వాడైయుండెను. మీరు ప్రఖ్యాతిగాంచిన వ్యక్తిగా ఉన్నప్పుడు, గొప్పవారుగా ఉన్నప్పుడు దేవుడు కూడా మిమ్మును గొప్ప వ్యక్తిగానే చూడాలని ఎదురుచూడడం చాలా సులభము. అయితే దేవుడు పక్షపాతము చూపించడు. నామాను దేవుని వైపుకు సరియైన అడుగులు వేశాడు, ఆయన అనుసరించుటకు తన ఆశలన్నిటిని ఆయన మీదను వేసియుంటాడు. నామానుకు కుష్టు రోగమును కలిగియుండెవాడు, ఇది ఒక భయంకరమైన చర్మరోగము. తన భార్య దాసియైన ఒక అమ్మాయి, దేవుని ప్రవక్త ఉన్నటువంటి ఇశ్రాయేలు వెళ్లాలని చెప్పింది. నామాను ఆ చిన్న పాపమును నిర్లక్ష్యపెట్టియుండవచ్చును గాని అలా చేయకుండా ఆ మాటలు వినుటకు మరియు అమ్మాయి సలహాలను పాటించుటకు నిర్ణయించుకొనెను. దేవుడు ప్రజలందరి ద్వారా మాట్లాడుతాడు, మరియు లోకము దృష్టిలో చిన్నవారి మాటను మరియు బలహీనులైన వారి మాటను (దేవుని దృష్టిలో మనమందరము సమానమే) వినుటకు మనము ఇష్టపడకపోయినట్లయితే, తప్పకుండ మనము దేవుడు మనకు చేయబోయే కార్యమును పోగుట్టుకుంటాము. నామాను అమ్మాయి సలహాను అనుకరించాడు, దేవుని సహాయము కొరకు ఇశ్రాయేలుకు వెళ్ళాడు. మరలా ప్రవక్త ఇంటిలో నామాను ఒక గొప్ప వ్యక్తిగా తనను చూడాలనుకున్నాడు. కాని యోర్దాను నదిలో 7 మార్లు మునిగి లేవమని చెప్పటకు ప్రవక్తయైన ఎలీషా తన సహకారిని పంపించెను. నామాను కోపోద్రేకిగా మారినప్పటికిని ప్రవక్త చెప్పిన మాటలకు లోబడాలని వేడుకొనిన తన దాసుల మాటలను వినుటకు నిర్ణయించుకొనెను. దేవునిని వెంబడించునప్పుడు ఎటువంటి అర్ధము గోచరించకపోయిన గర్వమును దరికి రానివ్వకండి. సామెతల గ్రంథములో మనలను మనము నమ్ముకోకుండా దేవునినే నమ్మాలని మనము చదువుతాము (సామెతలు. 3:5). యోర్దాను అంత బాగుండదు. ఒకసారి ఊహించుకొనండి, నామాను ఆ గబ్బు నీళ్ళల్లో నిలువబడియున్నాడు. నది ఒడ్డున తన ఒంటెలు, తనతో తీసుకొనివచ్చిన బంగారు, సంపదతోపాటు తన సేవకులందరూ అతనిని చూస్తూ ఉన్నారు. బహుశః అతను 5 లేక 6 సార్లు ఈ పనిని చేయకుండ ఆపటానికి శోధన





పొందియుండవచ్చును, ఎందుకంటే ఇది పనికిమాలిన పని ఆలోచించియుండవచ్చును. అయితే అలా చేయకుండా, ప్రవక్త ఆదేశించినట్లుగా లోబడుటకు ఇష్టపడి, నదిలో 7 మార్లు మునిగి లేచెను. అప్పుడు అతను స్వస్థత పొందెను! అప్పటివరకు తనకు పనికిమాలినవిగా కనబడినవన్ని తనను బాదించకుండగ, సంతోషమును కలుగజేసెను. మీ విధేయత ద్వారా దేవుడు చేస్తున్నాడని మీరు చూచినప్పడు, అర్థవంతముగా లేని విషయాలన్నీ ఇకమీదట నిన్ను బాధించవు. నామాను ఎలీషాకు కృతజ్ఞతలు చెప్పడానికి మరియు తాను తీసుకొనివచ్చిన బహుమానములు ఇవ్వడానికి తిరిగి వెళ్ళాడు. అయితే ఎలీషా వినయముగా నడుచుకోవడానికి ఎన్నుకున్నాడు మరియు బహుమానములన్నిటిని తిరస్కరించాడు. ఎలీషా దాసుడైన గేహజి తగ్గించుకొనుటకు ఎన్నుకోలేదు గాని ఆ నిధి వెంట పరుగెత్తుటకు వెళ్ళాడు. అయితే అదనంగా వచ్చే నిధితో (బహుమానములతో) సంతోషముగా జీవించుటకంటే, గేహజి తన జీవిత కాలమంత కుష్టు రోగముతో జీవించాడు. మిమ్మును మీరు హెచ్చించుకొనకుండ దేవుడే మిమ్మును హెచ్చించులాగున మిమ్మును మీరు తగ్గించుకోమ్మని యేసు చెప్పాడు (లూకా.14:11). నామాను కొంత కాలము మాత్రమె అరామియాన్ సైన్యములో తను సాధించిన వాటికి ప్రసిద్ధి చెందాడు, కాని తాను దేవునికి లోబడినందుకు ప్రపంచమందంతట వేవ్వేల కొలది సంవత్సరములు ప్రసిద్ధి చెందాడు.

అది అర్థవంతగా లేకపోయినా, నేను విని విధేయత చూపుటకు ఎన్నుకొనియున్నాను.

## తీర్మానము 3



చిత్ర ప్రదర్శన ఎక్కువ ఆసక్తికరముగా ఉంటాయి కాబట్టి నేను వెళ్ళనని బజ్ వారితో చెప్పాడు. తరువాత తన స్నేహితులు ఎక్కువ ప్రోద్భలము చేసేకొలది, అతను వెళ్ళుటకు ఒప్పుకొనియున్నాడు. ఆ సందర్భములో, బజ్ మరియు తన స్నేహితులు తమ హృదయములలోనికి యేసును స్వీకరించారు, మరియు వారి జీవితాలు రూపాంతరము చెందాయి! ఇప్పుడు జరిగిన వాటన్నిటితో అతను సంతోషముగా ఉన్నాడు.

## కార్యకలాపము 3

### నేను చెప్పినదానిని చేయుము, నేను చేసిన దానిని చేయవద్దు




ఉపాధ్యాయుడు నిలువబడియుండగా, ఆయన ముందు విద్యార్థులందరూ నిలువబడియుంటారు. అప్పుడు ఉపాధ్యాయుడు తన శరీరములో వేరొక చోట ముట్టి చూపిస్తూ, వారి శరీరములో ఒక భాగమును ముట్టుకొనుటకు నోటి ఆదేశాలను ఇస్తూ ఉంటాడు, ఉదాహరణకు, ముక్కు, మోకాలు, వెంట్రుకలు, మొదలగునవి. ఉదాహరణకు, ఉపాధ్యాయుడు తన మోకాలును ముట్టుకుంటూ విద్యార్థులకు వారి తలలను పట్టుకొనుమని చెబుతూ ఉంటాడు. ఇలా చేయడము విసుగు చెందిన పిల్లలు, క్రింద కూర్చోవచ్చు. విసుగు చెందనివారు గెలుస్తారు.

## కాలానుక్రమము 3

నామాను తన కుష్టు రోగమునుండి ఏ సంవత్సరములో స్వస్థత పొందాడు? జవాబు: సరిసుమారు క్రీ.పూ.830వ సంవత్సరములో

## పద పరిశోధన జవాబులు 3

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ద్నె | డు | ల | పీ | ద్ధం | ల | కు | ద్నె | శ్వా | ల |
| ఏ | ల | కా | బ | క | కా | ల | ష్ఠ | ప | కా |
| క | కా | అ | నా | రో | గ్యం | కా | పి | రో | పి |
| వి | పి | శ్వా | హం | ట | శ్వా | పి | ల | క | గం |
| క | ధే | ప | ల | కా | పు | శ్వా | కా | రో | జీ |
| ట | శ్వా | య | కా | గ్గిం | ర | ప | పి | హ | క |
| కా | ప | ది | త | కో | ప | ము | గే | క | ట |
| లు | న్న | ఏ | ప్ర | లో | న | య | మా | ను | కా |
| చి | ప్ర | లో | లి | స్నా | శ్వా | మ్మ | ర్గా | ల | లు |
| ట | శ్వా | కా | వే | షా | ప | యొ | కం | కా | ద్నె |





## ప్రశ్నోత్తరములు 3

**(పెద్ద విద్యార్థుల కొరకు)**

1. భూమి మీద మనము చేసే క్రియలకొరకు దేవుడు నిజముగా మనకు బహుమానములు ఇస్తాడా?

   కొన్ని మార్లు విశ్వాస లేమిని బట్టి, మనము దేవుని వాగ్దానములను నమ్ముటలో సోమరులమవుతాము. లోకములో న్యాయానికి స్థలములేదని మనము చూస్తాము, పరలోకము కూడా అలాగే ఉంటుందని మనము ఊహించుకుంటాము మరియు భూమి మీద మనము చేసే పనుల విషయమై మనము ప్రేరణను కోల్పోవుతూ ఉంటాము. విభిన్నమైన బహుమానములను గూర్చి మాట్లాడండి మరియు ఆ బహుమానములను పొందుకొనుటకు విద్యార్థులు ఏమి చేస్తారో చూడండి.

2. మీరు క్రొత్త ఫోనును తీసుకున్నప్పుడు ఏమి చేస్తారు?


   వినోదము కొరకు, మీరు ఇష్టపడి చేసే పనులు ఏమిటి అని చర్చించండి. దేవుడు మనకు తాంత్రికపరమైన బహుమానములు కూడా ఇవ్వవచ్చు నన్నట్లుగా వారు ఆలోచించనివ్వండి. మనము ఊహించు వాటికంటే పరలోకము మరియు ఆయన మనకు ఇచ్చే బహుమానములు ఉత్తమమని దేవుడు చెప్పాడు....అందుచేత దేవుడు తాంత్రికపరమైన బహుమానములతో కూడా మనలను ఆశ్చర్యచకుతులుగా చేస్తాడు! ఉదాహారణకు, గాటిమాలలో ఇప్పుడే విడుదలైన ఐపాడ్.ను గెలుచుకోవడానికి వారు పోటీలను పెట్టారు. ఆ బహుమానముకు తగినట్లుగా అందులో పాల్గొనేవారు ఎంతో కృషి చేయవలసియుంటుంది. ఒక అమ్మాయి బ్రతికియున్న ఒక పురుగును తిన్నది, దానిని గెల్చుకున్నది!! అమ్మో. మీరు దేవునికొరకు ఏమి చేస్తారు?

3. మీరు చేయలేని పనిని చేయాలని దేవుడు చెబితే, మీరు చేస్తారా? బహుమానము పొందుకొనగలరా? యొర్దాను నదిలో మునిగి లేవమని ప్రవక్త నామానుకు చెప్పినప్పుడు, నామాను ఎలా కోపపడ్డాడో జ్ఞాపకము చేసుకొనండి. తనకున్న కుష్టు రోగము

వెళ్లిపోతుందని ఆ సమయములో తనకు తెలియదు. మీకు ఇష్టము లేని విషయాలను తెలియజేయండి, ఆ తరువాత మీకు కావలిసిన వాటిని తెలియజేయండి, ఎలా అంటే క్రొత్త ఫోన్ లేక మీ కుటుంబము కొరకు సమాధానములాంటివి. మీకు కావలసిన పొందుకొనిన తరువాత కూడా మీకు ఇష్టములేని వాటిని చేయాలనుకుంటారా?

## ఆట 3

### నిధిని వేటాడడం



గుంపులుగా తరగతిని విభజించండి మరియు ఆ గుంపులోనుండి ఒకరు వచ్చి ఆట ఆడాలి, మిగిలినవారు వారి గుంపు నుండి వచ్చిన ఆటగాడికొరకు నవ్వుతూ చప్పట్లు కొట్టాలి. ప్రతి గుంపుకు ఒక బక్కెట్టు నిండా లేక ఒక గిన్నెనిండ మట్టిని నింపి పెట్టండి (లేక ఓట్ మీల్ లేక ఇతర గడ్డి బురదను తీసుకోండి). ఆ మట్టిలోగాని లేక బురదలోగాని గాయపరిచే విధంగా ఏవి ఉండకుండా చూసుకోండి. ప్రతి బురద బకెట్టులోగాని లేక మట్టి బకెట్టులోగాని "నిధిగా" చెప్పుకొనుటకు చిన్న చిన్న వస్తువులను దాచిపెట్టండి లేక కాగితపు ముక్కలను మరియు రాళ్ళను దాచిపెట్టండి. ఇలా ప్రతి గుంపు కొరకు చేయండి. మీరు "వెదకండి" అని చెప్పినప్పుడు, వారు 30 సెకెండ్లలో కాగితపు ముక్కలటిని ప్రతి ఆటగాడు తమ చేతులతో కనుగొనాలి. చిన్న పిల్లలకు ఎక్కువ సమయమును ఇవ్వండి. ఆ మట్టిగాని లేక బురదగాని క్లిష్ట సందర్భాలను సూచిస్తున్నాయని, మెరుస్తున్న కాగితపు ముక్కలు దేవుని దగ్గర సంబంధమనే నిధిని సూచించుచున్నాయని, మరియు రాళ్లు ఒకరి హృదయమును కఠినత్వమును సూచిస్తున్నాయని వివరించి చెప్పండి. ఒకరు ద్వేషముతో ఎదగకుండా ప్రతియొక్కరు ఆ నిధికొరకు వెదికే బాధ్యత ఉన్నది.




## హాజరు 3

ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

### కుష్టు రోగము

## ఇంటి పని 3

మీ తోబుట్టువుల మాటలను వినండి, మీ స్నేహితుల తోబుట్టువుల మాటలను వినండి, లేక మీరు ఎవరి విషయములోనైతే శ్రద్ధ వహించి వినరో వారి మాటలను వినండి. వారి దృష్టికోణమునుండి కూడా అర్థము చేసికొనుటకు ప్రయత్నించండి. మీరు తప్పు చేస్తున్నారని వారేమైనా చెప్పినట్లయితే లేక వారికి అనానుకూలముగా ఉన్నవాటిని చెప్పినట్లయితే, వాటిని విని, మీ క్రియలను మార్చుకొనండి.

### చదవండి

1వ రోజు: 2 రాజులు 18:14-19

2వ రోజు: 2 రాజులు 20:1-6

3వ రోజు: 2 రాజులు 20:7-11

4వ రోజు: నెహెమ్యా.1:1-6,11

5వ రోజు: నెహెమ్యా 2:1-5

# 4. దీనిని గూర్చి ఏదైనా కార్యము చేయండి



**బైబిలు కథ: హిజ్కియా మరియు నెహెమ్యా**

2 రాజులు 18:1-8,20:1-11, 2 దిన.29:1-19, 29:35-36, నెహెమ్యా.1:1-2:5

## కంఠత వాక్యము 4

యోహాను 15:15 "నేను ఇక మిమ్మల్ని దాసులు అని పిలవను. ఎందుకంటే దాసుడికి యజమాని చేసేది తెలియదు. నేను మిమ్మల్ని స్నేహితులని పిలుస్తున్నాను. ఎందుకంటే, నా తండ్రి నుంచి నేను విన్నవన్నీ మీకు తెలియజేశాను."

## కావలసిన కథ 4



వర్షము కురిసిన తరువాత కామెట్ ఇంటి ముందున్న వీధి చాలా గుంతలమయంగా మారి దురవస్థలో ఉన్నది. ఆ గుంతలలో పడకుండా సైకిల్ వేసుకొని వెళ్లలేనంత దుస్థితిలో ఉన్నది. అందుచేత అతను మట్టి మరియు రాళ్ళతో ఆ దారిని లేక వీదిని నింపి సరిచేయాలని లేక బాగుచేయాలని నిర్ణయించుకున్నాడు. తన వెంట్రుకలు మరియు బట్టలు బురదమయంగా మారేంత ఎక్కువ పని ఉండెను. ఇరుగు పొరుగు వారి పిల్లలను తనను ఎగతాళి చెస్తూ, తన దీన పరిస్థితిని చూచి ఇంకా ఎక్కువగా పరిహాసము చెస్తూ ఉండిరి.

## ముఖ్య పాఠము 4

ఈ రోజున మనము ఇద్దరు విశ్వాస వీరులను చూడబోవుచున్నాము. ఇంతవరకు మనము దేవునికి ఎలా విధేయత చూపాలి, ఆయన నడిపింపును ఎలా అనుసరించాలి మరియు ఆయనను ఎలా వెంబడించాలి అనే విషయాలను నేర్చుకొనియున్నాము. మన జీవిత కాలమంతా నిరంతరముగా పనిచేయు వారమైయున్నామని చెప్పటకు అవన్నీ అద్భుతమైన పనులు లేక కార్యములు. అయితే, ఎల్లప్పుడూ పనులు చేయాలని చెప్పటకు దేవునికొరకు ఎదురు చూడనక్కరలేదని ఆయన కోరుకొనుచున్నాడు (కీర్తనలు 32:9). మనము ఈ రోజు చూడబోవుచున్న ఇద్దరు వీరులు దేవుని స్వరమును విన్నవారుగాని లేక వారు చేసినవాటిని చేయుటకు వారు ఆజ్ఞ పొందిన వారుగాని ఉండవచ్చు. ఇద్దరు అవసరతను గుర్తించి, దీనిని గూర్చి ఏదైనా చేయుటకు నిర్ణయము తీసుకున్నవారే. హిజ్కియా 25 సంవత్సరములకే రాజుగా మారాడు, ఇశ్రాయేలు ఎలా దేవుని తిరస్కరించియున్నారన్న విషయమును మరియు దేవాలయమును పాడుబడినదానిగా వదిలిపెట్టియుండడం చూశాడు. ఇవి రెండు అతనిని ఎంతగానో బాధించాయి, అందుచేత అతను ఒక నిర్ణయము తీసుకొని, దేవాలయమును శుభ్రపరచుటకు మరియు దానిని బాగుగా నిర్మించుటకు ప్రజలను నడిపించియుండెను. అతను కూడా దేశమంతా తిరిగి, విగ్రహములన్నిటిని పడగొట్టి, ప్రజలందరికి ఒక్క దేవునిని మాత్రమె ఆరాధించాలని ప్రజలకు ప్రకటించెను. అదేవిధముగా, చాలా కాలమువరకు ఇశ్రాయేలు చెరగొని వెళ్ళిన అనేక సంవత్సరములకు, యెరూషలేము గోడ పాడుబడిన స్థితిలో ఉందని మరియు ప్రజలందరూ దురవస్థలో ఉన్నారని నెహెమ్యా విన్నాడు. అతను వాస్తవానికి నాయాకుడు కాదు కాని తనను ఎదో ఒకటి బాధకు గురి చేసింది, మరియు దానిని గూర్చి ఏదైనా ఒకటి చేయాలని అతను నిర్ణయించుకున్నాడు. ప్రార్థన, ఉపవాసముండి, దేవునిని వెదకిన తరువాత, అతను వెళ్లి పారసీక రాజు అనుమతిని కోరెను, మరియు యెరూషలేము గోడను పునర్మించుటకు కావలసిన వనరులను ఇవ్వమని అడిగెను. అతను వెళ్లి యెరూషలేములో నివాసముంటున్నవారినందరిని ఒకదగ్గరికి చేర్చి, ఇరుగు పొరుగువారి వ్యతిరేకత ఉన్నప్పటికిని ఆ కార్యము చేయుటకు ముందుకు వెళ్ళెను.

మనమందరమూ ఒకరినొకరు ప్రేమించుకొనుమని యేసు చెప్పాడు, ఎలాగంటే, ఆయన పనినిగూర్చి ఇతరులు తెలుసుకొనునట్లుగా ప్రేమించాలి. తన ప్రజల కొరకు మంచి చేయుటకు ఆయన మనలను నమ్మియున్నాడు (యోహాను.15:12-17). ఒకరోజున తెలియకుండానే నువ్వు ఒక కలను కనుటకు ప్రారంభిస్తావు. లోకములో అన్యాయము ఉంది, సంఘములో ఏదో ఒకటి కొరత ఉన్నది, వీదుల మీద గాయపడినవారు, ఇల్లు కుటుంబాలు కావలసిన పిల్లలు, అద్భుతమైన ప్రేమగల దేవునిని గూర్చి వినని ప్రజలు, లేక సహాయము కోరే ప్రజలు ఇలా ఎన్నో విషయాలు ఉన్నాయి. వీటల్లో ఏది మిమ్మును బాధపెడుతోంది? మీరు దు:ఖపడునట్లుగా ఏది చేస్తోంది లేక దేనిని గూర్చి ఆలోచిస్తూ రాత్రి సరిగ్గా నిదురపోవడం లేదు? ఇది మిమ్ములను మాత్రమె బాధించడం కాదు గాని ఇవన్ని దేవునిని కూడా బాధిస్తున్నాయి మరియు ఆయన ఈ పనిలోనికి మిమ్మును కూడా ఆహ్వానించుచున్నాడు. ఎదురు చూడాలని దేవుడు చెప్పినప్పటికి, మీరు విధేయత చూపేవారుగా ఉన్నప్పటికిని, ఆదేశాలకొరకు ఎదురు చూడవద్దు. లేకపోతె, దానిని గూర్చి ప్రార్థన చేయడం ఆరంభించండి. ఆ పనిలో మార్గదర్శకత్వము కొరకు, సహాయము కొరకు మరియు మీకు కావలసిన తర్ఫీదు కొరకు ఆయనను అడగండి. దీనిని గూర్చి పని చేసే ప్రజలను కనిపెట్టండి మరియు వారిని కలుపుకొనుటకు మార్గాలను వెదకండి. ఈ పనిని గూర్చి ఎవరూ చేయకపోయినట్లయితే, నీవే ఆ మార్గాన నడిపించు! మీరు సిద్ధంగా ఉన్నామని అనుకునేంతవరకు ఎదురుచూడవద్దు, ఎందుకంటే మీరు ఎప్పటికి సంపూర్ణముగా సిద్ధపడలేరు. మరియు దేవుడు మిమ్ములను ఒక బిడ్డగా ఉపయోగించుకొనలేడని ఆలోచన చేయవద్దు (1 తిమోతి.4:12). మీరు చేయలేనివాటిని గూర్చి మీరు చింతించవద్దుజ; మీరు చేయగలిగిన వాటిని గూర్చియే ఆలోచించండి మరియు ఇప్పుడే ఆరంభించండి!

ఈ లోకములో నన్ను బాధించే వాటిని గూర్చి ఏదైనా చేయాలనెందుకు దేవుని సహాయమును అడగాలని నేను నిర్ణయించుకున్నాను.


## తీర్మానము 4



కామెట్ ఆ వీధి అంతా పూర్తి అయ్యేవరకు పని చెస్తూనే ఉన్నాడు, ఇరుగు పొరుగువారు ఎగతాళి చెస్తూ ఉన్నప్పటికీ వాటిని లెక్క పెట్టలేదు. ఇప్పుడు తను మాత్రమే కాదు, ఇరుగు పొరుగు వారందరూ ఆ వీదిని ఎటువంటి గుంతలు లేకుండా చక్కగా ఉపయోగించుకోవచ్చును.

## కార్యకలాపము 4

### అన్యాయములు లేక సరిగాని పనులు



అందరిని వృత్తాకారములో కూర్చోమనండి, మరియు ఎల్లప్పడూ ఇతరులను విసిగించే ఒక విద్యార్థిని, లేక అనుమతి లేకుండ మీ వస్తువులను ముట్టుకునే వారిని, ఇలా ఇంకా అనేక రీతులుగా పాఠశాల వద్ద జరిగే సరిగాని విషయములను గూర్చి ఆలోచించమానండి. ప్రతి విద్యార్థి చెప్పిందే చెప్పినప్పటికి ప్రతియొక్కరు మాట్లాడుటకు అనుమతినివ్వండి. ఇప్పుడు వాటిని గూర్చి ఉపాధ్యాయులకు చెప్పాలా లేక తల్లిదండ్రులకు చెప్పాలా, సహాయము కొరకు దేవునికి ప్రార్థన చెయాల, లేక మన పాపముల కొరకై దేవుడు మనకు కరుణ చూపించినట్లుగానే ఇతరులకు కరుణ చూపించాలా అన్న విషయాలను గూర్చి చర్చించండి.

## కాలానుక్రమము 4

ఏ సంవత్సరములో హిజ్కియా పాలించుటకు ఆరంభించాడు? జవాబు: సరిసుమారు క్రీ.పూ.715వ సంవత్సరములో ఉండవచ్చు.

ఏ సంవత్సరములో హిజ్కియా మరణించాడు? జవాబు: బహుశ: క్రీ.పూ.686వ సంవత్సరములో ఉండవచ్చు.

నెహెమ్యా యెరూషలేము గోడను ఏ సంవత్సరములో నిర్మించాడు? జవాబు: బహుశ క్రీ.పూ.444వ సంవత్సరములో ఉండవచ్చు.

## పద పరిశోధన జవాబులు 4

**తప్పు లేదా ఒప్పు?**

ఉత్తరం సరియైతే 👍 అని తప్పయితే 👎 అనే చిత్రములను వృత్తాకారంతో గుర్తుపెయండి.

1. హిజ్కియా 20 ఏండ్లప్పుడు రాజాయెను.
2. యెరుషలేము గోడను నెహెమ్యా ఒక్కడే తిరిగి కట్టెను.
3. ఎవరు మిమ్మల్ని అడగకుండానే ఏదైనా చేయాలని మీరు ప్రేరణ కలిగియుండవచ్చు.
4. హిజ్కియా ఇశ్రాయేలు ప్రజలను ఏలెను.
5. గోడ పాడుచేయబడియున్నదని నెహెమ్యా తెలుసుకొని ఆందోళన చెందినప్పుడు అతడు పర్షియాలో ఉండెను.

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| దే | శ | స్వ | డిం | ఇ | అ |ను | మ | తి | డు |
| లో | వా | బా | కా | ల | శ్రా | పా | లో | కు | కా |
| వ్య | పీ | ల | గు | కా | ట | యె | య | పీ | శి |
| ల | తి | లో | యం | చే | కా | నా | లి | ము | థి |
| కా | కా | రే | క | భా | యు | క | భా | యు | లా |
| తి | రి | గి | క | ట్టిం | చు | ట | హె | రో | లు |
| ట | శ | స్వ | డిం | త | చు | ట | వి | యా | ట |
| కా | నె | క | భా | హిం | పీ | కా | పా | శ్వా | కా |
| కా | డ | హె | ర్వ | క | భా | దు | ల | లో | సం |
| గో | లో | ని | మ్యా | కా | స | కా | కా | రా | జు |



## ప్రశ్నోత్తరములు 4

**(పెద్ద విద్యార్థుల కొరకు)**

1. మీ సముదాయములోగాని లేక పాఠశాలయందుగాని జరుగుతున్న తప్పును మీరు ఏమైనా చూశారా? అప్పుడు మీరు ఏమి చేయగలరు? (వారి చుట్టూ ముట్టు జరుగుతున్న అన్యాయములను గూర్చి మాట్లాడుటకు ముఖ్య ఉద్దేశము ఉన్నది, వారు తమంతటికి తామే పరిస్థితిని చక్కబెట్టెవారుగా మారాలి.) పాఠశాల వద్ద ఎగతాళికి గురైనా ఒక విద్యార్థి, అన్నములేని ఒక అమ్మాయి, లేక ప్రతిరోజూ తన బిడ్డను కొట్టే తండ్రి ఇలాంటివాటిని గూర్చి వారు ఏమి చేయగలరో మాట్లాడండి.
2. హిజ్కియాగాని, నెహెమ్యాగాని చొరవ తీసుకున్నారా లేక వారు కేవలము దేవునికి లోబడియున్నారా?
ఒక వాదన కలిగియుండుటకు ప్రయత్నించండి, మరియు కేవలము ఔను, లేదు అని మాత్రమే చెప్పుటకు ప్రయత్నము చేయవద్దు. పాఠములో రెండు విషయాలను గమనించవచ్చును, అవేమనగా వారు తమ కన్నులతో సమస్యను చూశారు మరియు దానిని గూర్చి సరియైన దానిని చేయాలని నిర్ణయించుకొనియున్నారు. బైబిలులో వ్రాయబడినవాటన్నిటిని కాకుండా, ఎవరూ దేవునినుండి ఆజ్ఞ పొందలేదు. వారు చొరవ తీసుకున్నారు మరియు దేవుని కొరకు గొప్పవాటిని సాధించారు.
3. ఇతరుల పనులలో మరియు సమస్యలలో నేను జోక్యము చేసుకోవాలా?




YEAH!!

మనము మన స్వంత కార్యములనే చూసుకోవడం కాదు కాని బాధ్యతగల వ్యక్తిగా ఉండాలనేదానిని గూర్చి కూడా మాట్లాడండి. మీరు మంచి సమరయుని కథను కూడా ఉపయోగించుకోవచ్చు.  అందులో అతను తనపాటికి తాను వెళ్లిపోక సహాయము చేసెను.

## ఆట 4

### ఇంటి సభ్యులు



పిల్లలను గుంపులు గుంపులుగా విభజించండి. ప్రతి గుంపునుండి ఇద్దరు పిల్లలను తీసుకొని వారి చేతులను పైకి ఎత్తి, జోడించి వారి దేహములతో గోడలను నిర్మించండి. ఆ తరువాత మూడవ విద్యార్థి కట్టబడిన ఆ ''ఇంటిలోనికి'' వెళ్ళాలి, అప్పుడు అది ఇల్లుగా మారుతుంది. ఉపాధ్యాయుడు ''ఇంటి సభ్యులు!'' అని గట్టిగా చెప్పినప్పుడు, ఇంటి సభ్యులందరూ వారి ఇల్లులు వదిలి, ఇతర ఇల్లులు వెతకడానికి పరుగెత్తుతారు. ''ఇల్లు!'' అని ఉపాధ్యాయుడు గట్టిగా చెప్పినప్పుడు, పిల్లలందరూ ఇండ్లను నిర్మిస్తారు, ఇతర కుటుంబ సభ్యుల మధ్యన ఇండ్లను నిర్మించుటకు పరుగెత్తుతారు.

## హాజరు 4




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

### నెహెమ్యా

## ఇంటి పని 4

ఈ వారము లోకమంతటిని కలియ చూడండి మరియు మిమ్మును బాధించేవాటిని కనుగొనండి. జోక్యము చేసికొనిన ప్రజలకు సహాయము చేయుటకు దేవుని ప్రార్థన చేయండి, న్యాయము కొరకు, సమాధానము కొరకు మరియు ప్రేమ కొరకు ప్రార్థన చేయండి. మీరు సహాయ చేయగలిగిన ఇతర విధానమును కనుగొనండి, ఉదాహరణకు ఈ మధ్య కాలములో దేవుడు మీకు చేసిన మేలులనుగూర్చి మాట్లాడండి, సంస్థలకు మీ డబ్బును విరాళముగా ఇవ్వండి, మీ ఆస్తులలో ఒకదానిని ఇవ్వండి, లేక ఆట స్థలములో ఎవరినినైనా సమర్థిస్తూ మాట్లాడండి.

### చదవండి

1వ రోజు: ఎస్తేరు. 2:17-23

2వ రోజు: ఎస్తేరు. 3:1-9

3వ రోజు: ఎస్తేరు. 4:1-3, 12-17

4వ రోజు: ఎస్తేరు. 5:1-8

5వ రోజు: ఎస్తేరు. 5:9-14

# 5. అవరోధములు ఎదుర్కొనండి



**బైబిలు కథ: ఎస్తేరు**

ఎస్తేరు. 2-8

## కంఠత వాక్యము 5

1 కొరింథీయులకు 15:58 “కాబట్టి నా ప్రియ సోదరులారా, స్థిరంగా, నిబ్బరంగా ఉండండి. మీ కష్టం ప్రభువులో వ్యర్థం కాదని ఎరిగి, ప్రభువు సేవలో ఎప్పటికీ ఆసక్తి కలిగి ఉండండి.”

## కావలసిన కథ 5



టాఫీ ఇప్పుడు గుంపు నాయకురాలు, తరగతి ఎక్కువ పేరును గడించిన అమ్మాయి, ఎల్లప్పుడూ ఆమె చుట్టూ స్నేహితులు ఉంటారు. ఆమె అందరితోనూ కలిసి ఉంటుంది మరియు వారికి సహాయము చేస్తుంది. ఒక రోజు తన “స్నేహితులు”, ఆమె పిల్లలతో కలిసి ఉండకూడదని చెప్పారు, అది తనను బాధించింది. ఆమె చాలా ప్రాముఖ్యమైనది మరియు నిన్ను పట్టించుకోనివారితో నీవు కలిసి ఉండవద్దని వారు చెప్పారు. ఈ మాటలన్నియు వెరోనిక హృదయము నొప్పించాయి. ఆమె ప్రతియొక్కరిని కలుపుకొని ముందుకు వెళ్తానని ఆమె వారికి చెప్పింది, ఎందుకంటే ఆమె వారికి సహాయము చేయాలనుకున్నది. ఆమె వారి మధ్యనగాని లేక ఇతర పిల్లల మధ్యన గాని ఉండుటకు ఇష్టపడుతుందని వారు జవాబునిచ్చారు, ఎందుకంటే ఆమె అందరికి స్నేహితురాలుగా ఉండదలచలేదు.

## ముఖ్య పాఠము 5

ఈ రోజున మనము తన ప్రజలను రక్షించుకొనుటకు అవరోధములను ఎదుర్కొనిన ధైర్యముగల స్త్రీని గూర్చి తెలుసుకోబోవుచున్నాము. యూదులు (ఇశ్రాయేలీయులు) చెరలో ఉండిరి, ఎందుకంటే వారు దేవునిచేత విడువబడియున్నారు. అయితే చెరలో కూడా, దేవుడు వారికి కనబరుచుకొనియున్నాడు. మీరు ఎక్కడికి వెళ్ళిన దేవుడు మీతో ఉన్నాడు. పారసీక రాజైన అర్తహషస్త తన మంత్రుల ఎదుట తనకు అవిధేయత చూపినందున రాణిని త్రోసిపుచ్చాడు. తరువాత అతను క్రొత్త రాణికొరకు వెదికాడు, మరియు యౌవ్వన యూదా స్త్రీయైన ఎస్తేరు రాజును మెప్పించింది మరియు రాణి అయ్యింది. ఆ సమయములోనే, హామాను అనే పేరుగల వ్యక్తి అధికారిగా ఎదిగాడు మరియు రాజుకు కుడి భుజముగా మారాడు. హామాను ఎస్తేరును పెంచిన తన చిన్నాన్నయైన మొర్దకైను ద్వేషిస్తూ పెరిగాడు. అతను వీరిసేకాకండా రాజ్యమందంతట ఉన్నటువంటి యూదులను ద్వేషిస్తూ పెరిగాడు. రాజు అనుమతితో సంవత్సరములో ఒక రోజున యూదులనందరిని చంపాలనే ఒక ఆజ్ఞను జారి చేసి, వ్రాశాడు. యూదులందరూ గొప్ప అపాయములో ఉన్నారు! వారు సహాయముకొరకై దేవునికి మొర్రపెట్టారు. రాజు ఎదుటికి వెళ్లి తన ప్రజల తరుపున అందరిని రక్షించాలని అడగమని మొర్దకై ఎస్తేరును అడుగుకొనెను. అప్పడు యౌవ్వనరాలైన ఎస్తేరు భయకంపితురాలాయెను, ఎందుకంటే సమన్లు జారిచేయకుండ రాజు సన్నిధికి ఎవరు వెళ్ళిన వారు మరణముకు గురియగుదురు.

గత వారము మిమ్మును బాధించువాటిని గూర్చి మరియు దేవుని ప్రజలను గూర్చి మంచికొరకై ఎటువంటి క్రియను ఎలా చేయాలోననే వాటిని గూర్చి మనము మాట్లాడుకున్నాము. అయితే అది అవరోధమైతే మరియు తప్ప దారికి వెళ్ళే అవకాశము

ఉన్నట్లయితే లేక మీకు హాని కలిగించేదిగా ఉన్నట్లయితే ఏమి చేయాలి? ఎస్తేరు తన ప్రజలను రక్షించడానికి మరణాన్ని కూడా లెక్కచేయలేదు. యూదులందరూ తనతోపాటు తనకొరకు ఉపవాస ప్రార్థన చేయాలని మరియు తనకు సహకారులుగా ఉండాలని ఆమె కోరుకొన్నది. ఆమె రాజు సన్నిధిని సమీపిస్తున్నప్పడు, ఆమె కాపలదారుల చేతిలో ఉండే కత్తులను చూసియుండవచ్చు. ఎంత భయంకరమైన పరిస్థితి ఇది! అయితే ఆమె తన ప్రజలకొరకు దానిని ఇష్టపూర్వకముగా చేయాలని నిర్ణయించుకున్నది. మీరు భయపడినప్పడు, మీరు సహాయము కొరకు ప్రభువుకు ప్రార్థన చేయవచ్చును. మీరు వచ్చే చెడు ఫలితాలను గూర్చి ఆలోచించుటకంటే సమర్థవంతమైన మంచి ఫలితాల మీద దృష్టి సారించుటకు మొగ్గు చూపించండి, మంచిని జరిగించుటకొరకు ఎటువంటి అవరోధమును ఎదుర్కొనుట యోగ్యమే. రాజు ఆమెను మెచ్చుకున్నాడు మరియు తన భోజన పంక్తికి వచ్చాడు. హామాను కుయుక్తిని గూర్చి ఎస్తేరు చెప్పింది, మరియు రాజును హామానును చంపివేశాడు. అయితే సమస్య ఇంకా ఉండెను! రాజ్యమందంతటిలో ఉన్నటువంటి యూదులను చంపుటకు తేదిని కేటాయించలేదు. మీరు అవరోధమును ఎదుర్కొనినప్పడు ఏమి జరుగుతుంది, మీరు అనుకున్నట్లుగా అది జరుగకపోవచ్చును? మీరు దానిని ఆపి, వదులుకుంటారా? ఒకవేళ ఎస్తేరు వదిలిపెట్టినట్లయితే, యూదులు చనిపోవలసినవారైయున్నారు. ఆమె ధైర్యముగా రాజువద్దకు మరలా వెళ్ళెను, మరియు యూదులందరూ రక్షించబడియున్నారని రెండవ ఆదేశమును వారు జారిచేసిరి.

అవరోధమును భయంకరమైనది ఎందుకంటే ఏమి జరుగుతుందో మీకు తెలియదు. మీరు అనుకున్నదే జరుగకపోవచ్చు. అయితే అది ఎంత భయంకరమన్నదానితో ఎటువంటి నిమిత్తము లేకుండా, ఈ విషయాలను తెలుసుకొనండి: ఏది ఏమైనా దేవుడు మీతో ఉన్నాడు (ద్వితి.31:6, మత్తయి.28:18-20). యేసు ముందుగానే జయించియున్నాడు (యోహాను.16:33). దేవుడు ప్రతియొక్క కీడును మంచివిగా మార్చగలడు (రోమా.8:28). మరియు దేవుడు తప్పకుండ మీకు బహుమానమును ఇస్తాడు (1 కొరింథీ.15:58, ఆది.15:1).

నేను అవరోధములను ఎదుర్కోవాలని మరియు దేవునిని వెంబడించాలని మరియు ఆయన ప్రజలకు మంచి చేయాలని నిర్ణయించుకొనియున్నాను.

## తీర్మానము 5

టాఫీ ఇతరులను క్షేమమును చూడటమనేది ప్రసిద్ధి చెందడముకంటే చాలా ప్రాముఖ్యమైన విషయమని నిర్ణయించుకున్నది. ఆమె తనకున్న మంచి పేరును వదులుకోవడానికి ఇష్టమేగాని అవసరములో ఉన్నవారికొరకు జీవించుట కొరకు మాత్రము వదులుకోలేనని తన స్నేహితులకు జవాబినిచ్చెను.

## కార్యకలాపము 5

**రంగురంగుల ఏనుగు**



గదికి ఒక ప్రక్క ఒక ఆటగాడు వేటాడే పాత్రను కలిగియున్నాడు. గదికి మరొక ప్రక్కన, రంగు రంగుల వస్తువులను అమర్చే పాత్రను కలిగియుంటాడు. వేటగాడు ఒక రంగును చెప్పినప్పడు, మిగిలిన విద్యార్థులందరూ ఆ రంగుగల వస్తువును ముట్టడానికి పరుగెత్తుతారు. ఆట ఆడేవారు ఎవరైనా 5 సెకెండ్లలో ఆ వస్తువును ముట్టకపోయినట్లయితే


"పట్టుబడుతాడు" మరియు తప్పకుండా వేటగాడిదగ్గరకు వెళ్లి ఊరకనే కూర్చోవాలి. వేటగాడి గురి ఏమిటంటే విద్యార్థులందరూ పట్టుబడాలన్నదే. ఇక్కడ మొదటి సారిగా ఉపాధ్యాయుడే వేటగాడిగా ఉండవచ్చును, ఆ తరువాత వేటగాడిగా ఉండుటకు ఇతర విద్యార్థులకు అనుమతినివ్వవచ్చు.

## కాలానుక్రమము 5

ఎస్తేరు ఏ సంవత్సరములో రాణిగా ప్రకటించబడెను? జవాబు: సుమారు క్రీ.పూ.478వ సంవత్సరములో ఉండిఉండవచ్చును.

## పద పరిశోదన జవాబులు 5

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ధ | ట | శ్వా | హో | వే | ప్ర | ప | పి | విం | స |
| పి | జు | దే | ప | మా | పి | మా | ప | భ | దు |
| రా | లు | శ | లు | క | ను | ల | ద | య | పి |
| స | ణి | రు | పి | ధ | శ | స్వ | డిం | ము | లు |
| ప | స్తే | శ | స్వ | డిం | ని | య | ల | ప | లు |
| ఎ | ప | పి | ధై | ర్య | ము | స్థ | స | ము | స |
| ప్రే | లా | డ | దీ | య | బ | డి | న | ప | ధ |
| ప | పీ | కై | పా | స | హో | మా | ను | పీ | హం |
| స | ర్ధ | అ | ప | పీ | హు | శ | స్వ | డిం | రి |
| మొ | లు | శ | ణి | బ | డిం | దే | పి | ఉ | లు |
| క | చు | డిం | బ | వెం | ని | ని | వు | దే | శ |





## ప్రశ్నోత్తరములు 5

**(పెద్ద విద్యార్థుల కొరకు)**

1. దేవుని రాజ్యము కొరకు మనము ఎంత పెద్ద అవరోధమును ఎదుర్కొనవచ్చును? పాఠశాలలో ఇచ్చే పారితోషికమును వదులుకోవచ్చునా? మనము ఉద్యోగమును వదులుకోవచ్చునా, లేక మన జీవితాలనే వదులుకోవచ్చునా? ఈ ఉదాహరణను గూర్చి ఏమిటి? ఒక సహోదరుడు ఒక పట్టణములో సంఘమును ఆరంభించి, 400 ప్రజల వరకు ఆ



YEAH!!


సంఘము పెరిగిందనుకుందాం. ఆ సంఘకాపరి మరియొక పట్టణములో మరియొక సంఘమును ప్రారంభించుటకు బ్యాంకుకు వెళ్లి ప్రమాదమును ఎదుర్కోవాలని నిర్ణయించుకుంటాడు. ఒకవేళ జరిగితే, ఆయన రెండు మంచి సంఘములను కలిగియుంటాడు. ఒకవేళ అది జరుగకపోయినట్లయితే, తనకున్న ఒక భవనమును కూడా వదులుకునే పరిస్థితి కలిగియుంటాడు. ఆ విధముగా దేవుని రాజ్యముకొరకు సాహసము చేయడం సరియైనదేనా?
సరియైన స్పందనను ఇవ్వడానికి విద్యార్థులకు అనుమతించవద్దు. జీవితములో ప్రమాదకరమైన అవరోధములు ఉంటాయని వారు చర్చించుకొనే విధముగా చేయడం చాలా ప్రాముఖ్యము. కొన్నిమార్లు వారు క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటారని తెలియజేయండి.

2. మన జీవితాలలో మనము ఈ అవరోధాలు ఎదుర్కొనవలసినదేనా?
అవును! దేవుడు ఈ లోకమును చేశాడు మరియు ఒక ప్రాముఖ్యమైన భాగముగా అపాయముతో క్రైస్తవుని జీవితమును చేసియున్నాడని విద్యార్థులు అర్థము చేసుకోవలన్నది చాలా ప్రాముఖ్యము. దేవుడు ఇలా ఎందుకు చేశాడంటే, విశ్వాసము చాలా ప్రాముఖ్యము. కట్టె విలువలకంటే మనము ఏమి చేయాలని దేవుడు అడుగుచున్నాడో ఆ విషయములో మనము నమ్మే విశ్వాసమును గూర్చి దేవుడు ఎక్కువగా పట్టించుకుంటాడు. మనము దేవుని గూర్చి ఎటువంటి సాహసాలు చేయవచ్చు.

3. మీరు ఎటువంటి సాహసాలు చేశారు?
వారు తమ్మును గూర్చి ఆలోచించుకొనుటకు సమయమును ఇవ్వండి మరియు వారి వ్యక్తిగత జీవితాలను గూర్చి సాక్ష్యమిచ్చుటకు అవకాశము ఇవ్వండి. అది ఎంత చిన్నదైన పరువాలేదు. మనమందరము ఏదైనా చిన్నదానితో ఆరంభించవలసియుంటుంది.

## ఆట 5

### బంతిని విసిరే పోటి (స్పిట్ బాల్ కాంటెస్ట్)



ఒక పెద్ద కాగితము మీద, గురిగా ఎంచుకునే మూడు వృత్తాలను గీయండి. లోపలి వృత్తము 100 పాయింట్లు, మధ్య వృత్తము 50 పాయింట్లు, మరియు బయట వృత్తము 10 పాయింట్లుగా పరిగణించండి. ఇప్పుడు కాగితపు ముక్కలతో చేసిన చిన్న చిన్న బంతులను చేసుకొని, పిల్లలు తమ నోళ్ళ లో ఆ బంతులలో ఒక్కొక్కదానిని పెట్టుకొని, వాటిని ఊదుట ద్వారా గీయబడిన లోపలి వృత్తమును కొట్టుటకు ప్రయత్నించాలి. ఇంకా దీనికి ప్రత్యామ్నాయముగా, వారు నోటి ద్వారా కాకండా ఏదైనా పైపుతో ఆ కాగితపు బంతులను ఊది గురిగా ఉంచుకొనిన వృత్తాలను కొట్టవచ్చును.

## హాజరు 5




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

### ఎస్తేరు

## ఇంటి పని 5

ఈ వారములో దేవునికొరకు ఏదైనా మంచి పని చేయుటకు ఒక మంచి అవకాశమును ఇవ్వమని ఆయనను అడగండి, ఆ పనులు బహుశ ఇలా ఉండవచ్చును, యేసును గూర్చి చెప్పడము, గుంపులో గట్టిగ ప్రార్థన చేయడం, లేక క్రొత్తవారితో మాట్లాడటం. సమయము వచ్చినప్పడు, దానిని చేయుటకు మీరు భయపడినట్లయితే, వారికి ఇది ఎలా ఆశీర్వాదకరముగా ఉంటుందో ఆలోచించండి మరియు దానిని ఏ విధముగానైనా చేయుటకు ప్రయత్నించండి. మీరు మొట్టమొదటిగా యశస్సు కాకపోతే, పరువాలేదు. మీరు యశస్సు అయ్యేంతవరకు మరలా మరలా సహాయము కొరకు దేవునిని అడగండి.

**చదవండి**

1వ రోజు: యోబు.1:1-5

2వ రోజు: యోబు.1:6-12

3వ రోజు: యోబు.1:13-22

4వ రోజు: యోబు.2:1-10

5వ రోజు: యోబు.2:11-3:4

# 6. దాచబడిన నిధి



**బైబిలు కథ: యోబు**

యోబు 1:1-3:4, 40:1-14,42

## కంఠత వాక్యము 6

యెషయా~గ్రంథము 55:9 "ఆకాశాలు భూమి కంటే ఎత్తుగా ఉన్నాయి. అలాగే నా విధానాలు మీ విధానాల కంటే, నా ఆలోచనలు మీ ఆలోచనల కంటే ఉన్నతంగా ఉన్నాయి."

## కావలసిన కథ 6



సంఘములో దేవునికి సేవ చేయుటకు కిప్ ఇష్టపడెను, పాఠశాలలో కూడా అతను దేవుని గూర్చి పాడాడు మరియు మాట్లాడియున్నాడు. ఈ విధముగా చేయడము ఇష్టపడని తన తోటి విద్యార్థులు ఉండిరి మరియు అలాంటివారందరూ ఇతనిని ప్రక్కకు పెడుతూ వచ్చిరి. వారు తన పెన్సిళ్ళను, తన నోటు పుస్తకములను తీసుకునేవారు, ఒకరోజున తన బ్యాగునే తీసుకున్నారు. అతను చేయని పనులను వారు ఆరోపించారు, మరియు పాఠశాల యాజమాన్యము తన కార్యాలయముకు కిప్పను పిలిచి, తనను తప్పగా శిక్షించారు.

## ముఖ్య పాఠము 6

ఈ రోజున ఎక్కువమంది పట్టించుకొనని దాచబడిన ఒక నిధిని మనము చూడబోవుచున్నాడు. ఈ రోజు విశ్వాస వీరుడు ఎవరంటే యోబు. ఈయనను గూర్చి దేవుడు దయ్యముకు సాక్ష్యము ఇచ్చినటువంటి గొప్ప నీతిమంతుడు! "అందరిలో నా కుమారుడు/కుమార్తె ఎంత నీతిమంతుడో చూడండి?" అని దేవుడు మిమ్మును గూర్చి చెబితే అద్భుతముగా ఉండదూ? నీవు ఇచ్చే ఆశీర్వాదములవలనే వారు ఇలా ఉన్నారని సాతాను చెప్పాడు. యోబుకున్న సంపదను మరియు తన కుమారులను కుమార్తెలను తీసివేయుట ద్వారా యోబును పరీక్షించవచ్చునని దేవుడు సాతానుకు అనుమతినిచ్చాడు. ఈ విశ్వములో దేవుడు సర్వ అధికారమును కలిగియున్నాడు, తద్వారా దేవుని అనుమతి లేకుండా శత్రువు ఏమీ చేయలేడు. యోబు నీతిగానే స్పందించాడు, గాని సాతానుడు యోబును బాధకరమైన రోగముతో మొత్తాడు. ఈ కథలో దేవుడు పరలోకమందు జరిగే సన్నివేశముల వెనుక మనలను చూపించియున్నాడు.

యోబు స్నేహితులు వచ్చారు మరియు ఈ బాధకరమైన పరిస్థితియంత కూడా తన చేసిన దుష్టత్వమువలనే వచ్చిందని చెప్పారు. నేను నీతిమంతుడిని, నాకు వచ్చిన రోగము అన్యాయము అని అనుకున్నాడు. అదే విధముగా, దేవునిని వెంబడిస్తున్న వ్యక్తి, ఎల్లప్పుడూ సంతోషకరమైన జీవితమును కలిగియుంటాడని కొంతమంది ప్రజలు అనుకుంటున్నారు. కథ చివరి భాగములో, యోబు పొందుకొనిన నిధిని మనము చూడబోవుచున్నాము. దేవుడు నేరుగా యోబుతో మాట్లాడియుండెను! యోబు దేవునిని చూశాడో లేదో లేక ఆయనను అర్థము చేసుకున్నాడో లేదోగాని అతను సంపూర్ణముగా దిగ్భ్రాంతికి లోనయ్యాడు. దేవుడు సమస్త విశ్వమును నడిపిస్తున్నట్లుగా చూశాడు: నక్షత్రములు మరియు జీవులు మరియు పెద్ద పెద్ద ఉరుములు మరియు పెద్ద పెద్ద ఉల్కాలు మరియు మన చుట్టు ఉన్నటువంటి ప్రతిదానిని సృష్టించియున్నాడు. తనను తాను తగ్గించుకొని, దేవుని జ్ఞానము మనకు అతీతమైనదని ఒప్పుకున్నాడు. ఆ తరువాత, దేవుడు యోబును రెండంతల సంపదతోను మరియు కుమారుల కుమార్తెలతోనూ ఆశీర్వదించాడు, కాని ఈ సారి యోబు తన హృదయమును మార్చుకొనియున్నాడు మరియు దేవుని గూర్చిన ఎక్కువ జ్ఞానమును కలిగియున్నాడు.

ఈ భూమి మీద బాధ అనేది ఉన్నది. కొన్నిమార్లు యోబువలె మనలను పరీక్షించుటకు దేవుని అనుమతిని కలిగియుంటాడు. కొన్నిమార్లు ఈ లోకము పాపము ద్వారా చెడిపోయినందున చెడు విషయాలు మనకు జరుగుతూ ఉంటాయి. మరియు కొన్నిమార్లు కొంత కాలము బాధను తీసుకు వచ్చే దానిని చేయమని దేవుడు మనలను అడుగుతాడు. సిలువ మీద జరిగే బాధాకరమైన మరణముగుండా వెళ్ళమని దేవుడు తన కుమారుడైన యేసును అడిగాడు. మరలా, దేవుడు మనలను తెర వెనుక చూపించుచున్నాడు. యేసు సిలువకు వేయబడే రోజుకు ముందు రాత్రి, ఇంకొక మార్గము ఏదైనా ఉందా అని ఆయన తండ్రిని అడిగాడు; అయినా ఆయన దేవుని చిత్తముకు సమర్పించుకొనియున్నాడు (మత్తయి.36-39). మనము ఎటువంటి పరిస్థితుల ద్వారా వెళ్తున్నామని యేసుకు బాగుగా తెలుసు (2 కొరింథీ.1:5). బాధ ఎక్కడినుండి వస్తుందో తెలియదు గాని, దానిని అనుభవిస్తూనే మనము దేవునిని వెదకాలి మరియు అప్పటికి మనకు అర్థము కాకపోయినా దేవుని జ్ఞానము మనకు అతీతముగా ఉందని తెలుసుకోవాలి (యెషయా.55:9). సర్వ లోకమును రక్షించుటకు దేవుడు యేసు బాధను ఉపయోగించుకొనినట్లుగానే, మీ చుట్టూ ఉన్నటువంటి ప్రజలను ఎక్కువెక్కువగా ఆశీర్వదించబడుటకు దేవుడు మీ బాధాకరమైన పరిస్థితిని ఉపయోగించుకుంటాడు. అయితే మీరు అప్పుడే గొప్ప నిధిని కలిగియుంటారు. దేవుడు విరిగి నలిగిన వారికి దగ్గరగా ఉంటాడు (కీర్తనలు 34:18), మరియు మీ బాధలో దేవునికి సంపూర్ణముగా లోబడినట్లయితే, ఆయన మీతో చాలా దగ్గరిగా ఉంటాడు. బాధ అనేది తాత్కాలికమైనప్పటికి, దేవునితో ఉండే దగ్గరి సంబంధము కలిగియుండటమనేది విశ్వమంతటిలో గొప్ప నిధి, ఇది ఎప్పటికప్పటికి సదాకాలము ఉంటుంది!

నేను అర్థము చేసుకున్నదానికంటే అతీతముగా దేవుని జ్ఞానముంటుందని నేను గ్రహించాను మరియు నేను నా బాధలో సహితము దేవుపైన ఆధారపడాలని నిర్ణయించుకొనియున్నాను.


## తీర్మానము 6



ఇవన్ని జరుగుచున్నప్పటికిని దేవునిని స్తుతిస్తూనే ఉన్నాడు మరియు తన తోటివారికొరకు ప్రార్థిస్తూనే ఉన్నాడు.

## కార్యకలాపము 6

### విలువైనది ఏదైనా




పిల్లలు తమ జీవితములో విలువైనదిగా ఎంచేవాటిని లేక ఎంచేవారిని గూర్చి గీస్తారు లేక వ్రాస్తారు. ఉదాహరణకు, తల్లిదండ్రులు, స్నేహితులు, దేవుడు, పాఠశాల, మొదలగునవి. ఆ తరువాత, పిల్లలు గీసిన లేక వ్రాసిన వాటిని గూర్చి ఒకరు లేక ఇద్దరు విద్యార్థులు చర్చించుటకు మరియు వారికి అవి ఎందుకు నిధులుగా ఉన్నాయని లేక ఉన్నారని చర్చించుటకు అవకాశము ఇవ్వండి.

## కాలానుక్రమము 6

యోబు కథ ఏ సంవత్సరములో జరిగింది? జవాబు: మనకు ఖచ్చితంగా తెలియదు, ఎందుకంటే పరిశుద్ధ గ్రంథములో తేదిని సూచించలేదు. బహుశః ఇది క్రీ.పూ.2200 మరియు క్రీ.పూ.1520 మధ్య జరిగియుండవచ్చు.

## పద పరిశోదన జవాబులు 6

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| యో | వే | న | లు | శ | స్వ | డిం | ప | ధ | పి |
| ల | ఋ | థ | మ్మ | వే | ద్ధ | దా | ల | రి | స్వ |
| కా | పి | ను | శ్వా | క | స | రి | కా | పి | క్ష |
| పి | తా | ప్ర | లో | క | త్వ | ద్ర్య | పి | స్వ | ద్ధ |
| సా | త | వే | దు | ష్ట | త్వ | ము | శ్వా | పుం | స |
| ద్ధ | పి | గ్రిం | శ్వా | వే | ధ | ఎ | రో | ద్ధ | ఢ్లు |
| స | ధి | ల | పు | బం | స | క | గ | స | వే |
| ని | థ | కా | సం | స్నే | శ | ల | ము | తా | శ్వా |
| శ్వా | తి | పి | పి | ప | థ | య్య | స | క | ళి |
| స్నే | హి | తు | లు | యం | ద | లు | శ | స్వ | డిం |





## ప్రశ్నోత్తరములు 6

**(పెద్ద విద్యార్థుల కొరకు)**

1. నన్ను పరీక్షించుటకు ఏదైనా చెడు జరగడానికి దేవుడు అనుమతిస్తాడా?
   అవును! మనము గత తరగతులలో మాట్లాడుకున్నట్లుగా, దేవుడు మన భౌతిక జీవితముకంటే ఆత్మీయ జీవితమును గూర్చి ఎక్కువగా పట్టించుకుంటాడు. మనము ఆ పరీక్షకు నిలువబడినట్లయితే, మంచి ఫలితాలను దేవునినుండే పొందుకుంటారు, మరియు ఆరోపణ కాదు గాని మనము జయమును పొందుకుంటాము! మనకు సంబంధించినవాటికంటే, మన కుటుంబముకంటే మరియు మన జీవితముకంటే ఇది ఆయనకు ఎక్కువ ప్రాముఖ్యమైనదిగా ఉంటుందని దేవుడు మనకు చూపించియున్నాడు. కారణము ఏమనగా మనము ఈ భూమి మీద ఎంతో కాలము ఉండము. నిత్యత్వము అనేది చాలా ప్రాముఖ్యమైన విషయము.
2. నా పాఠశాలలో ప్రతియొక్కరు కాపి కొడుతూ, ఎప్పుడూ మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతూ ఉన్నట్లయితే, నేను ఎలా పరీక్షలో ఉత్తిర్ణత పొందగలను?



YEAH!!

పరిస్థితి ఎంత కష్టముగా ఉన్నప్పటికిని యోబువలె ఎటువంటి ఆరోపణ లేకుండా కీడును సహించుకోవడం! పరీక్షలో ఉత్తీర్ణత పొందడానికి కాదు గాని మనము మనకున్న పట్టుదలను వదులుకొని, కాపి కొట్టకుండ ఉండాలి.

3. ప్రజలకు సంభవించే చెడు విషయాలు నేరుగా పాపమునకు సంబంధించియుంటే?

ఇరువైపుల విషయాలకు బైబిలు గ్రంథములో ఉదాహరణలు ఉన్నాయి. ఇక్కడ యోబు జీవితము ఉదాహరణ కాదు. యోబు ఎంత కీడును పొందుకొనిన పాపము చేయలేదు. అయితే బైబిలులో కీడు వచ్చినందుకు పాపము చేసినవారి ఉదాహరణలు ఉన్నాయంటే ఔను అనే చెప్పాలి. ఉదాహరణకు, సొదొమ మరియు గొమొర్ర పట్టణము. ఈ పట్టణము పాపమును బట్టే కాలిపోయిందని బైబిలులో దేవుడు మనకు చెప్పుచున్నాడు. జవాబు కొన్నిమార్లు ఔను అనే చెప్పాలి, కాని కొన్నిమార్లు కాదనే చెప్పాలి. మనము ఇతరులను తీర్పు తీర్చవద్దని దేవుడు మనకు చెప్పియున్నాడు, మరియు మనము కనికరము చూపుతే, దేవునినుండి మనము కనికరము పొందుకుంటాము.  ఎవరైనా ఒకరు బాధపడునప్పుడు, దానిని తీసుకు వెళ్లి వారి పాపముకు జతకట్టవద్దు ఎందుకంటే వారి జీవితాలలో దేవుడు ఏమి చేస్తున్నాడో మీకు తెలియదు. బహుశ వారు అదృష్టవంతులు, ఎందుకంటే వారు అనుభవించుచున్న బాధ ద్వారా తమ హృదయము విలువైన వాటియందు పని చేయాలని దేవుడు పరిగణించుచున్నాడు.


## ఆట 6

### దొడ్లను శుభ్రము చేయువాడు



కొన్ని వస్తువలను లేక బొమ్మలను సేకరించి వాటిని దాయండి. మీరు బయట ప్రాంగణములో ఆడుకొంటున్నట్లయితే, వాటిని పొదలలోను మరియు చెట్లలోనూ దాయండి. మీరు లోపలి భాగములో ఆడుకోవాలనుకున్నట్లయితే, వాటిని బల్లల క్రిందగాని, కుర్చీల క్రిందగాని, లేక గదిలో పరుపుల క్రిందగాని దాయండి. ప్రతి విద్యార్థి కొరకు దాయబడిన వస్తువుల పట్టికను సిద్ధము చేయండి. మీరు పిల్లలను గుంపులుగాను లేక జతజతలుగాను ఏర్పరచండి. పిల్లలు దాయబడిన వస్తువులను కనుగొనుటకు వెళ్తారు, ఇక్కడ ప్రాముఖ్యముగా వస్తువులను ఎక్కడ దాచి పెట్టారో గుర్తుంచుకొనండి. గుంపునుండి గాని లేక ఆటలోనున్న వ్యక్తిగాని వస్తువులన్నియు కనుగొనినట్లయితే అతడే గెలుపొందుతాడు.

## హాజరు 6




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

**యోబు**

## ఇంటి పని 6

మీ జీవితములో ప్రస్తుతము జరుగుతున్న క్లిష్ట సమయమును గూర్చి ఆలోచించండి. దానినుండి ఎటువంటి మంచి కార్యములను ఫలితముగా పొందుకొనుచున్నారు? వాటిని కనుగొనడం కష్టమవుతూ ఉండవచ్చును, కాని ఆ కష్ట కాలము ద్వారా దేవుడు చేసిన మంచి కార్యములను మీరు చూచుటకు దేవుని సహాయము కొరకు అడగండి. మీరు పొందుకొనిన మంచి కార్యములన్నిటిని వ్రాసుకోండి మరియు వాటి చిత్రములను గీయండి, వాటినిబట్టి దేవునికి వందనాలు చెప్పండి. వాటిని గూర్చి మీ ఉపాధ్యాయులుకు మరియు తల్లిదండ్రులకు చెప్పండి.

**చదవండి**

1వ రోజు: యెషయా.52:1-4

2వ రోజు: యెషయా.52:5-10

3వ రోజు: యెషయా.52:11-15

4వ రోజు: యెషయా.53:1-6

5వ రోజు: యెషయా.53:7-12

# 7. మంచి కొరకైన నిరీక్షణ



**బైబిల్ కథ: యెషయా**

యెషయా 6:1-8, 9:6-7, 42:1-4, 53, 65:17-19

## కంఠత వాక్యము 7

2 కొరింథీయులకు 5:20 "కాబట్టి మేము క్రీస్తు ప్రతినిధులం. దేవుడే మా ద్వారా మిమ్మల్ని బతిమాలుకొంటున్నట్టుంది. దేవునితో సమాధానపడమని క్రీస్తు పక్షంగా మిమ్మల్ని బతిమాలుతున్నాం."

## అవసరమైన కథ 7



పెప్పి తల్లితండ్రులు విహార యాత్రకు వెళ్లియున్నారు, ఆమె మరియు ఆమె తోబుట్టువులు మంచి ప్రవర్తన కలిగియుంటే మంచి బహుమతులు ఇస్తామని వారు వాగ్ధానము చేసియుండిరి. వాళ్ళు ఒంటరిగా ఉన్నారు కాబట్టి వాళ్ళు ఏమైనా చేయవచ్చు అని తన తోబుట్టువులు పెప్పితో చెప్పారు. ఆమె తల్లితండ్రులు తిరిగివచ్చినప్పుడు మంచి బహుమతి ఆమెకు ఇచ్చేలాగున ఆమె మాత్రమూ మంచిగా ఉంటుందని పెప్పి తన తోబుట్టువులతో చెప్పెను. వారి తల్లితండ్రులు ఎప్పుడు ఏమి తేలేదని ఆమె వెర్రిది అని తన తోబుట్టువులు చెప్పారు. ఇప్పుడైతే వారి తల్లితండ్రులు మంచి బహుమతులు తెస్తారని అది ఆమెకు తెలుసని పెప్పి చెప్పింది. ఆమె చెప్పినట్లు ఆమె ప్రవర్తించింది మరియు ఆమె తోబుట్టువులను చేసే పనులలో కలవలేదు.

## ముఖ్య పాఠం 7

విశ్వాస వీరులు ఈ నాటి పాఠంలో, చాలా విశేషమైన పని కలిగియున్న ఒక ప్రవక్త గూర్చి చూడబోతున్నాము. దేవుడు యెషయాను ప్రవక్తగా ఎలా పిలిచాడు అని చూచెదము. (యెషయా 6వ అధ్యాయములో) యెషయా నమ్మశక్యముకాని పరలోక దర్శనమును చూచెను. ప్రతి దినము దేవునితో నీవు సమయము గడుపుటకు ప్రారంభించినప్పుడు, దేవునికి నీవు విధేయతకలిగి, ఆయనను అనుసరించి మరియు మీ జీవిత ప్రతి విషయములో ఆయనను వెంబడించినప్పుడు, మన దేవుడు ఎంత పరిశుద్ధుడని మరియు ఎంత అధ్బుతకరుడు అని మీరు అర్థం చేసుకోగలరు. యేసు ఎవరని పేతురు తెలుసుకున్నప్పుడు అతని స్వంత పాపములు అతడు తెలుసుకున్నాడు (లూకా.5:8), మీరు దేవుని పరిశుద్ధతను తెలుసుకున్నప్పుడు, మీరు మీ స్వంత పాపమును మరియు మీ నిస్సహాయ స్థితిని స్పష్టంగా చూడగలరు. అయితే చింతించకండి! యెషయా దర్శనములో, దేవదూత అతని పెదవులను ముట్టి అతడు పరిశుద్ధుడాయెను అని చెప్పెను. అదేవిధంగా, యేసు మిమ్మల్ని పరిశుద్ధులు అని పిలచుచున్నాడు. ఇది మీరు చేసిన కార్యము కాదుగాని ఆయన చేసిన యాగము (యోహాను.15:3). తర్వాత దర్శనములో దేవుడు ఎవరిని పంపెదను అని సెలవియ్యగా యెషయా "నేనున్నాను! నన్ను పంపుము!" అని చెప్పెను. ఈనాడు, ఆయన కొరకు ఎవరు సంపూర్ణముగా సమర్పించుకొనియున్నారని (2 దిన.16:9) మరియు ఆయన తరుపున ఎవరిని పంపాలని దేవుడు భూలోకమంత చూచుచున్నాడు. మిమ్మల్ని పంపాలని మీరు అడగవచ్చు! ఈ లోకములో ఆయనకు ప్రతినిధిగా మరియు ఆయనను వెంబడించడానికి ప్రజలను పురికొల్పడానికి దేవునిచే మీరు ఏర్పరచబడియున్నారు (2 కోరింథీ.5:20).

యెషయా అద్భుతమైన పని కలిగియుండెను! దేవుడు మిమ్మల్ని ఎన్నుకోవాలని మీరు అడిగితే, మీకు కూడా ఆయన అద్భుతమైన కార్యములు కలిగియుండును. యేసు రాకడను గూర్చి యెషయా ప్రవచించెను. ఇశ్రాయేలీయులకు మరియు సర్వ ప్రపంచముకు నిరీక్షణ కలిగిన భవిష్యత్తును దేవుడు అతనికి చూపించెను.

సుమారు వెయ్యి సంవత్సరములు తరువాత, ఐతియొపీయుడైన నపుంసకుడు ఈనాడు మనము చదువుతున్న ఇదే వాక్య భాగమును చదువుచుండగా ఫిలిప్పు అను శిష్యుడు అతడిని కలిసెను. యెషయా.53:7వ వచనములో ఉన్న ప్రవచనమును అతడు చదువుచుండెను మరియు ఫిలిప్పు దానిని అతనికి వివరించి చెప్పినప్పుడు, ఆ నపుంసకుడు యేసును అంగీకరించెను! అందువలన, దేవుడు మిమ్మల్ని పంపించాలని మీరు యెషయావలె ప్రార్థించినప్పుడు, మీ ద్వారా దేవుడు అనేకమైన అద్భుత కార్యములు చేయును. అయితే మనము చుట్టూ చూచినప్పుడు, మన చుట్టున్న చిన్న ప్రాంతమును మరియు మన కొద్ది జీవితము మాత్రమే కనిపించును. దేవుడు చుట్టూ చూసినప్పుడు, మనకు ముందు మన తర్వాత ఉన్న ప్రపంచమంతటిని ఆయన చూడగలడు. "అవును" అనే మీ చిన్న అంగీకారముతో ఎన్నో ఆశ్చర్యకార్యములు చేయవలెనని ఆయన అన్ని విధాల ప్రణాళికలు వేసియున్నాడు. అయితే మీరు పరలోకము చేరునంతవరకు దేవుడు మీ ద్వారా ఎంత మని చేయించాడని మీకు తెలియదు, మీరు భూలోకము విడిచిన తర్వాత కూడా దేవుడు మిమ్మల్ని ఎంతగా ఉపయోగించుకొనియున్నాడని మీరు చూచినప్పుడు మీరు దిగ్భ్రాంతిచెందెదరు.

పరలోకము గూర్చి మాట్లాడుతూ, యెషయా భవిష్యత్తు కాలములో చాలా దూరముగా, ముంచికొరకు చూచుచుండెను. యేసు గూర్చి మాత్రమే కాక పరలోకమంతటిని గూర్చి ప్రవచించు పనిని దేవుడు అతడికిచ్చెను. లోకములో ఉన్నవారిని యేసువైపుకు నడిపిస్తూ నిరీక్షణ కలిగించడానికి మరియు పరలోకము చేరుటకు సహాయపడుటకు దేవుడు మిమ్మల్ని ఎన్నుకోవాలని మీరు దేవుని అడుగెదరా?

ఆయన కొరకు ఎన్నుకొనేందుకు మరియు దేవుని అద్భుత భవిష్యత్తు కొరకు ఎదురుచూచుటకు దేవుడు నన్ను ఎన్నుకోవాలని అడగడానికి ఇష్టపడుచున్నాను.




## నిర్ణయం 7

ఆకరిలో ఆమె ఎదురుచూచిన బహుమానమును ఆమె పొందుకొనెను.

## కార్యకలాపం 7

**సంగీతముతో కూడిన విడికథ**



వివిధరకాల పాటల సాహిత్యంతో ముందుగానే కొన్ని కాగితపు ముక్కలను సిద్ధం చేసియుంచండి. మీ తరగతిలో ఉన్నవారి వయస్సు ఆధారముగా మరియు సంగీతం యొక్క క్లిష్టత్వం ఆధారముగా, సాహిత్యమును పదముల ప్రకారము లేక చరణము ప్రకారము సంచుల్లో పెట్టండి. ఆడటానికి, మీ తరగతిని రెండు గుంపులుగా విభజించండి మరియు ఒకొక్క గుంపుకు ఒకొక్క సంచినివ్వండి. వారి కొరకు సంగీతమును వినిపించండి, మరియు ఆ పాటను సరియైన క్రమములో కూర్చిన మొదటి గుంపువారు విజేతలవుతారు. ఇంతకుముందు నేర్చుకున్న కంఠత వాక్యమును నెమరువేయడానికి ఈ ఆటను ఉపయోగించవచ్చు.

## కాలక్రమం 7

యెషయా ఎప్పుడు జన్మించెను? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 766వ సంవత్సరములో

యెషయా ఎప్పుడు చనిపోయెను? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 686వ సంవత్సరములో

## విడికథ జవాబులు 7

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ప | స | సే | పీ | యం | పం | కా | ప | పీ | యం |
| ప్రా | థ | సు | వ | ల | స | పిం | పీ | యం | ప్పు |
| లో | తి | ట | వా | చే | థ | డు | చు | లి | లో |
| ను | ల | ని | ప | ర్తి | యు | టిం | ఫి | ప | ను |
| శ్వా | ప | స | ధ్యం | పి | క | ద | ట | స | శ్వా |
| ప | స | థ | యో | ప్ర | ప | ర | ర్మ | థ | ప |
| శ | థ | తి | భ | వి | ష్య | త్తు | ఇ | న | శ |
| ప | ఇ | ట | యె | ట | దే | క్ష | పీ | యం | ము |
| మం | ట | మి | ష | న | రి | య | హి | లు | శ |
| ల | చి | కా | యా | ని | బ | ద్ధ | త | ట | ప |

| * | / | . | ; | [ |
|---|---|---|---|---|
| 54 | 35 | 40 | 25 | 39 |

| } | ¨ | ] | ° | ! |
|---|---|---|---|---|
| 40 | 16 | 10 | 11 | 10 |



## ప్రశ్నోత్తరాలు 7

**(పెద్ద విద్యార్థులకొరకు)**

1. దేవుని వాగ్దానములను గూర్చి ప్రకటించాలని లేక నమ్మాలని ప్రజలు చెప్పుచున్నారు. అయితే వీటిలో ఏది నిజమని ఏది అబద్ధం అని మనము ఎలా చెప్పగలము? ఇప్పుడు మనము ఏమి చేయాలి?
   మీకు క్రొత్త ఎర్రని కారు పొందుకుంటారు అనే ప్రకటనకు మరియు దానిని నమ్మడం ద్వారా దేవుడు మీకు ఒక ఉద్యోగమును ఇచ్చును అను వాటి మధ్య ఉన్న తేడాలను గూర్చి విద్యార్థులకు తెలియపరచండి. దానితోపాటు దేవుడు మీతో మాట్లాడిన ఒక వాగ్దానము వంటిదాని గూర్చి గాని లేక పరిశుద్ధ గ్రంథములోని వాగ్దానము గూర్చి గాని చర్చించండి. ఉదాహరణకు, "నా జీవితములో జరుగుచున్న ప్రతి కీడుకు బదులుగా దేవుడు ఏదో ఒక విధములో మంచిని చేయును". మరియొక కోణములో, ఒక డాలర్ వేయగానే మనము కోరినది బయటకు వచ్చే లాగున దేవుడు వెండింగ్ మాచిన్ వంటివాడు కాదు.


2. మీ జీవితములో దేవుడు ఏదో చేస్తాడని మీరు నమ్మినప్పుడు దేవుడు దానిని చేసిన సందర్భాలు మీ జీవితములో ఉన్నాయా?
   విద్యార్థులు పంచుకోవడానికి కొంత సమయము వరికివ్వండి. మీ సాక్ష్యములను ముందుగానే సిద్ధం చేసుకొనియున్న యెడల ఆలస్యము చేయకుండా మీ ఆలోచనలను పంచుకోవడం మంచిది.

3. మంచి కొరకు మనము ఎంత కాలము వేచియుండాలి మరియు నిరీక్షించాలి?

1 గంట నుండి సంవత్సరములవరకు అని వాళ్ళు జవాబిచ్చుటకు అవకాశం ఇవ్వండి. యెషయా మెస్సయను గూర్చి ప్రవచించెను మరియు అతడు తన జీవితములో ఆయనను ఎన్నడు చూడనప్పటికి అతడు చెప్పిన ప్రవచనము సరియైనదిగా ఉండెనని జ్ఞాపకం చేయండి. మన జీవితములో కొన్ని మార్లు మంచి నెరవేర్చుటను మనము చూడలేము. అయితే దేవుడు ఎప్పుడు విఫలుడు కాడు.

## ఆట 7

### గుడ్డి చిత్రీకరణ



తరగతిని జతలుగా విభజించండి. ప్రతి జతలో, ఒకరి కంటికి గంతలు కట్టి వారికి ఒక కాగితం మరియు పెన్సిల్ ఇవ్వండి. మీరు బోర్డుపై వ్రాసిన పదము లేక మెల్లగా చెప్పిన పదము ఆధారముగా తన జతవాడు దానిని చిత్రీకరించునట్లు మరియొకరు ఆ పదము చెప్పకుండా దానిని వివరించాలి. ఉదాహరణకు, మీరు "ఇల్లు" అని వ్రాస్తే, దానిని చెప్పేవాడు ఇల్లు అనే పదమును చెప్పకూడదు కాని తన జతవాడు రెండు ప్రక్కల గీతలు గీయాలని మరియు దాని పైన ఒక త్రిబుజాకారం గీయాలని చెప్పాలి.

## హాజరు 7




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

### యెషయా

## ఇంటిపని 7

ఈ వారములో ఏదో ఒక మంచి సంగతి జరుగుతూ ఉంటె, పరలోకము ఎంత శ్రేష్ఠమైనదిగ ఉంటుందని మీరు ఆలోచించండి. ఏదైనా చెడ్డది జరిగినప్పుడు, పరలోకములో దేవుడు మన కన్నీటిని ఎలా తుడిచివేయునని జ్ఞాపకము చేసుకోండి. అదనముగా, దేవుడు మిమ్మల్ని ఎన్నుకోవాలని మరియు మిమ్మల్ని పంపించాలని మీరు ఆశించినప్పుడు మాత్రమే దీనిని చేయండి. ఇది చాలా తీవ్రమైన విషయము. మీరు ఆయనను అడిగినయెడల, ఆయన మిమ్మల్ని ఎన్నుకొని పంపించును మరియు అక్కడ నుండి తిరిగి వెళ్ళడం ఉండదు.

### చదవండి

1వ దినము: యిర్మీయా 1:9-14

2వ దినము: యిర్మీయా 20:3-6

3వ దినము: యిర్మీయా 20:7-12

4వ దినము: యిర్మీయా 20:13-18

5వ దినము: యిర్మీయా 37:11-17

# 8. వ్యతిరేకతను సాహించండి



## బైబిల్ కథ: యిర్మీయా

యిర్మీయా 1:4-19, 15:15-21, 26:7-16, 37:11-21, 38:6-10, 39:1-2, 39:11-12

## కంఠత వాక్యము 8

అపొస్తలుల కార్యములు 4:29 "ప్రభూ, వారి బెదరింపులు గమనించి రోగుల్ని బాగుచేయడానికీ, నీ పవిత్ర సేవకుడైన యేసు నామంలో సూచక క్రియలనూ, మహత్కార్యాలనూ చేయడానికీ నీ చేయి చాపి ఉండగా."

## అవసరమైన కథ 8



వారు ప్రార్థించుచున్నప్పుడు, తన ఇంటి ప్రక్కనున్న చిన్న పిల్లలతో దేవుని వాక్యమును చెప్పాలని దేవుడు అతనితో చెప్పుచున్నట్లు బజ్ బలంగా ప్రేరేపించబడెను. వారు ఆ ప్రాంతముకు క్రొత్తగా వచ్చినవారు కాబట్టి దీనిని గూర్చి అతనికి దృడమైన నిశ్చయత లేదు. అయితే ఆ స్వరము చాల బలముగా చెప్పుచుండెను.  అతడు దానిని చేయాలని పూనుకొనెను అయితే అతడు ఎవరితోనైనా పంచుకున్నప్పుడు వారు అతడిని హేళన చేసిరి మరియు అది అతడిని దు:ఖపరచెను.

## ముఖ్య పాఠం 8

విశ్వాస వీరులుకు తిరిగి స్వాగతం! తన జీవితమంత ఎప్పుడు వ్యతిరేకతను ఎదుర్కొన్న వ్యక్తి మరియు దేవుని ద్వారా బలపరచబడిన వ్యక్తిని గూర్చి ఈ దినము మనము చూచెదము. యూదా దేశమును ఆకరి రాజులు పరిపాలించు కాలములో యిర్మీయా జీవించుచుండెను.

దేవుడు యిర్మీయాను చిన్న వయస్సులోనే పిలిచెను. తన తల్లి గర్భములో రూపించబడకముందే అతడిని ఎరిగియున్నానని దేవుడు యిర్మీయాతో చెప్పెను. మీరు ఉనికిలోనికి రాకముందే దేవుడు మిమ్ములను ఎరిగియున్నాడు! నీవు చేయవలసిన పనుల నిమిత్తమై దేవుడు మిమ్మల్ని ప్రత్యేకపరచియుంచాడు. దేశములకు దేవుని తరఫున మాట్లాడాలని, ప్రవచించాలని యిర్మీయా విషయములో దేవుడు ప్రణాళిక కలిగియుండెను. అతడిని యిత్తడి ప్రకారమువలె బలపరచెదనని దేవుడు అతనితో చెప్పెను. యూదా ప్రజలు దేవునిని తిరస్కరించుట మానాలని మరియు వారిని దేవుడు బబులోను వారికి చేరగా అప్పగించుననె సందేశమును యిర్మీయా తన జీవిత కాలమంతా చెప్పుచుండెను. ప్రజలు యిర్మీయాను తిరస్కరించారు మరియు అతడిని తన జీవిత కాలమంతా వ్యతిరేకించారు.

ఒక సారి యిర్మీయా నిరుత్సాహము చెందాడు. అతని చుట్టూ ప్రక్కల చూచినప్పుడు దేవుడు అతడిని ఎలా ఎత్తి పట్టుకొనియున్నాడని చూడక తన చుట్టు జరుగుతున్న వాటిని మాత్రమే చూచెను. కొన్ని సందర్భాలలో అనానుకులముగ ఉన్నప్పుడు దేవుడు మిమ్ములను ఎలా కాపాడుచున్నాడని చూడలేక ఫిర్యాదు చేయడం సులభమే. అతడు పశ్చాతపపడ్డాలని మరియు అతడి రక్షించునని మరల హామీ ఇచ్చుచున్నాడని దేవుడు అతనితో చెప్పెను. అతని చుట్టూ ఉన్నవారిని వెంబడించకుండ బలము కలిగియుండాలని దేవుడు అతనితో మరల చెప్పెను.

యిర్మీయా ఎన్నో తిరస్కారాలను సహించెను. అతని మాటల విషయమై చంపెదమని వారు యిర్మీయాను ఒకసారి బెదరించిరి. కొంతకాలము వరకు యిర్మీయాను గోతిలోకి పడవేసియుండిరి తర్వాత అతనిని బంధించిరి. అతడు దేవుని పక్షమున మాట్లాడినప్పటికి, అతడు బబులోను వారి

గూఢచారి అని వారు అతనిని నిందించిరి. యిర్మీయావలె దేవుని పక్షమున మాట్లాడినప్పుడు యేసు అబద్ధపు నిందలను అనుభవించెను. యేసు మాటలను తిరస్కరించు ప్రజలు లోకములో ఎల్లప్పుడూ ఉన్నారు మరియు వారు మాటలను కూడా తిరస్కరించెదరు. యేసు పరలోకమునకు వెళ్ళిన తరువాత శిష్యులు దేవుని వాక్యమును స్పష్టంగా బోధించిరి మరియు అనేక మంది యేసును వెంబడించిరి. అంతలోనే వారు తిరస్కారాలను ఎదుర్కొనిరి, కొట్టబడిరి మరియు చెరసాలలో వేయబడిరి. దానిని విడిచిపెట్టుటకు బదులుగా యిర్మీయావలె వ్యతిరేకము ఉన్నప్పటికి దేవుని మాటలను ప్రకటించుటకు వారు దేవుని తట్టుకు తిరిగిరి (అపొ.కార్య.4:29). మీరు కూడా ధైర్యము కొరకు దేవుని అడగవచ్చు.

చేరగా కొనిపోబడటం గూర్చి ప్రవచించిన కొన్ని సంవత్సరాల తరువాత, యిర్మీయా మాటలు నిజమాయెను. బాబులోనియులు వచ్చి యెరుషలేము పట్టణమును స్వాధీనం చేసికొనిరి మరియు దాని గోడలను కూల్చివేసి దానిని తగులబెట్టారు. చాలామంది ప్రజలను తమ ఇంటిలోనుండి కొనిపోబడిరి మరియు వారిని బబులోనికి తీసుకువెళ్లారు. అయితే దేవుడు తన ప్రజలను విడిచిపెట్టలేదు. దేవుడు నీతిమంతులను బబులోనుకు పంపించెనని మరియు వారికి తోడుగా ఆయన ఉండునని ఆయన యిర్మీయా ద్వారా మాట్లాడెను (యిర్మీయా.24:5-7). వీరులు ముందు పాఠములలో దానిని గూర్చి మనము చూచెదము.

బబులోను వారు యెరుషలేమును స్వాధీనం చేసుకొనినప్పుడు, వారు యిర్మీయాను స్వతంత్రునిగా విడిచిపెట్టిరి. దేవుడు వాగ్దానం చేయిన ప్రకారము దేవుడు అతడిని రక్షించెను. ఇంతకుముందు పాఠంలో యెషయావలె, యిర్మీయా ఈ లోకమును గూర్చి యోచించలేదు అయితే అతని కొరకు దేవుడు ఏర్పరచిన క్రొత్త ఇంటిని గూర్చి ఎదురుచూచుచుండెను (హెబ్రీ.11:13-16).

నేను దేవుని సత్యమును పట్టుకొని వ్యతిరేకతను సంహించుచు దేవుని వాక్యమును బోధించెదను.


## నిర్ణయం 8



అయితే దేవుడు అతనితో మాట్లాడుచుండెను, అందువలన అతడు స్థిరముగా నిలబడెను మరియు అతడిని గూర్చి ఏమి చెప్పినను, దేవుడు అతనితో ఉన్నాడని అతనికి తెలుసు కాబట్టి దేవుని మాటలను ప్రకటించుటకు కొనసాగించెను.

## కార్యకలాపం 8

**తన జతతో ప్రతి గొర్రె**



ఉపాధ్యాయుడు వివిధ నియమాలను చెప్పిన తరువాత పిల్లలు వాటి ప్రకారము గుంపులుగా మారాలి. ఉదాహరణకు, ఉపాధ్యాయుడు "తెలుపు vs. (వర్సెస్) రంగుల అంగీలు" అని చెప్పినప్పుడు తెల్లని అంగీలు వేసుకున్న వారందరూ గది ఒక వైపుకు రావాలి మరియు రంగుల అంగీలు వేసుకున్న వారు గది మరోవైపుకు వెళ్ళాలి. పొడవాటి vs. చిన్న వెంట్రుకలు, జనవరి – జూన్ vs. జూలై – డిసెంబర్ పుట్టిన రోజులు, ఆడపిల్లలో అయితే జుట్టులు వేసుకోనిన పిల్లలు vs. వెంట్రుకలు విరబోసుకొనియున్నవారు, మరియు వయస్సు ప్రకారము లేక ప్రాంతం ప్రకారము, నిక్కర్లు వేసుకున్న వారు vs. ప్యాంట్లు వేసుకున్నవారు అని ఇతర నియమాలు పెట్టవచ్చు. మీరు విభజన సిద్ధాంతమును ఒక కార్యకలాపంలాగా చేయవచ్చు.


## కాలక్రమం 8

యిర్మీయా ఏ సంవత్సరములో జన్మించెను? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 643వ సంవత్సరములో

యిర్మీయా ఏ సంవత్సరములో చనిపోయెను? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 570వ సంవత్సరములో

## విడికథ జవాబులు 8

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ప | స | క | చె | ప్పు | ట | కా | త | కా | స |
| ల | ట్టు | సు | యం | ట్టు | ప | క | స | పీ | హ |
| కా | యే | ద | పె | కా | రే | బ | ల | మై | న |
| పీ | కా | చి | ల | తి | పీ | సా | బు | యం | ము |
| స్వ | డి | కా | వ్య | స | ర | కా | క | లో | స |
| వి | క | పీ | ము | చె | యం | స్కా | ల | కా | ను |
| కా | ల | మ | స | క | ను | ల | ర | పీ | పీ |
| పీ | ర్గ | యం | దే | ని | రు | త్సా | హ | ము | యా |
| ని | ర్ల | క్ష్యం | స | వు | స | క | త్య | ర్మి | క |
| స | క | ను | ల | యం | డు | స | యి | పీ | ల |



## ప్రశ్నోత్తరాలు 8



**(పెద్ద విద్యార్థులకొరకు)**

1. క్రైస్తవ జీవితము చాల సులభము, కదా? మరియు విశ్వాసులు ఎప్పుడు దేవుని సంరక్షణ కలిగియున్నారు, కదా?

   దేవుడు మనలను సంరక్షించవచ్చు, అయితే మన జీవితము సులభంగా ఉంటుందని దాని అర్ధము కాదు. మనము పాఠంలో చూసినట్లు హేళనలు, అబద్ధపు శిక్షలు, చెరసాలలో వేయబడడం, వంటివి ఉండవచ్చు అయితే అవన్నీ లెక్కకు లేవు. దేవుడు వాటన్నిటిని అనుమతించును, ఎందుకనగా మన భౌతిక జీవము కంటె ఆత్మీయ జీవితమే దేవునికి ప్రాముఖ్యము. బహుశః దేశము కొరకు మరింత పెద్దది ముఖ్యమైయుండవచ్చు, అందులో భాగంగా అక్కడ నివసిస్తున్న క్రైస్తవులకు అది చాలా కష్టకారముగా ఉండవచ్చు.

2. దేవుని సేవ చేయుట కొరకైన పిలుపును పొందుకోనుటకు మీ వయస్సు ఎంత చిన్నదిగ ఉండవచ్చు?

   యిర్మీయా 10 మరియు 17 సంవత్సరముల వయస్సు కలిగియున్నప్పుడు పిలుపును పొందుకొనెను. దేవుడు **ఈ సమయమందే** వారిని పిలవగలడనే వాస్తవాని మీ విద్యార్థులకు తెలియజేయండి.

3. పాఠశాలలో ఈ దినము ఎటువంటి వ్యతిరేకత కలదు?

   విద్యార్థులు సహించవలసిన వాటన్నిటిని గూర్చి విద్యార్థులు వివరించుటకు వారితో వివిధ రకాలుగా మాట్లాడండి. ఉదాహరణకు: మీ




YEAH!!

ఆహారమును ఎవరో తీసుకోవడం, ఉపాధ్యాయుడు తక్కువ మార్కులు ఇవ్వడం, మీ తండ్రి తన ఉద్యోగమూ కోల్పోవడం, విరామం సమయములో మీతో ఎవరు ఆడకపోవడం, పాఠశాలనుండి ఇంటికి వెళ్లుచున్నప్పుడు ఒక అబ్బాయి మిమ్ములను దారిలో కొట్టడం, మొదలగు సంశాలు...


## ఆట 8

**గాలి బూరల (బెలూన్) వేట**



ఊదిన బెలూన్ను ప్రతి ఆటగాడికి ఇవ్వండి మరియు దానిని వారి చీలమండకు దారముతో కట్టండి. అన్ని బెలూన్లు సమానంగా ఉండునట్లు చూచుకోండి. పాదాలతో మాత్రమే వేరేవాళ్ళ బెలూన్లను పగలకొట్టాలి కాని ఎవరు వేరేవాళ్ళు వారి బెలూన్లను పగలకొట్టకుండ చూసుకోవాలి. కొంత సమయము కేటాయించండి లేక సంగీతమును వినిపించండి, సమయము అయిపోయిన తరువాత తమ బెలూన్ను కాపాడుకున్నవారు విజేతలవుతారు.

## హాజరు 8




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

**యిర్మీయా**

## ఇంటిపని 8

కొద్ది సమయమైన, ఈ వారమంతా పరిశుద్ధ గ్రంథమును చదవండి. యోహాను సువార్త లేక కీర్తనల గ్రంథము చదవడం ద్వారా ప్రారంభించుటకు సులభంగా ఉంటుంది. మీకు చదవలేకపోతె, ఎవరినైనా చదవి వినిపించమని అడగండి. మీరు ఒక రోజు తప్పిపోయిన మిమ్మల్ని మీరు దానికొరకు శిక్షించుకొనవద్దు. దానికి బదులుగా ప్రతి రోజు ప్రయత్నించండి. మీరు ప్రతి రోజు పరిశుద్ధ గ్రంథమును చదువుచున్నయెడల, చాలా మంచింది! చదవడమును కొనసాగించండి.

### చదవండి

1వ దినము: దానియేలు.3:1-6

2వ దినము: దానియేలు.3:7-12

3వ దినము: దానియేలు.3:13-18

4వ దినము: దానియేలు.3:19-25

5వ దినము: దానియేలు.3:26-30

# 9. వెలను చెల్లించు



**బైబిల్ కథ: షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో**

దానియేలు 3

## కంఠత వాక్యము 9

హెబ్రీయులకు 11:16 "కానీ వారు మరింత శ్రేష్ఠమైన దేశాన్ని అంటే పరలోక సంబంధమైన దేశాన్ని కోరుకుంటున్నారు. వారి కోసం ఒక నగరాన్ని సిద్ధం చేసిన దేవుడు, తాను వారి దేవుడినని చెప్పుకోడానికి సిగ్గు పడడు."

## అవసరమైన కథ 9



టఫీ తరగతిలో చాలా తెలివిగల విద్యార్థిగా ఉండెను. ఒక వేడుకకొరకు ఇంటిలో ఒక ప్రాజెక్ట్ చేసుకురమ్మని ఉపాధ్యాయుడు చెప్పడు. ఈ వేడుక పరిశుద్ధ గ్రంథముకు వ్యతిరేకముగా ఉండెను. ఉపాధ్యాయుడు చెప్పిన పని తన నమ్మకముకు వ్యతిరేకముగా ఉందని టఫీ గ్రంహించింది మరియు ఆ వేడుక తనకు సరియైనది కాదు కాబట్టి అందులో పాల్గొనను అని ఆమె తన ఉపాధ్యాయునితో చెప్పింది. ఆమె ఆ పని చేయకపోతే ఉపాధ్యాయుడు తక్కువ అంకెలు ఇస్తానని ఆమెతో చెప్పెను.

## ముఖ్య పాఠం 9

పోయిన వారం యూదా బబులోను చెరకు వెళ్ళిన సంగతిని మనము చూసాము. దేవుడు వారితో అక్కడ చేసిన అద్భుత కార్యములను మనము ఈ రోజు చూచెదము. షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో అను ముగ్గురు యూదా యౌవ్వనస్తు బబులోనుకు కొనిపోబడిరి మరియు బబులోను రాచకార్యములు విచారించుటకు నియమించపడియుండిరి. రాజు ఒక పెద్ద ప్రతిమను చేయించాలని మరియు అతని నాయకులందరూ దానికి మ్రొక్కాలని, దానిని ఎవరు చేయకుండ ఉండునో వారిని అగ్నిగుండములో వేయాలని నిర్ణయించుకొనెను. మనలను భయపించడం ద్వారా మన నమ్మకములను మార్చవచ్చని ప్రజలు అనుకుంటారు. వెల చెల్లించడానికి మన సంసిద్ధతను వారు ఆశించరు. అయితే వారి దేవుళ్ళవలె కాక మన దేవుడు మార్గమును చూపించియున్నాడు మరియు మన కొరకు మౌల్యము చెల్లించియున్నాడు మరియు దేవుని కొరకు ఈ విధమైన పని చేయుటకు మనము ప్రతి అవకాశంలో ఆనందంగా ఉండగలము.

షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో దేవునికి నమ్మకముగా ఉండుటకు మరియు దాని వెల చెల్లించడానికి నిశ్చయించుకున్నారు. దేవుడు వారిని రక్షించునని వారికి తెలిసియుండెను అయితే దేవుడు వారిని భూలోకములో రక్షించునా లేక పరలోకములో రక్షించునా అని వారికి తెలియకుండెను. వారి వస్త్రములు వెలగలిగినవైయున్నను వాటితో పాటు వారిని సైనికులు అగ్నిగుండంలో పడవేసిరి. ఈ దినము, యేసు మాటలను ప్రజలు తిరస్కరించినప్పుడు, యేసు అద్భుత కార్యములను మరియు ఆయనలో దేవుని అధికారమును తిరస్కరించిన విధముగా (మత్తయి.12:24) దేవుడు మీ జీవితములో చేసిన ప్రతి మంచి కార్యమును వారు తిరస్కరించియున్నారు. అయితే వారు మీ గూర్చి ఏమని అనుకుంటున్నారని లెక్కలేదు ఎందుకంటే దేవుడు మీ గూర్చి కలిగియున్న అభిప్రాయం ప్రాముఖ్యముగా ఉన్నది. దేవుడు మీ ద్వారా చేసిన మంచి కార్యములు ఆయన దృష్టిలో తెల్లని వస్త్రములుగా ఉన్నవి (ప్రకటన.19:8).

అగ్నిగుండంలో పడకుండ వారిని రక్షించుటకు బదులు దేవుడు వారిని అగ్నిగుండంలో రక్షించెను. అదేవిధంగా, దేవుడు మీ జీవితములో కొన్ని క్లిష్టకరమైన పరిస్థితులను అనుమతించును మరియు వాటి మధ్యలో నుండి మిమ్ములను రక్షించును. ఆ అగ్ని వారిని బంధించియున్న తాళ్లను

కాల్చాయి కానీ వారికి ఏ హాని కలిగించలేదు అలాగే మీ హృదయములో మరుమనస్సు కలిగించడానికి మరియు అంతరంగములో విడుదలను అనుగ్రహించుటకొరకు దేవుడు బయట పరిస్థితులను వాడుకోవచ్చు. దేవుడు మీకొరకు స్వాతంత్ర్యమును కోరుకొనుచున్నాడు (గలతీ.5:1).

క్లిష్టకరమైన పరిస్తితిలో దేవునితో కలిగియున్న దగ్గరి సంబంధం అనే ఐశ్వర్యము జ్ఞాపకమున్నదా? ఇక్కడ దానిని మరల చూచెదము ఎందుకంటె దేవుడు అగ్నిలో కూడా అతనితో ఉండెను. అదేవిధంగా, యేసు మీకొరకు అత్యధిక మౌల్యమును చెల్లించియున్నాడు మరియు మీ పరిస్థితులలో ఆయన మీకు తోడైయుండును.

మిమ్ములను భయపెట్టిన వారినుండి తప్పించుకొనుట అనేది చాల ఆకర్షణకరముగా ఉండును. అయితే షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో అగ్నిలో నుండి బయటకు వచ్చిరి, జనులు వారి చుట్టుముట్టారు మరియు ఆ అద్భుతమును చూచి దేవుని స్తుతించిరి. వారి దేహములో అగ్ని వాసనయైనను రాలేదు! అదేవిధంగా, మిమ్ములను భయపెట్టిన వారు మీ దగ్గరకు రానివ్వండి అప్పుడు వారు మీ దగ్గర దేవుని సన్నిధి మరియు మీలోని స్వాతంత్ర్యమనే “వాసన” చూచెదరు.

వారు బెదిరింపులకు భయపడియుంటే ఈ అద్భుతమైన కథ జరిగియుండేది కాదు. ఈ పరిస్తితిలో దేవుడు ఏమి చేయునని వాళ్ళకు తెలియకుండినను దానికి వచ్చు పరిణామాలను ఎదుర్కొనడానికి ఇష్టపడ్డారు. వారు పరలోకము కొరకు ఎదురుచూసారు మరియు దేవుని ఆలోచనే ప్రాముఖ్యమని అనుకున్నారు.

దేవుని వెంబడించడానికి వెల చెల్లించుటకు నేను ఇష్టపడుతున్నాను.




## నిర్ణయం 9

ఆమెకు తక్కువ అంకెలు వచ్చిన పర్వాలేదు కానీ ఆమె అందులో భాగావహించనని టఫీ ప్రత్యుత్తరమిచ్చింది.

## కార్యకలాపం 9

**సాలెగూడు**




ఈ సరదా కార్యకలాపము తమాషా కథకు దారితీస్తుంది. విద్యార్థులంత వృత్తాకారంలో కూర్చోవాలి మరియు ఒక విద్యార్థికి దారపు చెండు ఇవ్వడం ద్వారా ఆట ప్రారంభించబడుతుంది. విద్యార్థి 2 లేక 3 వాక్యములతో కథను ప్రారంభిస్తాడు. దారము కొసను పట్టుకొని చెండును మొరొక విద్యార్థికి విసురుతాడు. ఆ విద్యార్థి కథకు కొంత కథను చేర్చి దారము కొంత పట్టుకుని చెండును మరియొక విద్యార్థికి విసురుతాడు. ప్రతి విద్యార్థికి అవకాశం వచ్చేవరకు అలాగే సాలెగూడు తయారైయేవరకు కొనసాగించండి. ఇప్పుడు సాలెగూడు విప్పటకు తిరిగి వెనకకు దారపు చెండును విసిరుతూ, దారమును తిరిగి చుట్టుకుంటూ సాలెగూడు తొలగిపోయేంతవరకు కథను కొనసాగించండి.


## కాలక్రమం 9

షద్రకు, మేషాకు మరియు అబేద్నెగో ఏ సంవత్సరములో అగ్నిలో వేయబడిరి మరియు అందులో నుండి రక్షించబడిరి? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 594వ సంవత్సరము.

## విడికథ జవాబులు 9

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పి | ళ్ళ | థ | అ | గో | కా | లు | శ | స్వ | డిం |
| త్తా | స | క | ద్న | ద్భు | వే | లి | స్వ | ప | లు |
| లు | థ | బె | స | క | త | పి | షో | యే | ద్న |
| ట్ట | అ | ధి | కా | ర | ము | కా | ని | యె | వే |
| బ | గ్ని | క | స్వ | త్ర్యే | స | దా | ర్యే | పి | సు |
| ని | గుం | థ | తం | థ | థ | భ | య | ము | థ |
| ల్ల | డ | స్వా | ప | ద్న | హం | స్వ | త్వ | స | క |
| తె | ము | ఏ | డు | ద్న | వే | క | ష | ధ్ర | కు |
| రా | స | క | గ | వే | మ్మ | లు | వే | శే | ద్న |
| స్వ | జ | షా | పి | న | స | క | మే | స్వ | వే |





## ప్రశ్నోత్తరాలు 9

**(పెద్ద విద్యార్థులకొరకు)**

1. దేవుని రాజ్యము కొరకు మీరు ఏ విధమైన వెలను కట్టుటకు సిద్ధముగా ఉన్నారు?

   విషయమును చర్చించుటకు వారికి అవకాశం ఇవ్వండి. ఉదాహరణకు: పాఠశాలలో మేజర్ సబ్జెక్టును మార్చడం, బాయ్ ఫ్రెండ్ లేక గర్ల్ ఫ్రెండ్ విడిచిపెట్టడం, చిన్న సంఘములో ఉండడం, వేరే పాఠశాలలో చేరడానికి వేరే ఊరిలో బంధువులతో ఉండడం, స్నేహితులను విడిచిపెట్టడం, మొదలగు కారణాలు.

2. నేను అందరిని ప్రేమించాలా?

   ప్రేమించడానికి కష్టకరముగా ఉన్న కొంతమందిని గూర్చి మాట్లాడండి మరియు అది మనము కట్టవలసిన వెలగా ఉందేమో అని మాట్లాడండి.


3. దేవుడు నానుండి ఏమి కోరుకొనుచున్నాడు?

   మనకొరకు దేవుడు కలిగియున్న వివిధ ఉద్దేశ్యములను గూర్చి చెప్పండి. కొంతమంది కోశాధికారులు, వైద్యులు, ఉపాధ్యాయులు, మొదలగు తమ వృత్తుల ద్వారా ప్రపంచముకు సహాయపడగలరు. మరికొందరు పాస్టర్లుగా, మిషనరీలుగా లేక సేవా స్వచ్ఛంద సంస్థల

మేనేజర్లుగా, మొదలగు సంపూర్ణ సేవను చేయగలరు. దేవునికి మీ వృత్తిని ఇవ్వడం మరియు మీ హృదయం ఇవ్వడం ద్వారా దేవునికి మీ వృత్తి మరియు మీ జీవితములోని ప్రతి భాగమును ఇచ్చుట మధ్యలోనున్న వ్యత్యాసాలను గూర్చి చెప్పండి.

## ఆట 9

**నవ్వకండి!**



తరగతిని జతలుగా విభజించండి. జతలో ఉన్నవారిలో ఒకరు మరియొకరిని నవ్వించడానికి ప్రయత్నించును. నవించడానికి ప్రయత్నిస్తున్న విద్యార్థిని ముట్టకూడదు అనేది ఇందులో ఉన్న ఒకేఒక్క నియమము. ఒక విడతకు 30 సెకండ్లు సమయం ఇవ్వండి మరియు నవ్వకుండా ఉన్న బాలుడు విజేతగా ఆ విడతలో గెలుస్తాడు. పిల్లలు తమ పత్రాలు మార్చుకొని తిరిగి ఆడనివ్వండి.




## హాజరు 9

ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

**వాక్యమును చదవండి**

## ఇంటిపని 9

ఈ వరం పరలోకము యొక్క చిత్రము చిత్రీకరించండి. భూలోకములో మీకు ఇష్టమైన వాటన్నిటిని గూర్చి ఆలోచించండి: కుటుంబము, బొమ్మలు, బట్టలు, సాకుడు జంతువులూ, మంచి కార్లు, ఆకాశం, పువ్వులు, మొదలగునవి. దేవుడు నూతన ఆకాశమును నూతన భూమిని సృష్టించునని దేవుడు వాగ్దానము చేసియున్నాడు (యెషయా.65:17). ఈ వినోదకరమైన మరియు అద్భుతకరమైన లోకమును సృష్టించిన అదే సృజనాత్మక దేవుడు ఇంకా శ్రేష్ఠమైన దానిని సృష్టించనున్నాడు! అక్కడ చెడ్డవేవి లేకుండా మంచి వస్తువులు మాత్రమే ఉంటాయి. విశేషముగా దు:ఖ సమయములు వచ్చినప్పుడు మీ గూర్చి మీరు ఆలోచించుటకొరకు మరియు జ్ఞాపకము చేసుకొనుటకు మీ చిత్రమును మీ గది గోడపైన అంటించండి.

### చదవండి

1వ దినము: దానియేలు.4:1-8

2వ దినము: దానియేలు.4:9-18

3వ దినము: దానియేలు.4:19-27

4వ దినము: దానియేలు.4:28-33

5వ దినము: దానియేలు.4:34-37

# 10. మిమ్మల్ని మీరు తగ్గించుకోండి



**బైబిల్ కథ:** నెబుకద్నెజరు

దానియేలు 4

## కంఠత వాక్యము 10

1 కొరింథీయులకు 4:7 “ఎందుకంటే నీకొక్కడికే ఉన్న గొప్పతనం ఏమిటి? నీకు ఉన్నదానిలో నువ్వు ఉచితంగా పొందనిది ఏమిటి? ఇతరుల నుండి పొంది కూడా అది నీ సొంతమే అన్నట్టు గొప్పలు చెప్పకోవడమెందుకు?”

## అవసరమైన కథ 10



కామెట్ కొన్ని వారాలుగా తన జట్టును గూర్చి మరియు తను ఎంత వేగంగా పరుగెత్తగలడనె విషయమును గూర్చి గొప్పలు చెప్పకొనుచు పొగుడుకొనుచుండెను. ఇది అతని తరగతిలో సహ విద్యార్థులను తొందరపెట్టెను మరియు ఉపాధ్యాయుడు అతడిని పిలిచి తాను చేయుచున్న పని మంచిది కాదని అతడు తగ్గించుకొనియుండాలని చెప్పెను. కామెట్ ఈ హెచ్చరికను లక్ష్యపెట్టలేదు.

## ముఖ్య పాఠం 10

ఈ దినము విశ్వాస వీరులలో, ఒక గొప్ప రాజునూ గూర్చి మరియు దేవుడు అతడిని ఎలా తగ్గించెనని మనము చూదాం. బబులోను రాజైన నెబుకద్నెజరుకు ఒక భయంకరమైన కల వచ్చింది మరియు దానిని వివరించవలసినదిగా దేవుని మనుష్యుడైన దానియేలుతో చెప్పెను. దానియేలు గూర్చి మనము తర్వాత ఎక్కువగా నేర్చుకుందాము. ఆ కల యొక్క భావము ఏమనగా రాజు పిచ్చివాడై మతిస్థిమితం లేనివాడిగా ఉండును మరియు ఆరు బయట పశువులవలె గడ్డి తినును. ఒక సంవత్సరం గడచిన తరువాత, రాజైన నెబుకద్నెజరు బబులోను అను మహా పట్టణమును తన స్వంత శక్తితో కట్టించెనని పొగుడుకొనుచుండెను. మీ జీవితములో ఏదైనా మంచి కార్యము జరుగుటకు మిమ్ములను ఉపయోగించుకున్నప్పడు, దేవుడు మన ద్వారా చేసిన అద్భుత కార్యములన్నిటిని చూచుటకు చాలా సులభంగా ఉంటుంది మరియు అదంతయు దేవుని ద్వారా కలిగినదని మరచిపోతారు. ఇక్కడ సత్యమైన సంగతి ఏమిటంటే మనలోని వారు ఎవరు ఒకరికంటే ఒకరు హెచ్చుగా లేరు, ఎందుకంటే మనకున్న సమస్తము – వరములు, తలాంతులు, సామర్థ్యాలు, ఎదుగుదల మరియు మన జీవితములో వచ్చు అవకాశములు – ఇవన్నియు దేవుని దగ్గర నుండి వచ్చినవే (1 కొరింథీ.4:7). ఆయన లేకుండా ఎటువంటి మంచి కార్యము మనము చేయలేమని యేసు చెప్పెను (యోహాను.15:5). దేవుడు నెబుకద్నెజరును రాజుగా నియమించెను మరియు అంటే సులభంగా దేవుడు ఎవరినైనా రాజుగా చేయగలడు. మీ జీవితములో ఎటువంటి అద్భుత కార్యములను చేయాలని దేవుడు నిర్ణయించును మరియు వాటిని వేరేవాళ్ళ ద్వారా కూడా ఆయన చేయగలడు. రాజైన నెబుకద్నెజరు పొగడుకొనిన వెంటనే, అతని కలలో వచ్చినట్లు అతనికి మతిస్థిమితం లేకుండా పోయింది మరియు పశువుల వలె ఆరు బయట ఉంటూ గడ్డిని తన్నాడు. అతని వెంట్రుకలు పక్షి రెక్కలవలె కనబడునంతవరకు మరియు అతని గోళ్ళు పక్షి పంజాలు వలె కనబడునంతవరకు అతడు అక్కడే ఉండెను. మీ గోళ్ళు ఎంత నిదానంగా పెరుగుతాయని ఆలోచించండి. అది చాల సుదీర్ఘమైన కాలము! తర్వాత రాజైన నెబుకద్నెజరు పరలోకమువైపు చూచెను అప్పడు వీటన్నిటి పైన దేవుని అధికారము ఉన్నదని అతడు గ్రహించెను మరియు దేవుడు అతని రాజ్యమును తిరిగి ఇచ్చి అతడిని ముందుకంటే ఎక్కువగా బలవంతునిగా చేసెను. అయితే మిమ్మల్ని మీరు తగ్గించుకోవడానికి అంత సమయము తీసుకోవలసిన అవసరం లేదు. మనమందరం పాపులే, మరియు సులువుగా చిక్కులుపెట్టు పాపములో గర్వము ఒకటి,

మరివిశేషముగా దేవుడు మీ ద్వారా అద్భుత కార్యములు చేసినప్పుడు గర్వించడం సులభమే! మీరు ప్రతి దినము శోధించబడినను, మీరు అనుభవిస్తున్న ప్రతి మంచి కార్యము దేవుని వలన కలిగిందని గ్రహించడానికి మీకు అయినంతవరకు పరలోకమువైపు చూడడానికి ప్రయత్నించండి (యాకోబు.1:17). మీరు దేవుని సహాయము అడగగలరు, ఎందుకంటే ఆయన మిమ్ములను ప్రేమించుచున్నాడు మరియు మీనుండి శ్రేష్ఠమైన వాటిని కోరుకొనుచున్నాడు. మీరు తగ్గించుకొనియుండడానికి దేవుడు సహాయము చేయగలడు.

మనలని మనము తగ్గించుకోవడానికి సహాయపడు విధముగా దానియేలు కూడా రాజుకు కొన్ని సలహాలు ఇచ్చాడు. దూషించువారి యెడల కరుణ చూపించాలని దానియేలు చెప్పెను. వేరేవాళ్ళకు ఎలా సహాయపడగలమని ఆలోచించుచున్నప్పుడు గర్వించడానికి కష్టకరముగా ఉండును. క్రీస్తులో ఉన్న మీ సహోదరులు మరియు సహోదరియులను మీరు చూడవచ్చు మరియు వాటితో మీరు పోల్చుకోవటానికి కాదుగాని వారిని ప్రోత్సహించుటకు మరియు వారితో కలిసి సంతోషించడానికి దేవుడు వారి ద్వారా కూడా చేయుచున్న అద్భుత కార్యములను గూర్చి మీరు తెలుసుకోనుడి. దేవుడు మనందరికి వివిధ రకాల వరాలను ఇచ్చియున్నాడు (1 కొరింథీ.12:4-6) మరియు ఆయన చిత్తానుసారముగా దేవుడు మనందరి ద్వారా అద్భుత కార్యములను చేయును.

నన్ను నేను తగ్గించుకోవడానికి మరియు నా జీవితములో దేవుని శక్తి మరియు అధికారమును గ్రహించడానికి నేను ఇష్టపడుచున్నాను.


## నిర్ణయం 10



ఒక రోజు పాఠశాలకు వెళ్తుండగా వర్షం పడుటకు ప్రారంభమైంది మరియు వర్షంలో తడవకుండా ఉండాలని కామెట్ చాల ప్రయత్నించాడు. అతని జుట్టు పాడుకాకుండా ఉండాలని వేగంగా పరుగెట్టలేకపోయాడు. అతడు తరగతి లోపలికి ప్రవేశించినప్పుడు, అతని అవతారం చూసి అందరు నవ్వారు. ఇది అతడిని చాల బాధపరచింది. తర్వాత అతడు తన్న స్నేహితులకు మరియు ఉపాధ్యాయునికి క్షమాపణ చెప్పి మరియెన్నడు తన జుట్టు గూర్చి గాని లేక తన పరుగును గూర్చి గాని గర్వించనని చెప్పాడు.

## కార్యకలాపం 10

**ఛాయాచిత్రంలో వలె నటించడం**




తరగతిని రెండు జట్టులుగా విభజించండి మరియు ప్రతి జట్టుకు ఒక ఛాయాచిత్రం ఇవ్వండి. జట్టులోనివారు ఆ ఛాయాచిత్రమును పరిశీలించి ఆ ఛాయాచిత్రం తీయకముందు మరియు తీసిన తరువాత ఏమి జరిగిందని ఊహిస్తారు. వారు సిద్ధపడడానికి కొంత సమయము ఇవ్వండి. ప్రతి జట్టువారు ఆ ఛాయాచిత్రంలో ఉన్న రీతిగా దానిని నటించి చూపిస్తారు. అత్యుత్తమ ప్రదర్శన చేసిన జట్టువారు గెలుస్తారు.

## కాలక్రమం 10

రాజైన నెబుకద్నెజరు ఏ సంవత్సరములో మతిభ్రమించిన వానివలె అయ్యాడు? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 570 సంవత్సరంలో.

## విడికథ జవాబులు 10

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ల | అ | హం | కా | ర | ము | కా | ప | పీ | యం |
| కా | ద్నె | ధి | లు | శ | స్వ | క | క | భా | డు |
| శి | క్ష | థ | కా | క | భా | స | థ | వు | ద్నె |
| లు | శ | స్వ | య | ర | త్వం | థ | దే | స్వ | డ్త |
| నె | బ | ద | ర్శ | న | ము | హం | థ | గ | ల |
| స | బు | ద్నె | దీ | వ | థ | హి | షా | ద్నె | డ్డ |
| థ | లో | క | భా | థ | పీ | యం | ల | గ | లో |
| హం | ను | ల | ద్నె | క్ | స్వ | డిం | కా | పీ | డ్త |
| హి | క | లో | ధ్ర | జ | ద్నె | కా | చ | స్వ | ల |
| లు | యే | ని | దా | లో | రు | క | భా | డం | కా |






## ప్రశ్నోత్తరాలు 10

**(పెద్ద విద్యార్థులకొరకు)**

1. మనము సాధించినవన్ని మన స్వంత శక్తితో చేశామని ఎందు చెప్పకోలేము?

   ఎందుకంటె అది గర్వము మరియు గర్వించిన వారికి విరుద్ధంగా దేవుడు నిలబడతాడు.

2. తగ్గింపు స్వభావం నాకు ఎలా మంచి అవుతుంది?

   ఎందుకంటే మనము తగ్గింపు కలిగియున్నప్పడు దేవుడు మనకు సహాయము చేస్తాడు. మనము సంపూర్ణులని మరియు మనము సాధించినవన్ని మనమే చేశాము అని ఆలోచించినప్పడు దేవుడు మనకు వ్యతిరేకముగా నిలుచును!


3. నాకు ఉన్నవాటిని నేను సాధించిం లేక సంపాదించకపొతే, దానిని ఎవరు చేసారు?

   మనకు దేవుడు మరియు బహుశ: ఇతరులలో కొంతమంది సహాయము చేశారని మనము గ్రహించవలసినదిగా దేవుడు కోరుకొనుచున్నాడు. మనకున్న వారములు మరియు సామర్థ్యములన్ని దేవుడు ఇచ్చినవే. మన తల్లితండ్రులకు మనలను


పోషించారు, పాఠశాలకు వెళ్ళుటకు సహాయం చేశారు, మొదలగునవి. మన జీవితములో వేరేవాళ్ళు కూడా భాగావహించియున్నారు. దేవుడు మనకొరకు ద్వారాలు తెరచియుంచాడు, దుష్టత్వము నుండి మనలను రక్షించును మరియు మనము ఏమైయున్నామో అది దేవుని సహాయమువలన కలిగినది అని మనము గ్రహించాలి.

## ఆట 10

**తప్పించుకో!**



పిల్లలను 5 మంది చొప్పున గుంపు చేయండి. 5వ విద్యార్థిని లోపల బంధించి మిగిలిన నలుగురు వృత్తాకారంలో చేతులు పట్టుకొని నిలుచుకుంటారు. లోపలున్న విద్యార్థి 1 నిమిషములో తప్పించుకోవడానికి ప్రయత్నించాలి. ప్రతి విడత తర్వాత విద్యార్థులు తమ స్థానములు మార్చుకొని ఒకరు వృత్తము లోపలికి వస్తారు. ఆ వృత్తము నుండి ఎక్కువ మార్లు బయటకు వచ్చిన వారు విజేతలవ్వుతారు.




## హాజరు 10

ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

**పడిపోన చెట్టు**

## ఇంటిపని 10

మీ జీవితములో ఉన్న మంచి సంగతులను గూర్చి మరియు మీకు వచ్చిన అవకాశములను గూర్చి ఆలోచించండి. వాటికొరకు దేవునికి కృతజ్ఞతలు చెల్లించండి. తర్వాత మీ స్థానములో వచ్చు వేరేవాళ్ళ గూర్చి, అనగా మీకన్నా చిన్న వారు రాబోవు సంవత్సరంలో మీ స్థానమును తీసుకునెదరు, వారికొరకు ప్రార్థించండి మరియు వారిని కూడా దేవుడు ఆశీర్వదించి వారి జీవితములో కూడా మంచి కార్యములు చేయులాగున ప్రార్థించండి.

### చదవండి

1వ రోజు: దానియేలు.6:1-5

2వ రోజు: దానియేలు.6:6-9

3వ రోజు: దానియేలు.6:10-14

4వ రోజు: దానియేలు.6:15-20

5వ రోజు: దానియేలు.6:21-28

# 11. విశ్వాసం ప్రథమం



**బైబిల్ కథ: దానియేలు**

దానియేలు 1, 6, 9:20-23

## కంఠత వాక్యము 11

1 పేతురు 2:12 "యూదేతరులు మిమ్మల్ని దుర్మార్గులని దూషిస్తూ ఉంటే, వారు మీ మంచి పనులు చూసి, దేవుడు దర్శించే రోజున ఆయనను మహిమ పరచేలా, వారి మధ్య మీ మంచి ప్రవర్తన చూపించండి."

## అవసరమైన కథ 11



ఒక దినము పెప్పి తండ్రి చాల దు:ఖముతో ఇంటికి వచ్చాడు. అతని బల్లమీద పరిశుద్ధ గ్రంథమును మేనేజర్ చూసి దానిని గూర్చి అతడిని శిక్షించేనని అతడు చెప్పెను. అటువంటివాటిని కార్యాలయముకు తీసుకురాకూడదని మరియు దానిని అక్కడ ఆమె ఇక ఎన్నడు చూడగూడదని అలాగే అతడు పరిశుద్ధ గ్రంథమును గూర్చి కార్యాలయములో ఎవరితో మాట్లాడకూడదని ఆమె అతనితో చెప్పెను. అతడు ఉద్యోగానికి ఎన్నడు ఆలస్యంగా పోకున్న మరియు అత్యుత్తమ పనిచేస్తున్నను, అతడిని ఉద్యోగమునుండి తీసివేస్తానని ఆమె చెప్పింది. ఇది అన్యాయమని వారు ఆలోచించి, పెప్పి మరియు తన కుటుంబమంత ఈ పరిస్థితికొరకు ప్రార్థించారు మరియు వారి జీవితములో దేవుడిని ప్రథమంగా ఉంచుకోవాలని ఆశించారు.

## ముఖ్య పాఠం 11

విశ్వాస వీరులలో ఈ దినము దేవుని ద్వారా అత్యంత గౌరవనీయుడు అని ఎంచబడిన ఒక మనుష్యుని గూర్చి మనము తెలుసుకుందాం. అబ్బ, ఎంత అభినందనియము! దానియేలు అన్ని విషయములలో విశ్వాసంను ప్రథమంగా ఉంచుకొని శ్రద్ధతో ఎలా పనిచేశాడని మనము చూచెదము.

యెరుషలేమును బబులోను వారు స్వాధీనపరచుకున్నప్పుడు దానియేలు యౌవ్వనస్తుడైయుండెను. అతడిని మరియు మనము ఇంతకుముందు కలిసిన అతని స్నేహితులను బబులోను సంస్కృతిని గూర్చి తెలుసుకొని దాని తరువాత దానిని పరిపాలించుచున్న రాజుకు మరియు ప్రభుత్వముకు సేవచెయవలసినదిగ వారిని బబులోనుకు తీసుకుపోయారు. శిక్షణ సమయములో, దానియేలు మరియు అతని స్నేహితులు తమ పేర్లు మార్చడానికి మరియు వారు కొనిపోబడడానికి అనుమతించారు. అయితే వారి ఆహారమును మార్చడానికి వారు అనుమతించలేదు. ఇది ఎందుకని పరిశుద్ధ గ్రంథము స్పష్టంగా తెలియజేయడం లేదు. బహుశ: ఆ ఆహారం విగ్రహాలకు బలిగా అర్పించియుండవచ్చు, లేక వారి ధర్మశాస్త్రముల ప్రకారము సిద్ధపరచక ఉండవచ్చు, లేక వారి ధర్మశాస్త్రముల ప్రకారము అపవిత్రమైన మాంసము అందులో ఉండవచ్చు. కారణము ఏదైనప్పటికి, దానియేలు తన విశ్వాసమును ప్రథమంగా ఉంచుకోవడానికి ఎంచుకున్నాడు. కొంతకాలము గడచిన తరువాత, అతని ఆహార నియమాలు వేరుగా ఉన్నను అతడు అందరికంటే ఆరోగ్యవంతునిగానుండెను మరియు దేవుడు అతడికి అతని స్నేహితులకు అందరికంటే ఎక్కువ జ్ఞానము మరియు వివేకమును ఇచ్చెను. దానియేలు కలల భావములను చెప్పేవాడు మరియు బబులోను రాజులకు తర్వాత మాదీయ మరియు పారసీక సామ్రాజ్యలలో శ్రద్ధతో పనిచేసెను.

అనేక సంవత్సరములు గడచిన తరువాత, దానియేలు క్రొత్త రాజైన దర్యావేషుకు సేవలందించెను. అతడు తన ఉద్యోగమును ఎంత నమ్మకముగా చేసేనంటే తన సామ్రాజ్యం మంతటి మీద దానియేలును అధికారిగా నియమించాలని దర్యావేషు ఆలోచించెను. ఇతర అధికారులు అసూయ

కలిగెను మరియు అతడిని పడద్రోయాలని మార్గము వెదకుటకు ప్రయత్నించిరి. అయితే అతని ప్రవర్తనలో వారికి ఎటువంటి తప్పిదము కనిపించలేదు! మనము ఈ విధముగా చేయాలని చెప్పబడియున్నది, మన చుట్టూన్న ప్రజలు మన జీవితముల కొరకు దేవుని స్తుతించులాగున మనము జీవించాలి (1 పేతురు.2:12). అతని విశ్వాస విషయములో మాత్రమే వారు అతడిని పడద్రోయగలరని కనుగొన్నారు, ఎందుకంటే దానియేలు తన విశ్వాసమును ప్రథమంగా ఎంచుకొనియుండెను. దేవునికి ప్రార్థించకూడదని ఒక శాసనమును వారు అమలుచేసారు మరియు దానియేలు దానిని సంపూర్ణముగా తిరస్కరించాడు. రాజు అతనిని రక్షించాలని చాల ప్రయత్నించాడు, అయితే చట్టం కఠినంగా ఉన్నందువలన రాజు దానియేలును సింహపు బోనులో వేయుటకు ఒత్తిడి చేయబడియుండెను. అయితే దేవుడు సింహపు బోనులో దానియేలుకు తోడుగా ఉండెను మరియు అవి అతడిని భుజించకుండ దేవదూత సింహపు నోళ్లను మూసెను. మరునాడు ఉదయం రాజైన దర్యావేషు దానియేలు సురక్షితంగా జీవంతో ఉన్నాడని చూచి అతడిని సింహపు బోనులోనుండి బయటకు తెచ్చెను. దానియేలు శత్రువులు సింహపు బోనులో పడవేయబడిరి మరియు తక్షణమే వారిని సింహము తిన్నాయి. అపుడు దర్యావేషు దేవుని స్తుతించెను.

మన విశ్వాసమును ప్రథమంగా ఉంచాలని లేక అన్ని విషయములలో ఆయనను ప్రథమంగా ఉంచుకోవాలని యేసు మనలను అడుగుచున్నాడు. అయితే యేసు దినములలో పరిసయ్యులలాగ మనము "సంఘ విషయములు" సరిగ్గా చేసిన యెడల మనము ఇతరులను నీచంగా చూడడం పర్వాలేదు అని అనేక మార్లు సులభంగా ఆలోచిస్తాం. అయితే ఇది యేసును చాల భాదపరచుచున్నది (మత్తయి.23:23). దేవుడు ప్రజలందరిని ప్రేమించుచున్నాడు మరియు మనము వారిని ఏవిధముగా చూస్తున్నాము అని ఆయన లక్ష్యపెట్టును. ఇతరులను క్షమించకుండ నీవు దేవుని ఎదుట సరియైన వ్యక్తిగా ఉన్నవని ఎదురు చూడలేవు (మత్తయి.6:15)/ మరియు నీవు దేవుని ప్రేమిస్తూ ఆయన ప్రేమించు ప్రజలను దూషించలేవు (యాకోబు.3:9-12). నీవు సంఘములో మరియు బయట ఎలా ప్రవర్తిస్తున్నావని దేవుడు గమనించుచున్నాడు మరియు ఇతరులను సన్మానించడం ద్వారా మరియు మనము చేయు పనులన్నిటిలో మంచి కార్యములు చేయడం ద్వారా మనము ఆయనను సేవించగలము (కొలొస్సీ.3:17). తర్వాత, దేవుడు మరియు ఇతరులు మధ్య మీరు ఎన్నుకొనవలసిన సమయములో దేవుణ్ణి ప్రథమంగా ఎంచుకొండి.

నేను దేవుణ్ణి ప్రథమంగా ఉంచుకొనుటకు, ఇతరులను చూచుకొను విధానమును ఆయన చూస్తున్నాడని గ్రహించుటకు నేను ఇష్టపడుచున్నాను.


## నిర్ణయం 11



ఒక రోజు సుపెర్వైసర్ (మేనేజర్ యొక్క బాస్) కార్యాలయంకు వచ్చి పెప్పి తండ్రి బల్లపైన పరిశుద్ధ గ్రంథమును చూచెను. పరిశుద్ధ గ్రంథమును చదువుటకు అతడు ఎంతో సంతోషించుచున్నాడని చెప్పి పెప్పి తండ్రిని అందు నిమిత్తము ప్రశంసించెను. దానిని గూర్చి కార్యాలయములో ఉన్నవారందరూ విన్నారు మరియు దాని విషయములో పెప్పి తండ్రికి ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వలేదు. కొంతమంది సహోద్యోగులు ఇక భయపడక అతని యొద్దకు వచ్చేవారు మరియు కొంతమంది అతని విశ్వాసం గూర్చి ప్రశ్నలు అడిగేవారు. దేవుడు తమ ప్రార్థనను ఆలకించెనని మరియు పరిస్థితిని మార్చివేసెనని మరియు వారు దేవుడిని ప్రథమ స్థానములో ఉంచుకొనుటకు అది సహాయపడెనని పెప్పి కుటుంబస్తులు గ్రహించారు.

## కార్యకలాపం 11

### గ్రుడ్డి కోడి



ఈ కార్యకలాపము కొరకు అబ్బాయిలను అమ్మాయిలను వేవేరుగా విభజించండి. ప్రతి గుంపులో ఒక్కరు కళ్ళకు గంతలు కట్టుకోవాలి. కళ్ళకు గంతలు కట్టుకున్న వాని చుట్టూ మిగిలిన వారు వృత్తాకారంలో నిలుచుకోవాలి. మీ తరగతిలో పరిమితులను నియమించండి. కళ్ళకు గంతలు కట్టుక్కున్న వ్యక్తి మిగిలిన

వారిని స్పర్శించడం ద్వారా వాళ్ళు ఎవరని కనిపెట్టాలి.

## కాలక్రమం 11


దానియేలు ఏ సంవత్సరములో సింహపు బోనులో త్రోయబడి అక్కడనుండి రక్షించబడెను? జవాబు: రమారమి క్రీస్తు పూర్వము540 సంవత్సరములో.

## విడికథ జవాబులు 11

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ధ | పీ | యం | రం | హం | బ | పీ | యం | డిం |
| వి | డిం | ర్యా | హో | కా | ప | క | బు | కా | ప |
| ద్నె | శ్వా | కా | వే | ద్నె | యో | పీ | యం | లో | హం |
| వే | ష్టి | సం | స | షు | హం | వ్వ | జ్ఞా | ను | ను |
| పా | గు | డిం | శ్ర | ఆ | రా | ధ | న | శ్వా | క |
| కా | ప | హ | హం | ద్ధ | డిం | జు | ము | ప | చు |
| దా | పీ | యం | న | ను | కా | హ | క | విం | డిం |
| ను | ని | ర్థ | ద్నె | శ్వా | సిం | పా | సే | హం | డు |
| శ్వా | ప్రా | యే | వే | ప | క్ష | క | డు | వు | ద్నె |
| ప | పీ | యం | లు | శి | కా | ప | దే | ట | వే |

| # | “ | % | $ | & |
|---|---|---|---|---|
| 35 | 20 | 30 | 27 | 40 |

| = | ? | ¡ | - | : |
|---|---|---|---|---|
| 30 | 23 | 27 | 23 | 25 |



## ప్రశ్నోత్తరాలు 11

### (పెద్ద విద్యార్థులకొరకు)

1. దేవుడున్నాడని, పరలోకము, నరకమున్నదని మరియు ఒక రోజు మనము నిత్యత్వములో పరలోకముకైనను నరకముకైనను వెళ్లేదమని నీవు నిజముగా నమ్ముచున్నావా?


   నిత్యత్వము మరియు అది ఎంతకాలముండునని మీ విద్యార్థులలో మాట్లాడండి. వారు దానిని నిజముగా విశ్వసించుచున్నార అని అడగండి ఎందుకంటే అది ఈ పాఠంకు అసమానమైన ప్రాముఖ్యత కలిగియున్నది. మనము దేవుని, పరలోకము, నరకము అను వాటిలో విశ్వాసం ఉంచకపోతే మన జీవితములో మన విశ్వాసమును ప్రథమంగా ఉంచుకోలేము. మనము నిజముగా వాటిని విశ్వసించినప్పుడు ఇహలోక సంగతులకంటే నిత్యమైన సంగతులు ఎందుకు ప్రాముఖ్యమైనవని సులభంగా చూడగలము.

2. గొప్ప నష్టము కలిగించు విధముగా విశ్వాసమును ఎన్నుకొనునట్లు ఈ విశ్వాస పరీక్షలు ఎందుకు సింహపు బోనువలె ఉన్నాయి? ఎందుకంటె విశ్వాసమును గూర్చి మాట్లాడడం సులభము అయితే దేనినైన త్యాగము చేసుకొని కఠినమైన పరీక్షను ఎదుర్కొనినప్పుడు అటువంటి విశ్వాసమును మనము కలిగియుందుము.

3. దేవుడు ఉద్దేశ్యపూర్వకముగా మనలను కఠినమైన పరిస్థితులతో మనలను పరీక్షించుచున్నాడ? ఎందుకు? అవును!!! ఎందుకంటే నిత్యత్వము ప్రాముఖ్యమైనదని దేవునికి తెలుసు మరియు మనము విశ్వసములో ఎదగాలని అలాగే పరిపక్వత కలిగిన క్రైస్తవులు కావాలని కోరుకొనుచున్నాడు.

## ఆట 11

### చూచుట ద్వారా కాదు



కొన్ని ఇంటి వస్తువులను గోధుమ రంగు కాగితపు సంచుల్లో ఉంచండి. పిల్లలు వృత్తాకారంలో నేలమీద కూర్చోవాలి. పిల్లల కళ్ళకు గంతలు కట్టి ఒక్కొక్కరు తమ స్థానములను మార్చుకొనుచు ఆ సంచిలోనివి బయటకు తీసి ముట్టడం ద్వారా మాత్రమే వాటిని కనుక్కొనుటకు ప్రయత్నించాలి. ఆపిల్ ముత్తగానే అది ఆపిల్ అని వారు చూసేంతవరకు రుజువు చేయలేరు. వారు ఆడుచున్న ఆటను ఏమిటని తెలుసుకొని వారు నమ్మకము కలిగియున్నారు. అదేవిధంగా, పత్తితో చేయబడిన చిన్న చిన్న గుండ్లలు ముట్టిన వెంటనే వాటిని ఇంతకుముందు ముట్టిన అనుభవము ఉంది కాబట్టి ఇప్పుడు దానినే అనుభవించుచున్నందున అవి పత్తితో చేయబడిన చిన్న గుండ్లని విశ్వాసముతో చెప్పగలరు. సంచుల్లో ఉన్నవాటిని అర్థం చేసుకొను విధానము లాగానే దేవునిలో మన విశ్వాసం ఉందని పిల్లలకు వివరించండి. మనము దేవుడిని స్పష్టంగా చూడనప్పటికీ, దేవునితో మనకున్న అనుభవము మరియు మన జీవితములో ఆయన కార్యములను గుర్తించడం ద్వారా విశ్వాసమును కలిగియుండగలము.




## హాజరు 11

ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

### దానియేలు

## ఇంటిపని 11

ఈ వారమంతా కొద్ది సమయమైన ఏకాంతంగా ప్రార్థన చేయండి. ఆ దినము జరిగిన మంచి కార్యములను గూర్చి దేవునికి కృతజ్ఞతలు చెల్లించండి మరియు పాఠశాలలో అలాగే ఇంటిలో మీరు మంచిగా ఉండునట్లు దేవుని సహాయము అడగండి. మీ మీద దేవుని ప్రేమను గూర్చి ఆలోచించండి మరియు ఆయనను మీరు కూడా ప్రేమిస్తున్నారని చెప్పండి.

### చదవండి

1వ దినము: యోనా.1:1-9

2వ దినము: యోనా.1:10-17



YEAH!!

3వ దినము: యోనా.2:1-10

4వ దినము: యోనా.3:1-10

5వ దినము: యోనా.4:1-10

# 12. పారిపోవద్దు



**బైబిల్ కథ: యోనా**

యోనా 1-4

## కంఠత వాక్యము 12

కీర్తనల~గ్రంథము 51:10 “దేవా, నాలో పవిత్రమైన హృదయం సృష్టించు. నాలో సరైన మనస్సును పునరుద్ధరించు.”

## అవసరమైన కథ 12



మధ్యానం జరగబోవు మీటింగ్ కొరకు ఇంటిలో అతి అపరిశుభ్రమైన గదిని శుభ్రపరచమని కీప్ తండ్రి చెప్పియుండెను. అతని తండ్రి ఆజ్ఞా నిమిత్తము కీప్ కోపంగా ఉండెను ఎందుకంటే ఆ గది చాల అపరిశుభ్రంగ ఉంది. తర్వాత అతని స్కేట్ బోర్డ్ తీసుకొని స్నేహితులను వెతుక్కుంటూ వెళ్ళాడు.

## ముఖ్య పాఠం 12

విశ్వాస వీరులలో, దేవునియందు విశ్వాసముంచడం మరియు ఆయనకు విధేయులుగా ఉండడం గూర్చి అన్ని విధానములను నేర్చుకున్నాము. అయితే దేవుడు చెప్పిన దానిని మీరు చేయుటకు ఇష్టం లేకపోతే అప్పుడు ఏమి జరుగుతుంది?

దేవుడు యోనా అనే వ్యక్తికి శత్రువు పట్టణమైన నీనెవెకు వెళ్లి ప్రసంగించమని చెప్పెను. యోనా తన బట్టలు సర్దుకొని దేవుని కృపను గూర్చి చెప్పుటకు ఆత్రుతతో వెళ్ళెను – లేదు!! యోనా నీనెవె పట్టనస్తులను ద్వేషించెను మరియు దేవుడు వారిని నాశనము చేయాలని కోరుకొనెను. అయితే అతడు దేవునికి దూరముగా పారిపోవాలని ప్రయత్నించాడు. మనము దేవునికి అవిధేయులుగా ఉన్నప్పుడు, ప్రార్థించకుండ లేక పరిశుద్ధ గ్రంథము చదవకుండ దేవుని సన్నిధినుండి పరిపోవుటకు ప్రయత్నిస్తాము. ప్రజలు మన హృదయములను చూచినప్పుడు అబద్ధముగా కనబడునని మనము యథార్థముగ ఉండుటను మానివేస్తాము. అయితే వాస్తవానికి మనము దేవుడిని తిరస్కరించి అవిధేయత కలిగియున్నాము. నీనెవెకు ఎంత దూరముగా వెళ్ళగలడో వెళ్ళాలని యోనా తర్షీషు ఓడ ఎక్కాడు. ఒక గొప్ప తుఫాను రేగెను అప్పుడు నావికులు మరియు జత ప్రయాణికులు భయభ్రాంతులకు గురైయ్యారు. దేవుని సన్నిధిలోనుండి అతడు తప్పించుకోలేడని యోనా గ్రహించి, అతడిని సముద్రములోనికి పడవేయమని చెప్పెను. ఒక పెద్ద చేప యోనాను మ్రింగుటకు దేవుడు ఏర్పరచియుండెను! దేవుడు మిమ్ములను ఎంతగా ప్రేమించుచున్నాడంటే ఆయన మిమ్ములను సంరక్షించి ఆయనకు విధేయులగుటకు మీకు సహాయము చేయును. దేవుడు ఆ పెద్ద చేప అతనిని భూమి మీద కక్కివేయునట్లు చేయగా యోనా విధేయుడై నీనెవెకు వెళ్ళెను. ప్రజలు అతని సందేశమును విని పశ్చాత్తాపం చెందారు మరియు దేవుడు ఆ పట్టణమును నాశనము చేయలేదు. యోనా నీనెవె పట్టనస్తులను ఇంకా ద్వేషించుచుండెను మరియు దేవుడు వారిని రక్షించినందుకు అతడు కోపముగా ఉండెను. అయితే దేవుడు ప్రజలందరిని ప్రేమించుచున్నాడు మరియు వారిలో ఒకరైన నశించుట ఆయనకు ఇష్టం లేదు, వారు పశ్చాత్తాపం చెంది ఆయన యొద్దకు రావాలని కోరుకొనుచున్నాడు (2 పేతురు.3:9)

మీకు ఇష్టంలేనిదానిని చేయమని దేవుడు మీకు చెప్పితే మీరేమి చేస్తారు? యోనావలె మీరు దేవుని యొద్దనుండి పారిపోలేరు. మీకు ఇష్టంలేని ప్రజలకు సహాయము చేయుటకు దేవుడు మిమ్ములను పంపించినప్పుడు, వీటిని ప్రయత్నించండి. వారికొరకు ప్రార్థించడం ద్వారా మీ ఆలోచనలో మార్పు కలగవచ్చు (మత్తయి.5:44). వారు మీకు లేక మీరు ప్రేమించువారికి తలపెట్టిన కీడును పరిగణలోనికి తీసుకొని వారిని క్షమించండి మరియు వారినుండి ఎటువంటి పరిహారము ఆశించకండి. మీరు చేసిన తప్పిదములకు దేవుడు ఎటువంటి పరిహారము కోరడం లేదని మీరు జ్ఞాపకం చేసుకోవలెను. (మత్తయి.18:21-35) మీరు ఎవరితోనైనా సమాధానం పొందలేక పోతే వారిని అర్థం చేసుకొను రీతిలో వారిని కొన్ని ప్రశ్నలు అడగండి. మరియు వారు చేయు పనిలో మీకు అభ్యంతరం కలిగినప్పుడు, మీ స్వంత హృదయములను మరియు క్రియలను పరిశోధించుకొనుడి – అటువంటి పాపపు చర్య మీలో ఎదో ఒక రీతిలో కనబడుతుంది (రోమా.2:1). దేవునికి నీవు ఎందుకు విధేయత కలిగియుండలేవు అనడానికి కారణములు ఎన్నున్నా, నీ హృదయమును మార్చమని మరియు ఆయనకు మీరు విధేయులైయుండుటకు సహాయము చేయమని దేవునిని మీరు అడగవచ్చు. దేవునికి మీరు విధేయులైయుండటకు ఇష్టపడని ప్రతి సారి మీ హృదయము మార్చుకోవడానికి అవకాశంగా ఉంది.

నాకు ఇష్టంలేనప్పుడు కూడా దేవునికి విధేయత కలిగియుండుటకు మరియు దేవుడు నా హృదయమును మార్చుటను నేను ఎన్నుకొనుచున్నాను.


## నిర్ణయం 12



పార్కులో స్కేటింగ్ చేస్తున్నప్పుడు కీప్ స్కేట్ బోర్డులో ఒక చక్రం విరిగిపోయింది, దానివల్ల కీప్ తన మంచి స్నేహితుల మీద పడిపోయెను. మొదట కీప్కు తన స్కేట్ బోర్డు మీద కోపం కలిగింది మరియు అతని స్నేహితులు అడ్డంగా ఉన్నందుకు వారిమీద కోపం వచ్చింది మరియు అతడు సరిగ్గా స్కేటింగ్ చేయలేదని అతని మీద అతనికే కోపం వచ్చింది. అయితే తన చుట్టూ ఉన్నవారు గాయపడియుండుటను కీప్ చూసినప్పుడు, వారిని క్షమాపణ అడిగాడు మరియు దీనంతటికీ అతనే బాధ్యుడని అతడు అక్కడ ఉండకూడదని చెప్పెను. అతడు ఇంటికి తిరిగివచ్చి, తన తండ్రిని క్షమాపణ కోరాడు మరియు ఆ గదిని శుభ్రపరచడానికి ప్రారంభించాడు.

## కార్యకలాపం 12

**మీ వీపుపైనున్న పేరు**



కొన్ని కాగితపు ముక్కల మీద ముందుగానే రంగులు, ప్రాణులు, ఫలములు, మొదలైనవాటి పేర్లు వ్రాసి సిద్ధపరచుకొని ఒక్కొక్క విద్యార్థికి వారి "పేరు"గా వాటిని వారి వీపు మీద (వెనకాల) అంటించండి మరియు ప్రతి ఒక్కరికి కాగితం మరియు పెన్సిల్ ఇవ్వండి. మీరు సైగ చేసినవెంటనే, ప్రతి ఒక్కరు తమ పేరు ఎవరికి చూపించకుండ వేరేవాళ్ళ పేర్లు వ్రాసుకొనుటకు ప్రయత్నించాలి. దీని ద్వారా వారు చుట్టూ తిరగవచ్చు, ఎగరవచ్చు మరియు తమ పేరు ఎవరికి చూపించకుండ ఉండడానికి ఏమైనా ప్రయత్నించవచ్చు. సమయము అయిపోయిన తరువాత ఎవరి దగ్గర ఎక్కువ పేరులుండునో వారు విజేతలుగా నిలుస్తారు.

## కాలక్రమం 12

యోనా కథ ఏ సంవత్సరములో జరిగెను? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 790 సంవత్సరములో.

## విడికథ జవాబులు 12

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ను | ల | ద్న | కా | త | ల | ర | స | కా | గు |
| యో | శ్వా | కా | య | ర్షి | ప్పిం | క్షిం | థ | దా | పి |
| నా | ప | ధే | శ్వా | ఘ | థ | ము | హం | ల | ద్న |
| స | వి | క | భా | ల | ద్న | థ | కో | కా | వే |
| థ | ల | కు | సం | కా | ను | ల | ద్న | వ | ల |
| హం | ల | ద్న | లు | చే | ప | రు | గె | త్త | డం |
| తు | కా | ను | ల | ద్న | శ | శ్చా | థ | శ్వా | స |
| శ్వా | ఫా | వె | శ్వా | థ | స | ము | త్తా | ప | థ |
| ప | నె | ను | ప | డ | థ | ల | ద్న | పం | హం |
| నీ | క | భా | ఓ | ల | సం | దే | శ | ము | భా |



### తప్పా లేదా ఒప్పా?

ఉత్తరం సరియైతే అని తప్పయితే అనే చిత్రములను వృత్తాకారంతో గుర్తువేయండి.

1. ఒక పెద్ద చేప యోనాను మింగెను.
2. నీనెవె పట్టనస్తులను యోనా ఎప్పుడు ప్రేమించుచుండెను.
3. దేవుడు మిమ్ములను ఎల్లప్పుడూ కాపాడును.
4. మొదట్లో యోనా విధేయతకలిగియుండెను.
5. కొన్నిసార్లు మనకు ఇష్టంలేని పనులను చేయునట్లు దేవుడు మనలను కోరుతాడు.

## ప్రశ్నోత్తరాలు 12

**(పెద్ద విద్యార్థులకొరకు)**

1. ఎవరు చూడకుండా ఉండినప్పుడు దేవుని ఆజ్ఞాలనుండి నిజంగా పరుగెత్తగలమా?
   వస్తావామే. లేక దేవుని దృష్టినుండి నీవు దాచుకోగలవా? తల్లితండ్రులనుండి లేక ఉపాధ్యాయులనుండి మనము ఎక్కడెక్కడ దాక్కోగలమని మీ పిల్లలుతో కొద్దిగా తమాషా చేయండి మరియు దేవుని యొద్దనుండి ఎక్కడ దాక్కోగలమని చెప్పండి. ఉదాహరణకు, "మీ మంచము క్రింద దాక్కుంటే దేవునికి కనబడతదా?"
2. మత్తయి 13వ అధ్యాయములో ఉన్న ఉపమానమును చదవండి మరియు మీకు ఎటువంటి భూమి కావాలని నిర్ణయించుకొండి. ఒక నిర్ణయం తీసుకోండి. మీకు మంచితనము ఫలించే జీవితము కావలెనా?
   ఆ ఉపమానము చదివిన తరువాత, 100 రెట్లు అధిక ఫలములు ఇచ్చు భూమిగా మీరుండాలంటే ఒక్క క్షణము ఆలోచించి నిర్ణయించుకొండి. వాస్తవానికి, మన హృదయములలో ఉన్న "భూమిని" బాగుచేడానికి అందులో రాళ్లు ఉన్నాయేమో లేక వేర్లు పెరగడానికి స్థలము లేదేమో అని చూసుకోవాలి. **విధేయత కలిగియుండడం** ద్వారా మన భూమిని మనము బాగుచేసుకోగలము... మరియు మనలను ఏదైనా చేయమని దేవుడు అడిగితే పారిపోకూడదు. ఎందుకంటే అనేక సందర్భములలో, దేవుడు మనలను ఏదైనా చేయమన్నప్పుడు అది మంచి కొరకే ఉంటుంది మరియు దానిని నుండి పారిపోయినప్పుడు, జీవితములో ఫలములను కోల్పోతాము.

## ఆట 12

**పెద్ద చేప ఆట**



ఈ ఆటకొరకు, ఒక విద్యార్థి పెద్ద చేపను పోలి తల చేప నోరు తెరచి మూయునట్లు తన చేతులను పైకి క్రిందికి కదిలిస్తూ మిగిలిన పిల్లలని పట్టుకోవడానికి గదిలోపల తిరుగుతాడు. అతడు ముట్టిన ప్రతి వాడు పెద్ద చేపకు చేర్చబడతాడు మరియు చేర్చబడిన వారు ఒక్క చేయి ముందున్న వ్యక్తిపైన ఉంచాలి మరియొక్క చేయిని తోకగా ఉపయోగించి పిల్లలను పట్టుకొనుటకు ప్రయత్నించాలి. ఆకరి వరకు ఎవరు దొరకలేదో వారికొరకు చప్పట్లు కొట్టి ప్రశంసించాలి.

## హాజరు 12




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

**యోనా**

## ఇంటిపని 12

ఇటివల కాలములో మీరు ఏమి చేయాలని దేవుడు కోరుకొనుచున్నాడు? మీరు ఏమి చేయాలని తెలసిన దానిని మీరు ఆలస్యం చేయుచున్నారా లేక దానిని మీరు అపుతున్నారా? ఇక ఆలస్యం చేయకండి మరియు ఫిర్యాదు చేయకండి. వెళ్లి దానిని చేయండి.

### చదవండి

1వ దినము: జెకర్యా 7:1-7

2వ దినము: జెకర్యా 7:8-14

3వ దినము: జెకర్యా 8:1-8

4వ దినము: జెకర్యా 8:9-13

5వ దినము: జెకర్యా 8:14-23

# 13. సత్యమును ప్రకటించు



**బైబిల్ కథ: జెకర్యా**

జెకర్యా 7-8

## కంఠత వాక్యము 13

1 థెస్సలొనీకయులకు 5:11 “కాబట్టి మీరు ఇప్పుడు చేస్తున్నట్టుగానే ఒకరినొకరు ఆదరించుకోండి, క్షేమాభివృద్ధి కలగజేసుకోండి.”



## అవసరమైన కథ 13

ఇటివల కాలంలో బజ్ కొంతమంది క్రొత్త స్నేహితులతో ఆటలాడుచుండెను. తనకు ఇష్టములేని పనులు మరియు ప్రజలకు ఇబ్బంది కలిగించు పనులను ఈ స్నేహితులు చేయుచుండిరి. ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించు అటువంటి ఆటలు అతనికి ఇష్టంలేదని వారితో అతడు చెప్పెను. వారు అతనిని హేళన చేసి ఇంటికెళ్ళి ఒక్కడే ఆడుకో అని అన్నారు.

## ముఖ్య పాఠం 13

విశ్వాస వీరులలో ఆకరి వ్యక్తిని గూర్చి మనము చూదాం. పారసిక సామ్రాజ్యం చేరలోనుండి యూదులు తిరిగి వచ్చు కాలములో జెకర్యా ప్రవక్తగా ఉండెను. పరిశుద్ధ గ్రంథములో అనేక మంది ప్రవక్తలవలె జెకర్యా కూడా సత్యమును ప్రకటించుట, తన చుట్టూ ఉన్న ప్రజలకు ప్రభువు మాటలను బోధించు ఉద్యోగము కలిగియుండెను. వారు ఏదావిధి సమయములో ఉపవాసము చేయవలెనా అని ప్రజలు అతనిని అడుగుటకు వచ్చినప్పుడు, దేవుడు అతనితో మాట్లాడిన సత్యమును చెప్పుటకు భయపడలేదు. వారు దేవునిని వెదకుటకు ఉపవసించలేదు కానీ ఆత్మీయంగా కనబడడానికి ఒక ఆచారముగా చేయుచుండిరి. అదేవిధంగా, దేవుడు మన హృదయములను మరియు అన్నిటిని గూర్చి మన ఉద్దేశ్యములను చూచుచున్నాడు. మరియు వారు ఆత్మీయంగా ఉపవాసము చేయుచునట్లు అగుపడిన ఇతర ప్రజలను వారు తప్పుగా చూచుచుండిరి. దేవుడు దానిని ద్వేషించును. ఇతర ప్రజలను నొప్పిపరచుచు ఆత్మీయంగా అగుపడుచున్న పరిసయ్యులని యేసు ఖండించెను (మార్కు.12:40). ప్రజలు చేయుచున్న తప్పిదములను చూపించుటకు మాత్రమే దేవుడు జెకర్యాను ఉపయోగించుకొనలేదు గాని మంచి మరియు మార్పుకొరకైన నిరీక్షణ కొరకు కూడా ఉపయోగించుకొనెను. ప్రజలు ఒకరి పట్ల మరొకరు న్యాయము, కరుణ మరియు జాలి కలిగియుండునట్లు జెకర్యా వారిని ప్రోత్సహించెను. బలహీనులకు సహాయము చేయాలని, మన హృదయములలో ప్రజలను గూర్చి కీడు తలంచకూడదని, సమాధానము వెదకుచు సత్యమును ప్రకటించాలని దేవుడు మననుండి కోరుకొనుచున్నాడు. వారి ఉపవాసము వ్యర్థము కాకుండా దేవుడు ఆ సమయమును వేడుకగా మరియు సంతోష సమయముగా మార్చబోతున్నాడు. సత్యమును ప్రకటించుటకు, దేవుడు గతంలో చెప్పిన సంగతులను ప్రజలకు జ్ఞాపకము చేయుటకు, దేవుని వెదకుటకు అలాగే ఒకరినొకరు మంచిగా చూసుకోనునట్లు వారిని ప్రోత్సహించుటకు మరియు యేసు రాకడను గూర్చి ప్రకటించుటకు దేవుడు జెకర్యాను పదేపదే వాడుకొన్నాడు.

అదేవిధంగా, దేవుని వాక్యముతో మనము ఒకరినొకరు పురికొల్పుకోగలము (1 థెస్సలొనీక.5:11, హెబ్రీ.3:13). అయితే దేవుని వాక్యము ఏమి చెప్పుచున్నదని మీకు తెలియకపోతే మీరు దేవుని మాటలను ఇతరులను బలపరచలేరు. కొంత సమయము పరిశుద్ధ గ్రంథమును చదవండి (యోహాను.15:5-8). ఈ దినము మీరు ఎవరో క్రొత్తవారిని కలిసినట్లు ఊహించుకొండి. మీరు ఎలా మంచి స్నేహితులవుతారు? ఎవరినైనా

తెలుసుకోవాలంటే వారితో కొంత సమయము గడపాలి. అదేవిధంగా, దేవుడు మీ మంచి స్నేహితుడైయెంతవరకు దేవుని వాక్యమును చదువుటకొరకు ఎక్కువ సమయమును గడపండి – ముందుకు కొనసాగించండి! క్రైస్తవ్యం అనేది ఒకసారి ముగించి పట్టా పుచ్చుకొని ముగించుకునే పని కాదు. దేవుని యొద్ద ఇంకా చాలా విషయాలున్నాయి! ఆయనను వెంబడించడం, ఆయన మాటలను చదవడం, విశ్వాస వీరులలోనుండి నేర్చుకోవడం (మనము మాట్లాడిన వారికంటే ఇంకా ఇక్కువ మంది ఉన్నారు) మరియు ఇతరులు ఆయనను వెంబడించునట్లు ప్రోత్సహించడం వంటివి చేయుచుయుండవలెను.

నేను దేవుని మాటలను చదువుటను కొనసాగించెదను మరియు దాని ద్వారా ఇతరులను ప్రోత్సహించడానికి నేను ఇష్టపడుచున్నాను.

## నిర్ణయం 13




అతడు తన స్నేహితులతో ఎందు ఉండడం లేదని బజ్ తల్లి అడిగినప్పుడు, వారు చేయుచున్న దానిని గూర్చి అతడు చెప్పడు. బజ్ అతడు సత్యమును చెప్పెను కాబట్టి ఇంట్లో ఒక్కడే ఉన్నను అతడు చాల సంతోషంగా ఉండెను.

## కార్యకలాపం 13

**జ్ఞాపకాల ఆల్బం**

ప్రతి విద్యార్థికి మడచియుంచిన కాగితమును ఇవ్వండి. ఒకవైపు ఒక చిత్రమును అంటించవచ్చు లేక చిత్రీకరించవచ్చు. మరోవైపు పిల్లలు తమ గూర్చి ఏదైనా వ్రాయగలరు, అనగా నేను చేసిన అతి పెద్ద తప్పు, నాకు ఇష్టమైన ఆట, నా మంచి స్నేహితులు, మొదలైనవి. అన్ని ఆల్బమ్లు తాయారుచేయబడిన తరువాత వాటిని కలిపి విద్యార్థుల మధ్యలో వాటిని యాదృచ్ఛికంగా పంపిణి చేయండి. వాటిని గట్టిగా చదవండి మరియు ప్రతి చిత్రమును చూపించండి మరియు ఆ ఆల్బం ఎవరిదని విద్యార్థులు ఊహించాలి.




## కాలక్రమం 13

ఏ సంవత్సరములో జెకర్యా ప్రవచించుటకు ప్రారంభించెను? జవాబు: రమారమి క్రీస్తు పూర్వం 520 సంవత్సరములో.

## విడికథ జవాబులు 13

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| క | ను | భా | అ | ట | శ్వా | కా | వే | యే | కా |
| చ | ను | ద్న | కా | బ | ల | హి | న | త | సు |
| కా | ద | వే | క్త | ట | ధ్ధ | ట | శ్వా | కా | భా |
| లు | శ | వ | ప్రో | జ్ఞా | స | ము | క్రై | ట | ద్న |
| స | ప్ర | స | డం | త్సా | థ | త్యా | లు | స్త | వే |
| జె | క | ర్యా | కా | గ్రం | హం | తు | ము | భా | వ్యం |
| భా | ట | రు | ధ్ధ | ట | హి | స | ట | ద్న | స |
| ద్న | న | శు | ణ | స్నే | వా | భా | మా | వే | థ |
| వే | రి | క | ను | ప | ట | ద్న | కా | ధా | హం |
| ప | లు | శ | ఉ | ట | శ్వా | వే | వే | స | నం |






## ప్రశ్నోత్తరాలు 13

**(పెద్ద విద్యార్థులకొరకు)**

1. మీ ఉపాధ్యాయుడు మిమ్ములను శిక్షించునని తెలిసినప్పటికి మీరు సత్యమును చెప్పుట అవసరమా?
   సహజమే, జవాబు అవును అని ఉంటుంది, అయితే ఉపాధ్యాయుడు వారిని తిట్టు వివిధ పరిస్థితులను గూర్చి మాట్లాడుటకు ప్రయత్నించండి. ఉదాహరణకు, చదవడానికి నేర్చుకొలేని విద్యార్థిని ఉపాధ్యాయుడు తిట్టడం సహజమే ఎందుకంటే ఇది కూడా విద్యార్థి చదవడానికి సహాయపడుతుంది. ఒకవేళ విద్యార్థి అబద్ధం చెప్పినట్లైతే, అతడికి ఆ సహాయము అందదు మరియు చదవడానికి తెలియకుండానె అతడు పెద్దవాడు అవుతాడు.
2. వేరే వ్యక్తిని సంతోషపరచడానికి అబద్ధం చెప్పడం మంచిది, కదూ?
   వివిధ పరిస్థితులు మరియు వివిధ రకములైన అబద్ధములను గూర్చి మాట్లాడండి. ఒకరిని పొగడడం లేక సరియైన సమాచారం తెలుపకుండ తాత్కాలికమైన సంతోషమును కలిగించును కాని దీర్ఘ కాలములో అది ఇతరులకు ఎలా హానికరము అన్న విషయమును గూర్చి చర్చించండి.
3. సత్యమును చెప్పడం ఎప్పుడు సులభముగా ఉంటుంది, కదా?
   లేదు, అనే సందర్భాలలో సత్యము చెప్పుట కంటే అబద్ధం చెప్పుట ఎంతో సులభము. జెకర్యా చెడు ప్రవచనములను ఇచ్చుటకు ఇష్టపడియుండక పోవచ్చు అయితే అతడు దేవునికి విధేయుడైయుండి దేవుడు తన ప్రజలతో చెప్పమన్న మాటను ఉన్నది ఉన్నట్లు చెప్పెను.

## ఆట 13


ఈ పాఠ్యంశమునుండి కొన్ని పేర్లతో పిల్లలకు సరిపోవునన్ని కాగితములను సిద్ధం చేయండి. విద్యార్థి అది ఏమని చూడనివ్వకుండ వీరుల కాగితమును వారి వెనకాల ఉంచండి. ఈ క్రింద ఇచ్చిన నియమాలను పాటిస్తూ, అతడు ఏ వీరుడని పరిశీలించి తెలుసుకోవాలి:



- ఒకే విద్యార్థి దగ్గర ఒకటికంటే ఎక్కువ ప్రశ్నలు అడగకూడదు.
- వారు మూడు ప్రశ్నలు మాత్రమే అడగవచ్చు.
- ప్రశ్నలకి 'అవును' లేక 'కాదు' అని మాత్రమే జవాబివ్వాలి.

ఎవరైనా సరిగ్గా ఉహించగలిగితే వారు ఆ పేరును తమ ముందు వేసుకోవచ్చు.

## హాజరు 13




ఈ రోజున పిల్లలు హాజరు అయినందుకు వారికి నేటి కార్డును ఇవ్వండి. వారిని అభినందించండి మరియు ఇంకొక కార్డును సంపాదించుకొనుటకు వారు తరువాత వారము రావాలని ప్రోత్సహించండి. తద్వారా వారు వీరుల ఆటను ఆడుతారు! ఈ రోజు కార్డు ఏమనగా:

**బంధకము**

## ఇంటిపని 13

కొన్ని వరముల క్రితము పరిశుద్ధ గ్రంథమును చదవడం మీ ఇంటిపనిగా ఉండెను. ఇది మీకు మరొక తరుణం! ప్రతి దినము కొంత సమయమైన పరిశుద్ధ గ్రంథమును చదవండి. ఒక రోజు తప్పిపోతే పర్వాలేదు కానీ ప్రతి రోజు చదువుటకు ప్రయత్నించండి మరియు దానిని ఒక అలవాటుగా చేసుకోండి. పరిశుద్ధ గ్రంథమును చదువుటకు మీకు ఏది సరియైన సమయం? మీ పరిశుద్ధ గ్రంథమును మీ మంచము ప్రక్క లేక మీ ఆట బొమ్మల ప్రక్క లేక మీకు సులభంగా జ్ఞాపకము వచ్చు విధముగా దానిని ఎక్కడైనా పెట్టండి. మీ మొబైల్లో పరిశుద్ధ గ్రంథము ఉన్నట్లయితే, ఒక కాగితము మీద వ్రాసి మీకు జ్ఞాపకము చేయుటకు దానిని మీ గది తలుపుకు లేక ఎక్కడైన అంటించండి. వాగ్దానము చేయవద్దు ఎందుకంటే మనము మనుష్యులము కాబట్టి వాగ్దానములను నేరవేర్చుటలో మనము ఓడిపోతాము. ఉరకే మీ జీవిత కాలమంతా పరిశుద్ధ గ్రంథమును ప్రతి దినము చదవండి.

**చదవండి**

ఎటువంటి ఇంటిపని లేదు.

Teacher Book Unit 3
Heroes Telugu

www.ChildrenAreImportant.com
info@childrenareimportant.com
We are located in Mexico.
00-52-592-924-9041

పిల్లలే ప్రముఖులు
YEAH!!